


# 2018-2019 లో మేషరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 2 | వ్యయం - 14 | రాజ - 5 | అవ - 7 |

**అశ్విని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు. "చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మేషరాశికి చెందినవారు.**

## 2018-2019 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. తొమ్మిదింట శనిగ్రహ సంచారం, సప్తమ, అష్టమ స్థానాలలో గురుగ్రహ సంచారం, దశమంలో కేతుగ్రహ సంచారం, నాలుగింట రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆశపెట్టుకున్న వ్యక్తులు మిమ్ములను ఆదుకుంటారు. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. క్యాంప్ సెలక్షన్స్‌లో ఎంపిక అవుతారు. ఐఐటి, ఐ.పి.ఎస్. వంటి వాటికి ఎంపికవుతారు. గణిత విద్య (చార్టెడ్ అకౌంటెంట్) లాభిస్తుంది. క్రీడారంగంలో ఉన్నవారికి అనుకూలమైన కాలం. ఆర్థికపరమైన పురోగతి బాగుంటుంది. కృషిని నమ్ముకుంటారు. భగవంతుడిని కూడా కోరికలు అడిగే పద్ధతికి స్వస్తి చెబుతారు. మీ కృషి వ్యర్థం కాదని చాలా సందర్భాలలో రుజువవుతుంది. కీలకమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, కీర్తి ప్రతిష్ఠలు గడిస్తారు. ప్రతిక్షణం కష్టపడితే గానీ ఉన్నత స్థానాన్ని దక్కించుకోలేమన్న భావన మీ మదిలో కలుగుతుంది. ఒక స్థాయి సాధించడానికి ఎంతో కష్టపడ్డారో అది నిలబెట్టు కోవడానికి మరింత కష్టపడాల్సి వస్తుంది. వృత్తి ఉద్యోగాలపరంగా మీ స్థాయిని, స్థానాన్ని నిలబెట్టుకోవడానికి బహువిధాలుగా శ్రమిస్తారు. శారీరకంగా, మానసికంగా ఒత్తిడి అధికమైనా భరిస్తారు. మీ ప్రాధాన్యత ఎంతమాత్రం తగ్గదు. ప్రత్యామ్నాయం లేని పరిస్థితులలో చాలా మందికి మీరే దిక్కవుతారు. పనిచేసే సామర్థ్యం, నేర్పరితనం, నీతినిజాయితీలే మిమ్మల్ని నిలబెడతాయి. మీరు చెప్పే మాటలు, సూచనలు సమాజానికి, స్నేహితులకు ఎంతగానో ఉపయోగపడతాయి. కానీ ఇంట్లో వాళ్ళకు మాత్రం మీ మాటలు ఎంతమాత్రం రుచించవు. మీరు మాట్లాడే ప్రతి పదంలోనూ విమర్శ ఉందని భావిస్తారు. ఉద్దేశ్యపూర్వకంగా మీరు చెప్పిన పనులు చేయరు. ఇది మీ ఓర్పుకి, సహనానికి పరీక్షగా మారినా కోపాన్ని అదుపులో ఉంచుకుంటారు. వాళ్ళని మార్చలేము అని నిర్ణయించుకుంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభాల బాటలో నడుస్తాయి. వ్యాపారంలో రొటేషన్‌కు ఇబ్బంది ఉండదు. ప్రభుత్వపరంగా, ప్రైవేట్ సంస్థలపరంగా రావలసిన పెద్ద మొత్తంలోని ధనం మీ చేతికి అందుతుంది. వృత్తిఉద్యోగాలపరంగా, వ్యాపారపరంగా ఒడిదుడుకులు ఏర్పడినా వాటిని ఏదో విధంగా

**ఒత్తిడిలో నిర్ణయం తీసుకోకు.**

అధిగమిస్తారు. భాగస్వాముల ఖర్చు ఉమ్మడి ఖాతాల్లో వాడటం మించిపోతుంది. ఇలాంటివి సామరస్యంగా నాలుగుగోడల మధ్య పరిష్కరిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో జరుగుతున్న మోసాన్ని గ్రహించి నమ్మకద్రోహులను సాగనంపుతారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. మితిమీరిన ఆత్మవిశ్వాసం, నమ్మకం పనికిరాదని గ్రహిస్తారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. కుటుంబ విషయాలు, వ్యక్తిగత విషయాలు పిల్లల ముందు చర్చించకపోవడం మంచిది. సంతాన పురోగతి బాగుంటుంది. సంతానం కోసం ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాల వల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. కొంతమందికి పోలీస్ అధికారి అయ్యే అవకాశం లభిస్తుంది. కరస్పాండెన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్యవిద్య, మందుల వ్యాపారం, ఎరువుల వ్యాపారం, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు, రియల్ ఎస్టేట్, వస్త్ర వ్యాపారం, విదేశీయత్నాలు అనుకూల దిశలో పయనిస్తాయి. ధైర్యం చేసి నూతన వ్యాపారం ప్రారంభిస్తారు. అది లాభాలలో నడుస్తుంది. వ్యాపారాన్ని బహు విధాలుగా విస్తరింపజేస్తారు. పోటీలేకుండా చేసుకుంటారు. విద్యాసంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. వైద్యవిద్యను అభ్యసించాలన్న కోరిక కలిగిన వారి కోరిక నెరవేరుతుంది. కీలక విషయాలలో న్యాయనిపుణుల సలహాలు అవసరం అవుతాయి. సివిల్ కేసులకు సంబంధించిన ఇబ్బందులను అధిగమిస్తారు. మీ వర్గం అనుచరులు, భాగస్వాములు చేసిన తెలివితక్కువ పనులకు ఇలాంటి తంటాలు వస్తాయి. సహోదరసహోదరీ వర్గానికి అండగా నిలుస్తారు. వారికి గోప్యంగా ఆర్థిక సహాయం అందిస్తారు. డాక్టర్లకు, చార్టెడ్ అకౌంటెంట్లకు, విద్యాసంస్థలు నడిపేవారికి కాలం అనుకూలంగా ఉంది. స్టేషనరీ వ్యాపారస్తులకు, చిల్లర వ్యాపారులకు కాలం అనుకూలంగానే వుంటుంది. కళాసాహిత్య రంగాలలో ఉన్నవారికి అవార్డులు, రివార్డులు లభిస్తాయి. గణితం (లెక్కలు) లిఖితపూర్వక విషయాలలో మీరు తీసుకున్న జాగ్రత్తలు ఉపయోగపడతాయి. సంవత్సర ద్వితీయార్ధంలో విదేశీ, సుదూరప్రాంత లావాదేవీలలో కొద్దికాలం అస్పష్టత ఏర్పడుతుంది. ఆర్థికపరమైన సర్దుబాట్లను సక్రమంగా చేయగలుగుతారు. ఆర్థిక విషయాల ఒత్తిడిని తగ్గించుకునే విషయంలో ఇంట్లోవారి సహకారం, సలహాలు, పెద్దల సహాయసహకారాలు ఎంతగానో ఉపయోగపడతాయి. గృహం, స్థలం, వాహన మార్పు సూచిస్తుంది. పంట్లతోటలు, పూల మొక్కలు, అలంకార సామాగ్రి, సుగంధ ద్రవ్యాలు, డెకరేషన్, గృహనిర్మాణం మొదలగు రంగాల్లో ఉన్నవారికి విశేషమైన కలుసుబాటు వస్తుంది. బంగారం, వెండి వంటి విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఇంట్లోవాళ్ళని సంతృప్తి పరుస్తారు. గతించిన జ్ఞాపకాలు విశేషంగా బాధిస్తాయి. బాధను పంచుకోవడానికి వ్యక్తులు కరువవుతారు. మీ భావాలు బయటపడకుండానే ప్రవర్తిస్తారు. అగ్రిమెంట్స్, కాంట్రాక్టులు మరియు మార్కెటింగ్, వాణిజ్య ప్రదర్శనలు, ప్రకటనలు, ఉత్తరప్రత్యుత్తరాలు లాభిస్తాయి. పనివారు, సహోద్యోగులు కొన్ని చిక్కులను కల్పిస్తారు. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి ప్రభుత్వ నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంక్ లావాదేవీలు చికాకుపరుస్తాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా

నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలను ఇస్తాయి, దీనివల్ల సౌఖ్యం, సంతోషం, ఇష్టదేవతానుగ్రహం కలుగుతాయి. బంధుమిత్రుల సమావేశంలో మీ జీవితభాగస్వామి కీలకపాత్ర వహిస్తుంది. మీరు సాధించిన విజయాల వెనుక మీ జీవితభాగస్వామి, కుటుంబసభ్యుల సహాయసహకారాలు ఉంటాయి. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ భద్రతా విషయంలో జాగ్రత్త వహించండి. సంతానానికి సంబంధించి విద్యావిషయంలో ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది విలాసవంతమైన జీవితానికి ఎంత దూరంగా వుంటే అంత మంచిది. దొంగ గురువుల వల్ల, దొంగస్వామీజీల వల్ల మోసపోతారు. ప్రాధాన్యం లేని ఉద్యోగం చేస్తున్నవారికి ప్రాధాన్యం ఉన్న చోటుకు బదిలీ సంభవం. కుటుంబసభ్యులతో కలిసి విందు,వినోదాలలో పాల్గొంటారు. శుభకార్య ప్రయత్నాలు సానుకూలపడతాయి. కొన్ని మంచి ఆలోచనలు ఉంటాయి, అవి అమలుకు నోచుకోవు. సంవత్సర ద్వితీయార్థంలో పట్టుదలతో వాటిని కార్యరూపంలో పెడతారు. మీ ద్వారా సహాయసహకారాలు పొంది, మీ పలుకుబడితో ఉన్నతస్థానాలలో ఉన్న అధికారులు, రాజకీయనాయకులు మీ పట్ల సానుకూలంగా ప్రవర్తిస్తారు. లక్ష్మీప్రదమైన ముఖానికి, ఐశ్వర్యప్రాప్తికి, వృత్తిఉద్యోగాలలో కలుసుబాటుకు, వివాహప్రాప్తికి, సంతానప్రాప్తికి ఈ లక్ష్మీచందనం ధరించడం వల్ల మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ చందనం దారిద్ర్యాన్ని దరిచేరనీయదు. స్త్రీల వల్ల మేలు జరుగుతుంది. అధికార స్థానంలో ఉన్న స్త్రీల వల్ల మరింత మేలు జరుగుతుంది. న్యాయబద్ధమైన, చట్టబద్ధమైన మీ కోరికలను వారు ఆమోదిస్తారు. ప్రతి విషయంలోనూ స్త్రీల సహాయసహకారం మీకు లభిస్తాయి. సంస్కారహీనులు, వ్యసనాలకు బానిసలైన చిన్ననాటి మిత్రులను దూరంగా ఉంచుతారు. వారి ప్రవర్తన కారణంగా మీ చేతిలో ఉన్న సహాయం కూడా చేయరు. ఆరోగ్యపరమైన ఇబ్బందుల పట్ల అలక్ష్యం, చిన్నచూపు పనికిరాదు. నూతన వైద్య విధానాలు అనుకూలమైన ఫలితాలను ఇస్తాయి. కంటికి సంబంధించిన సైట్ పెరిగే అవకాశం ఉంది. కొనుగోలు, అమ్మకాల విషయంలో మధ్యవర్తుల మాట వినకుండా స్వయంగా వాస్తవాలు పరిశీలించి నిర్ణయాలు తీసుకోండి. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో కొన్ని మంచిపనుల నిర్వహణకు, భవిష్యత్తు అభివృద్ధికి విశేషంగా ధనాన్ని ఖర్చు చేస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థికంగా, ఆస్తులపరంగా, వృత్తిఉద్యోగాలపరంగా, శక్తిసామర్థ్యాలపరంగా బలోపేతం అవుతారు. శత్రువర్గం ఇబ్బంది పెట్టలేని స్థాయిలో ఉంటారు. ప్రతిరోజు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో, వ్యాపారప్రదేశంలో ధూపం వేయండి. తనఖాలో ఉన్న పత్రాలు విడిపిస్తారు. రాజకీయ సమాలోచనలు, అంతరంగిక సమాలోచనలు ఎక్కువ అవుతాయి. ఆర్థికవ్యవహార సంబంధమైన, ఆరోగ్య సంబంధమైన సమస్యలు అధిగమిస్తారు. ఒకనాటి మిత్రులు అగర్భశత్రువులు అవుతారు. వృత్తిఉద్యోగాల పరంగా, వ్యాపారపరంగా ఒడిదుడుకులు ఏర్పడినా వాటిని ఏదోవిధంగా అధిగమిస్తారు. సన్నిహితుల ఆంతర్యం తెలుసుకుని జాగ్రత్తపడడానికి ప్రయత్నించండి. అందరూ బలహీనులు అని భావించవద్దు. సమయం కోసం వేచి ఉన్నారని గ్రహించండి. సబ్ కాంట్రాక్టులలో మీ వాటా మీకు రావడానికి కొన్ని అవాంతరాలు ఏర్పడతాయి. వాటిని దాటుకొని మీ వాటా

సాధిస్తారు. విలువైన స్థిరాస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి మానసిక సంతోషాన్ని పొందుతారు. జీవితంలో నెరవేరవు అనుకున్న ముఖ్య కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తిచేస్తారు. జీవితభాగస్వామి పేరు మీద చేసే వ్యాపారం బాగుంటుంది. ధనం ఒక్కటే ప్రధానమైన ఆకర్షణగా నిలుస్తుంది. చివరకు మీ పనులు పూర్తిచేసుకోవడానికి బంధువులకు కూడా లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి సమయంలో మేము ఏ విధంగా నెగ్గుకు రాగలుగుతాము అనే ఆందోళన మీకు కలుగుతుంది. కొన్ని వ్యాపారాలకు సంబంధించి, కొన్ని విషయాలకు సంబంధించి మీరు తీసుకున్న నిర్ణయాలు ఆలస్యం అవడం వల్ల అనుకున్న ప్రయోజనాలు సాధించలేరు. సరియైన సమయంలో సరైన నిర్ణయాలు వెనువెంటనే తీసుకోవాలని నిర్ణయించుకుంటారు. పెట్టుబడులు పెట్టడానికి భయపడకూడదని నిర్ణయించుకుంటారు. ఎంతమందికి ఎన్ని విధాలుగా సహాయపడినా కృతజ్ఞత, అభిమానం అనేది మచ్చుకైనా కానరాదు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో నా ఉన్నతిని చూసి పొంగిపోయే నా ఆత్మీయుడు, నా రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం అవరిస్తాయి. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి, కుటుంబాన్ని పోషించడానికి మరీ ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టి పునాది వేయడానికి అందుకు అవసరమైన ధనం కోసం సిద్ధాంతాన్ని తాకట్టు పెట్టవలసివస్తుంది. పెద్దల సంక్షేమానికి ఎక్కువ ఖర్చు చేస్తారు.

**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. మీ పేరుమీద చేసే వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. విలువైన ఆభరణాలు, వస్తువుల కొనుగోలు చేస్తారు. అవివాహితులకు వివాహ కాలం. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉన్నతవిద్యకు ఎంపికవుతారు. స్వయంకృషితో శ్రమించి మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది. అనువంశికంగా మీకు రావలసిన ఆస్థిలో పెద్దలు వ్రాసిన డాక్యుమెంట్స్‌లో కొన్ని లోపాలు బయటపడతాయి. ఈ లోపాల కారణంగా మీరు కానీ, మీ జీవితభాగస్వామి కానీ నష్టపోయే అవకాశం ఉంది. సాధారణ విద్యలోనూ, వైద్యవిద్యలోనూ బాగా రాణిస్తారు. మీరు కోరుకున్న చోట చదువుకోవడానికి చక్కని అవకాశం లభిస్తుంది. చదువుకోసం దివారాత్రులు శ్రమిస్తారు. స్వయం ఆర్థిక పరిపుష్టి సాధిస్తారు. మీరు సంపాదించిన ధనాన్ని సద్వినియోగం చేస్తారు. కళా,సాహిత్య రంగాలలో ప్రతిభను పెంచుకోగలుగుతారు. ఆత్మీయులతో, జీవితభాగస్వాములతో అభిప్రాయభేదాలు వచ్చే అవకాశం ఉంది. ధనాన్ని పొదుపు చేస్తారు. మాతృవర్గం వైపు బంధువులకు సహాయం చేయవలసి వస్తుంది. సొంత వ్యాపారాలు కలిసి వస్తాయి. బ్యూటీపార్లర్ల నిర్వహణ బాగుంటుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు కూడా కలిసివస్తాయి. అవకాశవాదులు మళ్ళీ దరిచేరుతారు. అతి కష్టం మీద వాళ్ళను మీ దరిచేరకుండా నిరోధించగలుగుతారు. ముఖ్యమైన

డాక్యుమెంట్స్ భద్రతా విషయంలో జాగ్రత్త వహించండి. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్ వంటి సివిల్ సర్వీస్‌లకు ఎంపిక అవుతారు. ఐఐటి, సి.ఎ., యం.బి.ఎ.లలో కూడా రాణిస్తారు. లీజులు, అగ్రిమెంట్లు, లైసెన్సులు లాభిస్తాయి. సంవత్సర ద్వితీయార్ధంలో జీవితం మరో కొత్త పంథాలో నడుస్తుంది. విడిపోవాలన్న వారితో శాశ్వతంగా విడిపోతారు. సంతాన పురోగతి అన్నివిధాలుగా బాగుంటుంది. నిజంగా మిమ్మల్ని అభిమానించే వ్యక్తులను మీరు గుర్తించకపోవడం జరుగుతుంది. చెప్పుడుమాటలు విని పొరపాటు నిర్ణయాలు తీసుకుని కొన్ని విషయాలలో నష్టపోతారు. శుభకార్యాలకు సంబంధించిన బరువుబాధ్యతలు దించుకుంటారు. శనిగ్రహ ప్రభావం వలన జుట్టురాలిపోతుంది. మీరు ఎంతగానో అభిమానించిన ఆత్మీయుడు మీ జీవితం నుంచి తప్పుకొని వేరే దారి చూసుకోవడం జరుగుతుంది. పిల్లల విషయంలో భార్యాభర్తల మధ్య వాగ్వివాదాలు సంభవిస్తాయి. వీలైనంతవరకు వివాదస్పద విషయాలకు దూరంగా ఉండండి. మీ వివాదల ప్రభావం పిల్లల మీద పడకుండా జాగ్రత్త వహించండి. కీళ్ళనొప్పులు, గైనకాలజీ ప్రాబ్లమ్స్ ఇబ్బందిపెట్టే అవకాశం ఉంది. షేర్ మార్కెట్ లాభించదు. చిట్టీలు కట్టి మోసపోతారు. కలిసివచ్చిన కాలాన్ని సద్వినియోగం చేసుకోండి, అభివృద్ధికి వినియోగించుకోండి. అలంకార సామాగ్రి అమ్మేవారికి, చిన్నచిన్న వ్యాపారాలు చేసే వారికి లాభాలు వస్తాయి. ప్రతి శుక్రవారం "ఆరావళి కుంకుమతో, లక్ష్మీతామర వత్తులతో" మహాలక్ష్మీదేవిని పూజించండి. సర్పదోష నివారణార్థం సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షా చూర్ణాన్ని కలిపి స్నానమాచరించండి (తలస్నానం చేయరాదు). ఈ రాశిలో జన్మించిన స్త్రీలు అంగారక పాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

## సర్పదోష నివారణ చూర్ణము

సర్పదోష నివారణ చూర్ణముతో స్నానము చేస్తే సర్పదోషాలు నివృత్తి అవుతాయి. జాతకంలో ఉన్న సర్పదోషాలే గాక అనువంశికంగా వస్తున్న సర్పదోషాలు పోతాయి. 1. అనంత కాలసర్పదోషం 2.గుళికా కాలసర్పదోషం 3.వాసుకి కాలసర్పదోషం 4.శంఖపాల కాలసర్పదోషం 5.పద్మ కాలసర్పదోషం 6. మహాపద్మ కాలసర్పదోషం 7. తక్షక కాలసర్పదోషం 8.కర్కోటక కాల సర్పదోషం 9. శంఖచూడ కాలసర్పదోషం 10. ఘటక కాలసర్పదోషం 11. విషధార కాలసర్పదోషం 12. శేషనాగ కాలసర్పదోషం మొదలగు సర్ప దోషాలు పోతాయి. స్నానం చేసే నీళ్ళలో రెండు స్పూన్ల చూర్ణాన్ని వేసుకుని స్నానం చేయాలి. ఈ చూర్ణముతో స్నానము చేయడం వలన చాలా శుభప్రదం.

గమనిక– ఈ చూర్ణముతో తలస్నానం చేయరాదు.



# 2018-2019 లో వృషభరాశి ఫలితములు

| ఆదాయం - 11 | వ్యయం - 5 | రాజ - 1 | అవ - 3 |
|---|---|---|---|

**కృత్తిక 2, 3, 4, పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1, 2 పాదములందు పుట్టినవారు మరియు "ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.**

## 2018-2019 సంవత్సర ఫలితములు

**వృషభరాశి :** ఈ రాశివారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. అష్టమంలో శనిగ్రహ సంచారం, షష్టమ, సప్తమంలో గురుగ్రహ సంచారం, తొమ్మిదింట కేతుగ్రహ సంచారం, మూడింట రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. పోటీపరీక్షలు, గ్రూప్స్‌కి, సివిల్ సర్వీస్‌లకు ప్రయత్నం చేసేవారికి ఈ సంవత్సరం ద్వితీయార్ధంలో మెరుగైన ఫలితాలు వస్తాయి. టీచింగ్ ప్రొఫెషన్‌లో ఉన్నవారికి నూతన అవకాశాలు కలసివస్తాయి. ట్యూషన్లు చెప్పేవారికి డిమాండ్ పెరుగుతుంది. నిరుద్యోగులైన విద్యావంతులకు అర్హతలకు తగిన ప్రభుత్వ లేదా దానికి సమానమైన ఉద్యోగం లభిస్తుంది. ధనం సంపాదించడం కోసం అహర్నిశలు కష్టపడతారు. ఎప్పుడూ పడనంత శ్రమపడతారు, శ్రమకు తగిన ఫలితం మూడొంతులు చేతికి వస్తుంది. ముఖ్యమైన విషయాలు ఎన్నో ఈ సంవత్సరము పరిష్కారం అవుతాయి. విదేశాలలో ఉన్నవారికి గ్రీన్ కార్డ్ లభిస్తుంది. విద్యాసంబంధమైన విషయాలు అన్ని రంగాలకు సంబంధించి బాగున్నాయి. పి.హెచ్.డి. చేస్తారు. విదేశాలకు వెళ్ళి చదువుకోవడానికి అవకాశాలు కలిసివస్తాయి (ఉత్సాహవంతులైన వారికి) సాంకేతికవిద్యలో అత్యున్నత స్థానం అధిరోహిస్తారు. ఉద్యోగపరంగా గొప్ప అవకాశం కలిసివస్తుంది. చిన్నచిన్న వ్యాపారాలు చేసేవారికి, డాక్టర్స్‌కి, లాయర్స్‌కి, చార్టెడ్ అకౌంట్స్ చేసేవారికి, ఎగుమతి-దిగుమతి వ్యాపారస్థులకు, మందుల వ్యాపారస్థులకు కాలం అనుకూలంగా ఉంది. సినిమా, టీ.వీ రంగంలోని వారికి, ట్రావెల్స్ నడిపే వారికి, ఆటోమొబైల్స్ వ్యాపారం చేసేవారికి అనుకూలంగా ఉంది. నూతన భాగస్వాములతో చేసే నూతన వ్యాపారాలు బాగుంటాయి. ప్రభుత్వపరంగా కొన్ని మంచి ఆర్డర్స్ పొందగలుగుతారు. కాంట్రాక్టులు, సబ్-కాంట్రాక్టులు, లీజులు అనుకూలిస్తాయి. వ్యాపారంలో నూతన బ్రాంచీలు నెలకొల్పుతారు. వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు మంచి పేరుప్రఖ్యాతలు లభిస్తాయి. మీరు చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. జీవితాశయం సాధించాలన్న దిశగా అడుగులు ముందుకు వేస్తారు. చీకటిని చీల్చి రవికిరణం ప్రకాశించినట్లుగా ఎంతో శ్రమించగా వచ్చిన ఫలితాలు

ఆనందంలో మిమ్మల్ని మైమరిపిస్తాయి. అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసే విషయంలో జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. చెప్పుడు మాటలు విని నిర్ణయాలు తీసుకోకుండా వాస్తవాలను ప్రత్యక్షంగా గ్రహించి నిర్ణయం తీసుకోండి. పి.ఎఫ్‌లు, ఫిక్స్ డిపాజిట్‌ల వల్ల లబ్ధి పొందుతారు. రహస్యంగా బ్యాంక్ అకౌంట్స్ ప్రారంభిస్తారు. విద్యాసంబంధమైన లోన్స్, నిర్మాణసంబంధమైన లోన్స్ లభిస్తాయి. పౌల్ట్రీ వ్యాపారులకు అనుకూలంగా వుంది. ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులకు అనుకూలంగా ఉంది. పాల ఉత్పత్తులకు సంబంధించి లాభాలు అంతంతమాత్రంగా ఉన్నాయి. ఇంటర్‌నెట్ సెంటర్, వైద్యపరికరాలు అమ్మే వ్యాపారులకు అనుకూలంగా ఉన్నాయి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే నా ఆత్మీయుడు, నా రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం అవరిస్తాయి. విద్యార్థినీవిద్యార్థులకు స్వల్పకాలం ఏకాగ్రత లోపించడం జరుగుతుంది. “మేథాదక్షిణామూర్తి రూపు” మెడలో ధరించాలి. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలలో అవకతవకలు చోటు చేసుకుంటాయి. మీ స్నేహితుల సహకారంతో వాటిని ఓ గాడిలో పెట్టగలుగుతారు. వ్యాపారస్థులకు నూతన జి.ఎస్.టి ప్రభుత్వ నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంక్ లావాదేవీలు చికాకుపరుస్తాయి. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. సామాజిక సేవాకార్యక్రమాలలో, అనాథాశ్రమాలకు సంబంధించిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు, సేవ చేస్తారు. కార్యాలయంలో టీం స్పిరిట్‌తో పనిచేసి మంచి ఫలితాలు సాధించి ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు. ఆహార నియమాలు పాటించాలని నిర్ణయించుకుంటారు. సంప్రదాయ వంటకాలు మంచివని గ్రహించండి. ఫాస్ట్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. కీళ్ళ నొప్పులు, ఇ.ఎన్.టి. సమస్యలు ఇబ్బంది పెడతాయి. మీ శరీరతత్వానికి ఆయుర్వేద వైద్యం ఉపయోగపడుతుంది. యోగాసనాలు, మెడిటేషన్ వల్ల లబ్ధి పొందుతారు. తెలిసీ తెలియని వైద్యాలు చేయించుకోవద్దు. ఇందువల్ల తప్పనిసరిగా ఇబ్బందులు ఎదురవుతాయి. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. పాత ఋణాలు తీరుస్తారు. ఆర్థికంగా బలపడతారు. బంధుమిత్రులకు, ఆత్మీయులకు చెప్పదగిన సహాయం చేస్తారు. ఆత్మవిశ్వాసంతో మీరు ప్రారంభించిన వ్యాపారం బాగుంటుంది. ప్రతి విషయాన్ని కొత్త కోణంలో ఆలోచిస్తారు. ప్రజాసంబంధాలు వృద్ధి చేసుకోవడానికి, ప్రజల అభిరుచి తెలుసుకోవడానికి ఎక్కువగా ప్రయత్నిస్తారు. భాగస్వాములను కలుపుకొని వ్యాపార విస్తరణ చేస్తారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా మీ వ్యూహాన్ని ఎప్పటికప్పుడు మార్చుకుంటారు. ఇందువల్ల వ్యాపారంలోనే కాక దినసరి జీవితంలో మంచి ఫలితాలు సాధిస్తారు. కొంతమంది జ్ఞాపకాలు మనోవేదనకు కారణం అవుతాయి. కఠినమైన భగవత్ నిర్ణయానికి విచారించి ప్రయోజనం లేదని మిన్నకుంటారు. ఏదో ఒక సందర్భంలో ఈ జ్ఞాపికలు మనస్సును బాధిస్తాయి. సామాజిక సేవాసంస్థలకు, అన్నదానానికి, గోసంరక్షణకు విరివిగా విరాళాలు ఇస్తారు. ఉద్యోగపరంగా మీ స్థాయి పెరుగుతుంది. అదేవిధంగా మీ అధికారాలు, సౌకర్యాలు, బాధ్యతలు పెరుగుతాయి. ఉద్యోగపరంగా లభించిన అధికారాల వల్ల కొంతమందికి ఉపాధి కల్పిస్తారు. అన్యాయానికి గురైన ఒక సామాజికవర్గానికి న్యాయం

చేస్తారు. మీరు ఇచ్చిన ఉత్తర్వులను వివాదస్పదం చేయాలని కొంతమంది చూస్తారు. కానీ న్యాయస్థానంలో ఇవన్నీ తొలగిపోతాయి. స్త్రీల అండదండలు లభిస్తాయి, చాలా విషయాలలో వాళ్ళు మీకు చేయూతను ఇస్తారు. నియమనిబంధనలకు వ్యతిరేకంగా మీ సాటివాళ్ళు మీకన్నా అధిక లాభాలు పొందుతారు. ఈ విషయం మిమ్మల్ని తాత్కాలికంగా బాధించినా కొంతకాలం తరువాత మీకు అదేవిధంగా ప్రయోజనాలు చేకూరుతాయి. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. కార్యాలయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు. స్త్రీల ఆరోగ్య విషయమై శ్రద్ధ వహించాల్సి వస్తుంది. నిజమైన మిత్రులు ఎవరో, కానివారు ఎవరో కంటికి స్పష్టంగా తెలుస్తుంది. లెక్కల్లో మోసాలు, చెల్లించిన ధనం చెల్లించలేదని, తీసుకోని ధనం తీసుకున్నారని మొదలైన అపనిందలు అసౌకర్యానికి గురిచేస్తాయి. నష్టము, బాధలు ఏ స్థాయిలో జరిగినా అలాంటివి అల్పం అని గ్రహించండి. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. మీరు చేసే వివాహయత్నాలు విజయవంతం అవుతాయి. వివాహాది శుభకార్యాల విషయంలో అందరి సలహాలు స్వీకరిస్తారు. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలం చేసి సామర్థ్యాన్ని నిరూపించుకుంటారు. చిరకాల వాంఛలు చాలా నెరవేరుతాయి, గృహయోగం కూడా నెరవేరుతుంది. ప్రభుత్వ సంబంధమైన మినహాయింపులు, రాయితీలు, ఋణాలు మొదలైన వాటికి పలుకుబడి ఉపయోగించి కార్యం సఫలం చేసుకుంటారు. కోర్టువ్యవహారాన్ని మధ్యవర్తుల ద్వారా బయట పరిష్కరించుకుంటారు. సహోదరసహోదరీ వర్గంతో, భాగస్వాములతో భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా స్థిరచరాస్తుల విషయమై స్పష్టంగా మాట్లాడతారు. సంతానం కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయిస్తారు. పిల్లలు పోటీపరీక్షలలో అఖండంగా రాణిస్తారు. కుటుంబంలో ఐకమత్యం నెలకొంటుంది. అందువల్ల బయట కార్యక్రమాలు సులువుగా, ఉత్సాహంగా చేయగలుగుతారు. కొంతమందికి పిల్లనిచ్చిన చోట అల్లుడితో సమస్యలు, కొడుకుకి పెళ్ళి చేసి పిల్లను ఇంటికి తెచ్చుకుంటే కోడలితో సమస్యలు గోడపెట్టు, చెంపపెట్టుగా తయారవుతారు. క్లిష్టమైన ఈ సమస్య నుండి బయటపడటానికి పరిపరివిధాల శ్రమించవలసి వస్తుంది. చాలా విషయాలలో మౌనంగా సంప్రదాయాలకు పాతరవేసి ఆధునిక కృత్రిమ జీవితానికి అలవాటుపడి సంసారవిహీనంగా ప్రవర్తిస్తున్న వారిని, వీరిని ప్రోత్సహిస్తున్న వారిని ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. అత్యంత సన్నిహితమైన వివాహ జీవితాలు, అత్యంత బలహీనమైన వివాహబంధాలు అని సరిపెట్టుకుంటారు. రెండవ వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి ఈ సంవత్సరం బాగుంది. మిమ్మల్ని అభిమానించే స్త్రీ ఆకస్మికంగా మనస్సు మార్చుకుంటుంది. ఇది మీకు మింగుడు పడని అంశంగా మారుతుంది. అనారోగ్య కారణాల వల్ల ఒక ముఖ్యమైన ఇంటర్వ్యూలో మీ ప్రతిభాపాటవాలు ప్రదర్శించలేరు. జ్వరంతో ఉండి పోటీపరీక్షలు వ్రాస్తారు, కీలకమైన ఘట్టాలలో ఈ విధమైన అనారోగ్యం ఇబ్బంది పెడుతుంది. అయినా ఫలితాలు మీకు అనుకూలంగానే ఉంటాయి. ఇలాంటివి సంభవించకుండా నిత్యం "నాగసింధూరం" ధరించండి, నరదిష్టి తగలకుండా కాపాడుతుంది. రాజకీయ జీవితం బాగుంటుంది. నీచ రాజకీయాలను వంటబట్టించుకున్న వాళ్ళు పోటీదారులు అవుతారు. అలాంటి వ్యక్తులతో తలపడటం ఇష్టం లేకపోయినా తప్పని స్థితి. ప్రతి పనికి రెండవయత్నంలో గాని సంపూర్ణ

ఫలితం లభించదు. మీరు ఆదరించి, మనిషిని చేసి సింహాసనం ఎవరికైతే కట్టబెట్టారో వాళ్ళు మీకు సహాయం చేయకపోగా మీకు గిట్టని వ్యక్తులకు, ఒకప్పుడు మీకు శత్రువులయిన వారికి అండగా ఉండి సహాయసహకారాలు అందిస్తారు. ఆవేశాన్ని, నమ్మకద్రోహాన్ని మనసులోనే ఉంచుకొని తగిన ప్రతివ్యూహం పన్నుతారు. అనుకున్నది సాధిస్తారు. ఏ విధంగానైనా, ఎక్కడున్నా మీదే పైచేయి అని నిరూపించుకుంటారు. వ్యాపారంలో గుడ్‌విల్ పెరుగుతుంది. విద్య వల్ల కీర్తి, పోటీపరీక్షలలో విజయం వల్ల స్థిరత్వం సాధిస్తారు. అదనపు ఆదాయం సమకూర్చుకునే విషయాలలో సాహసవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాని బాకీలు రాకపోగా వివాదస్పదం అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల నష్టపోకుండా నిలబడతారు. మీరు ఒకచోట బలహీనపడినా మరొక చోట బలపడతారు. దైవానుగ్రహం లేదని మాత్రం నిరాశపడవద్దు, మీ శక్తి, కీర్తిప్రతిష్టలు, నైతికధర్మం చాలావిషయాలలో అండగా నిలుస్తాయి. టీ, కాఫీ, హోటల్ వ్యాపారులకు, చిల్లర సరుకులు అమ్మేవారికి, కమీషన్ ఏజెంట్లకు, ట్రావెల్ ఏజెన్సీలకు, బ్యూటీ పార్లర్లకు, చెప్పుల షాపులవారికి, కోడిగుడ్ల వ్యాపారులకు, పైరసీ సీడీలు అమ్మేవారికి, గాజుల ఉత్పత్తిదారులకు, గిల్టు నగలు అమ్మేవారికి, పిండిమరలు నడిపేవారికి, ఎలక్ట్రానిక్ వస్తువులు అమ్మేవారికి అనుకూలంగా ఉంది. ఆర్థికపరమైన అభివృద్ధి సాధించడానికి సరికొత్త వ్యూహాలు రచిస్తారు. కొన్ని సందర్భాలలో తాత్కాలికంగా ఇతరుల సొమ్ము వాడుకోవలసి వస్తుంది. నిత్య జీవితంలో సంసార సంబంధమైన ఖర్చులు, పిల్లల ఖర్చులు, మీ వ్యక్తిగత ఖర్చులు అంచనాలను దాటిపోతాయి. ఈ ఖర్చుల్లో కోత విధించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. అభివృద్ధి కోసం, సమాజం కోసం ఈ మాత్రం ఖర్చు పెట్టాలి. ఏ విధంగా ధనం సంపాదించారన్నది గోప్యంగా ఉంచుతారు. ప్రతి చోటా పోటీ, అనారోగ్యకర వాతావరణం, సహాయ నిరాకరణ, అవినీతి మొదలైన బాధలను అధిగమించి మీ అంతరాత్మ సాక్షికి, మీరు నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. ప్రతిరోజు అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. దైవానుగ్రహం వల్ల, పెద్దల ఆశీస్సుల వల్ల ఆర్థికంగా బలపడతారు. తల్లిదండ్రులపట్ల మీ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారు. కోర్టుపరమైన వ్యవహారాల గురించి వినూత్నమైన చర్చలు కొనసాగిస్తారు. శాంతి, సహనం, ఓర్పు వహించి చర్చలను ఫలవంతం చేసుకుంటారు. మీ ప్రయోజనాలను పరీక్షించుకుంటారు. మీరు అందరిలోనూ ప్రత్యేకతను కలిగి ఉండడం కొందరి అసూయకు కారణం అవుతుంది. బద్ధకం, అతినిద్ర, నీరసం, అలసట, మతిమరుపు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. పోలీసు డిపార్ట్‌మెంట్‌లోని వారికి పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అవుతాయి. ముఖ్యమైన నేరస్థులను పట్టుకోగలుగుతారు. పరపతి కలిగిన వారితో పరిచయాలు బలపడతాయి. పాత స్నేహాలు, కొత్త స్నేహాలతో ముడిపడి ఉంటాయి. స్నేహాలకు అతీతంగా మానవతా విలువలకు ప్రాధాన్యతనిస్తారు. దైవికం అనే పొడితో గృహంలోనూ, వ్యాపార ప్రదేశంలోను ధూపం వేయండి, ఇది దుష్టశక్తులపాలిట తిరుగులేనిది. ఇతరులను ఆదర్శంగా తీసుకొని వినూత్న ప్రయోగాలు చేసి నామమాత్రపు ప్రయోజనాలు పొందుతారు. అపరిమితమైన విజ్ఞానాన్ని చేజిక్కించు కుంటారు. పరువు నష్టానికి సంబంధించిన దావాలు కోర్టులో వేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చిన్న విషయాలకు కూడా ఎక్కువగా ప్రతిస్పందించడం మంచిదికాదు అని గ్రహించండి.

స్త్రీలతో విరోధం, స్త్రీల సహాయ నిరాకరణ, వాళ్ళతో అభిప్రాయభేదాలు ఏర్పడి కొన్ని మంచి కార్యక్రమాలు అనుకున్న సమయానికి చేయలేరు. అనుకూలమైన కార్యక్రమాలు సాధించాలని ఈ సంవత్సరము అత్యంత అభివృద్ధి సాధించాలని కష్టపడతారు. మొత్తం మీద ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉంటుంది. జీవితాశయం నెరవేరుతుంది. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానం చేయటం వలన సర్పదోషాలు మరియు గ్రహాల బాధలు తొలగిపోతాయి (తలస్నానం చేయరాదు). సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి.

**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. ఎన్నో విషయాలలో మంచి ఫలితాలు వస్తాయి. సమాజంలో మీ స్థాయిని స్థానాన్ని వృద్ధి చేసుకోగలుగుతారు. చాలా సందర్భాలలో మానసిక సంతోషం కలుగుతుంది. మీ పేరుమీద జరిగే వ్యాపారవ్యవహారాలు లాభిస్తాయి. విద్యాపరంగా, ఆర్థికపరంగా మంచి ఫలితాలు సాధిస్తారు. వివాదస్పదమైన విషయాలకు, వాదోపవాదాలకు, కోపాతాపాలకు దూరంగా ఉంటారు. ఇతరులు మీతో పోటీ పెట్టుకుని ఏమీ సాధించలేరు. ఆరోగ్య విషయంలో స్వల్ప జాగ్రత్తలు అవసరం. గైనకాలజీ సమస్యలు రాకుండా జాగ్రత్త వహించండి. యోగా, మెడిటేషన్, ఇష్టదేవతార్చన వంటివి మీకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండవలసిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. వాళ్ళ అలవాట్లు, వాళ్ళ స్నేహితులు, విద్యాసంబంధమైన విషయాలు, ఛాటింగ్ మొదలైన విషయాల మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. మీ పేరుమీద జరుగుతున్న వ్యాపారవ్యవహారాలు లాభసాటిగా నడుస్తాయి. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. ఈపాటికే స్వగృహం ఉన్నవారికి పొలంగాని, స్థలంగాని కొనుక్కోగలుగుతారు. ఉన్నంతలో విలువైన ఆభరణాలు ఏర్పర్చుకుంటారు. వివాదస్పదమైన ఆస్తి విషయాలు, కోర్టువ్యవహారాలు మీకు బాగా కలిసి వస్తాయి. పోటీపరీక్షల్లో, ఇంటర్వ్యూలలో మీ సామర్థ్యాన్ని రుజువు చేసుకుని, మంచి ఉద్యోగం సంపాదిస్తారు. చాలామందికి మీకంటే మీరు సంపాదించే ధనం మీదే ప్రేమ ఎక్కువ. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న పెళ్ళి సంబంధాల విషయంలో మానసిక వేదన కలుగుతుంది. అన్ని సమస్యలను కాలమే పరిష్కరిస్తుందని ధైర్యంగా ఉంటారు. మీ మీద నిష్కారణమైన పెత్తనం చలాయించే వారికి తగిన విధంగా గుణపాఠం నేర్పుతారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. విదేశాలలో ఉన్న రక్తసంబంధీకులు, బంధువులు అండగా ఉంటారు. ఇంటి విషయాలు పట్టించుకోకుండా వ్యసనాలకు బానిసై ఇంట్లో అశాంతి సృష్టిస్తున్న జీవితభాగస్వామి మీద విసుగు పుడుతుంది. ఎన్నాళ్ళీ అర్థంలేని గొడ్డుచాకిరి, నేనేమైనా కాపురం చేస్తున్నానా, బానిసత్వం చేస్తున్నానా, అడిగిన కట్నము, డబ్బు, బంగారం, రెండు స్థలాలు అన్నీ మా వాళ్ళు ఇచ్చారు. అయినప్పటికీ కించిత్తు గౌరవం లేకుండా ఎంతమాట పడితే అంత మాట మాట్లాడుతున్న ఈ వ్యక్తితో ఎన్నాళ్ళీ జీవితం పంచుకోగలను ? ఎన్నాళ్ళు కాపురం చేయగలను? ఇక నావల్ల కాదు. నేను కలిసి ఉండలేను. ఈ అగ్నిగుండం నుండి బయటపడాల్సిందే అన్న భావనతో కొన్ని కఠినమైన

నిర్ణయాలు తీసుకుంటారు (ఇది కొంతమంది విషయంలో జరుగుతుంది. అందరికీ కాదు). దొంగస్వామీజీలను, దొంగబాబాలను, దొంగగురువులను నమ్మి మోసపోతారు. ఆరోగ్యపరమైన సమస్యలు కొంతకాలం చికాకు పెడతాయి. మోకాళ్ళ నొప్పులు, ఇ.ఎన్.టి. ప్రాబ్లమ్స్, జుట్టు రాలిపోవడం వంటివి సంభవిస్తాయి. నిజమైన ప్రేమాభిమానాల కోసం పరితపిస్తారు. ఒక రాజకీయపదవికి మీ పేరు సిఫారసు చేయబడుతుంది. గర్భస్థశిశు సంరక్షణలో చాలా జాగ్రత్తలు అవసరం. వృత్తిఉద్యోగాలపరంగా మీ స్థాయి మరింతగా పెరుగుతుంది. ప్రశాంతమైన వాతావరణంలో సుధీర్ఘంగా ఆలోచన చేసి మీరు తీసుకునే నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. తల్లిదండ్రుల్ని, పెద్దల్ని ఎదిరించవలసిన పరిస్థితి రావచ్చు. జాగ్రత్తగా ఉండండి. ఈ ప్రపంచంలో మీ మేలు కోరే వాళ్ళు మీ తల్లిదండ్రులను మించి మరెవరూ లేరనే విషయాన్ని గ్రహించండి. తొందరపాటు నిర్ణయాలతో, తెలిసీతెలియని ఆకర్షణలో పొరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. ఈ రాశిలో జన్మించిన వారు సివిల్ సర్వీస్‌లకి ఎంపికవుతారు. ఐ.ఐ.టి, విదేశాలలో చదువుకోవడానికి అవకాశం లభిస్తాయి. ప్రతిరోజు, ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. మహాతీర్థం పొడితో, సిద్ధగంధంతో, సుమంగళి పసుపు జలాలతో మీ ఇష్టదేవతను పూజించుకోండి. ఇందువల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. దూరప్రాంతాలలో చదువుకోవడానికి అవకాశాలు కలిసి వస్తాయి. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. అవివాహితులైన వారికి వివాహకాలం, సంతానంలేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. వ్యక్తిగత జాతకాన్ని పరిశీలించుకొని తగిన నిర్ణయాలు తీసుకోండి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు రుద్రపాశుపత హోమం, అష్టమంలో శని నడుస్తున్న కారణం చేత అఘోరపాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

## మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారుచేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.



# 2018-2019 లో మిథునరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 2 | రాజ - 4 | అవ - 3 |

**మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములందు పుట్టినవారు "కా, కి, కూ, ఖం, జ్ఞ, ఛ్ఛ, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిథునరాశికి చెందినవారు.**

## 2018-2019 సంవత్సర ఫలితములు

**మిథునరాశి :** ఈ రాశివారికి ఈ సంవత్సరము మంచి ఫలితాలు గోచరిస్తున్నాయి. సప్తమంలో శనిగ్రహ సంచారం, అష్టమంలో కేతుగ్రహ సంచారం, ద్వితీయంలో రాహుగ్రహ సంచారం, పంచమ, షష్టమాలలో గురుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఇబ్బందులను అధిగమించి విద్యారంగంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఆర్థికపరమైన విషయాలు బాగున్నాయి. విదేశీయాన సంబంధిత విషయాలు, శుభకార్య సంబంధమైన విషయాలు ముడిపడతాయి. బంధువులలో ఏర్పడిన వైరాలు సమసిపోతాయి. రాజకీయ, వ్యాపారరంగాలలోనివారికి బాగుంది. ఈ సంవత్సరం తలపెట్టిన కార్యక్రమాలు మూడువంతులు సంపూర్ణం అవుతాయి. కుటుంబపురోగతి బాగుంటుంది. విడిపోయిన వ్యక్తులు తిరిగి కలుస్తారు. విడిపోవాలని భావించిన వ్యక్తులతో సర్దుకుపోతారు. విద్యాసంబంధమైన విషయాలకు అధికంగా ధనాన్ని ఖర్చు చేయవలసి వస్తుంది. పోటీపరీక్షలలో మంచి ర్యాంక్ సాధిస్తారు. నిలకడ కలిగిన ఉద్యోగం లభిస్తుంది. పిల్లల చదువుల కోసం, విదేశాలకు పంపే ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంక్ రుణాలు లభిస్తాయి. ప్రతిష్టాత్మకమైన సంస్థలలో పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. ప్రతి విషయంలోనూ, ప్రతి రంగంలోనూ గట్టి పోటీ ఎదుర్కొనవలసి వస్తుంది. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. పనికిమాలిన అదనపు బాధ్యతలు అప్పగించబడతాయి. కొన్నాళ్ళు ఉద్యోగంలో అసంతృప్తికర వాతావరణం నెలకొంటుంది. కార్యాలయంలో మీ పనితీరు చాలామందికి నచ్చదు. ఉద్యోగం చేయడం కత్తిమీద సాములాగా తయారవుతుంది. మీరు కష్టపడి సాధించుకున్న ఉన్నతపదవి ఎందుకూ పనికిరాకుండా పోతుంది. సర్వీసులో వివాదాస్పద వ్యక్తిగా మిగులుతారు. సహోదరసహోదరీ వర్గంతో సంబంధబాంధవ్యాలు బలపడతాయి. ఆహారధాన్యాల వ్యాపారం లాభిస్తుంది. వ్యవసాయ సంబంధమైన విషయాలు సంతృప్తికరంగా ఉండవు. స్త్రీలతో వివాదస్పద అంశాలు సర్దుబాటుకు మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో పొరపాటు నిర్ణయాలు తీసుకొని తీవ్రంగా నష్టపోయిన వాళ్ళకు మీ అధికారాన్ని ఉపయోగించి సహాయం చేస్తారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత

**సీతవల్ల భూలోకం పావనమైంది.**

అనారోగ్యాలు కొద్దికాలం ఇబ్బందిపెడతాయి. మధ్యమధ్యలో వైరల్ జ్వరాలు బాధిస్తాయి. రాజకీయంగా మిమ్మల్ని దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి. కీలక సమయంలో బంధువర్గం సహాయసహకారాలు లభిస్తాయి. ప్రింటింగ్, ప్రచార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. సంవత్సర మధ్యకాలంలో జీవితభాగస్వామి ఆరోగ్యం గురించి, పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. రెండు, మూడు నెలలు గృహంలో ఐకమత్యత లోపిస్తుంది. భేదాభిప్రాయాలు, చిల్లర తగాదాలు ఎక్కువ అవుతాయి. చేతివృత్తి పనివారికి, హోల్‌సేల్ వ్యాపారాలు చేసేవారికి, నిర్మాణరంగ పనులు చేసేవారికి అనుకూలంగా ఉంది. నూతన బ్యాంక్ అకౌంట్స్ తెరుస్తారు. అధికశ్రమ చేసి కొంతధనాన్ని దాచుకోవాలని నిర్ణయించుకుంటారు. ఇతరులు మీకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవకుండా జాగ్రత్త వహించండి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. మీరు చేయాలనుకున్న కార్యక్రమాలు వెంటనే చేయక రహస్య చర్చలు, సంభాషణలు కాలయాపన చేయడం ద్వారా మానసిక ఆందోళన ఎక్కువై ప్రశాంతత తగ్గుతుంది. కాంట్రాక్టు పనులు లాభిస్తాయి. మీరు అందలము ఎక్కించిన రాజకీయనాయకులు, ఉద్యోగమునకు సిఫార్సు చేసి నియమించిన వారి వలననే కొన్ని ప్రతికూల ఫలితాలు మీకు కలుగుతాయి, జాగ్రత్త వహించండి. అవసరమైన సమాచారము కోసం ధనాన్ని, పాత పరిచయాలను ఉపయోగిస్తారు. ఒప్పందాలు, ఒడంబడికలు సత్వరమే నిర్వహించుట చాలా మంచిది. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ మొదలగు వాటి విషయంలో జాగ్రత్త వహించండి. రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, లైసెన్సుల పునరుద్ధరణ వంటివి సజావుగా సాగిపోతాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు పరిమళగంధాన్ని ఉపయోగించండి, ఇది అత్యంత శ్రేష్ఠమైనది. మహాలక్ష్మీ దేవి అనుగ్రహము లభిస్తుంది. ఋణాలు తీరుతాయి. రోగాలు పోతాయి. పిల్లలు అభివృద్ధిలోకి వస్తారు. చిన్న గుడ్డముక్క మీద ఈ పరిమళ గంధము ఓ చుక్క వేసి దేవుని విగ్రహమునకు ధరింపచేయవచ్చును. దీపారాధన కుందిలో ఒక చుక్క పరిమళ గంధము వేయాలి. అభిషేకములో కూడా ఉపయోగించవచ్చు. అక్షింతలలో ఈ పరిమళ గంధాన్ని కాస్త వేసిన శుభప్రదము. కొన్ని దురలవాట్లను వదిలించుకుంటారు. అందువల్ల ఇంట్లో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. గతంలో మీ జీవితభాగస్వామి పేరుమీద కొనుగోలు చేసిన భూమికి మంచి ధర వస్తుంది. మంచి ధరకు అమ్మి వేరే చోట వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. విద్యార్థినీవిద్యార్థులకు ప్రొఫెసర్ల వల్ల అన్యాయం జరుగుతుంది. రివాల్యుయేషన్, రికౌంటింగ్ లాభిస్తాయి. వీసా స్టాంపింగ్‌కి వెళ్ళే వారికి అనుకూల కాలం. సమాజంలో పేరుప్రతిష్టలు కలిగిన రాజకీయనాయకులతో సంబంధబాంధవ్యాలు పెరుగుతాయి. కులం వల్ల కాని, మతం వల్ల కాని, వర్గం వల్ల కాని, ప్రాంతీయతత్వ భావాల వల్ల కానీ మీరు లబ్ధి పొందుతారు. దీని ద్వారా గతంలో మీకు జరిగిన నష్టాన్ని పూడ్చుకో గలుగుతారు. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరుస్తారు. ప్రతికూల గ్రహస్థితి కారణంగా శత్రువర్గం మీపై దుష్ప్రచారం కొనసాగిస్తుంది. వారిలో మీరు ఊహించని వ్యక్తులు కూడా ఉంటారు. సమయం వచ్చినప్పుడు దెబ్బతీయాలని నిర్ణయించుకుంటారు. ఒకానొక రోజున మీ చేతికి అవకాశం వస్తుంది, మీపై దుష్ప్రచారం చేసినవారికి రావలసిన రాజకీయపదవి రాకుండా చేస్తారు. మీతో వైరం పెట్టుకుంటే ఏమి జరుగుతుందో మీ వారందరికీ తెలిసివస్తుంది.

నిష్కారణమైన వైరానికి, ద్వేషానికి తగిన మందు వేయకపోతే లాభం లేదని తగిన మందు వేస్తారు. కీళ్ళ నొప్పులు, పాదాల నొప్పులు, ఎలర్జీ సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఎటువంటి శుభకార్యాల్లోనైనా, పూజలలోనైనా సుమంగళి పసుపును వాడండి, ఇది స్వచ్ఛమైన పసుపు. దీనిని అన్ని శుభకార్యాలకు వినియోగించవచ్చు, నిత్యం వాడుకోవచ్చు. డూప్లికేట్ వస్తువులు ఆధ్యాత్మికరంగంలో ఒక అపశృతి. నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన, శుభప్రదమైన పసుపు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సుమంగళి పసుపును మీకు అందిస్తున్నాము. (దీనిని ఆహారపదార్థాలలో ఉపయోగించరాదు). మీ వాక్‌చాతుర్యం, శక్తిసామర్థ్యాలు మంచి ఫలితాన్ని ఇస్తాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి మంచి రోజులు వస్తాయి. ధనం ఎంత వచ్చినా చేతిలో నిలవడం లేదన్న దిగులు తీరుతుంది. నిలవ ధనం ఏర్పడుతుంది. పగలు, ప్రతీకారాలకు దూరంగా ఉంటారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. నిత్యం "నాగసింధూరం"లో కొన్ని నీళ్ళు కలుపుకుని నుదుటన ధరించండి, ఈ నాగసింధూరం ధరించడం వల్ల నరదృష్టి తగలకుండా ఉంటుంది. కుటుంబంలో, బంధువులలో ఏకాభిప్రాయం సాధించి కొన్ని గడ్డుసమస్యలు పరిష్కరిస్తారు. సంతానం ద్వారా చిన్న చిన్న సమస్యలు ఏర్పడతాయి. జీవితభాగస్వామి ఆరోగ్యం విషయంలో మానసికమైన వత్తిడి తరుచూ విసుగు కలిగిస్తుంది. కొనుగోలులలో లాభపడే అవకాశాలు ఉన్నాయి. నిపుణులను సంప్రదించి కొనుగోళ్ళు చేస్తారు. ఇతరుల మాయమాటల ప్రభావం చాలా కాలం మీ మీద పనిచేస్తుంది. మీకంటూ సొంతశైలి అవసరమని ఆలస్యంగా గ్రహిస్తారు. సాంకేతిక, న్యాయ, వైద్యరంగాలలో రాణిస్తారు. స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. నూతన భాషలు అభ్యసిస్తారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్, ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. ఎ.పి.పి.ఎస్.సి., టి.పి.పి.ఎస్.సి పరీక్షలలో కూడా సానుకూల ఫలితాలు సాధిస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. విదేశాలకు వెళ్ళడానికి అవకాశాలు వస్తాయి. పార్ట్ టైం జాబ్‌లు పర్మినెంట్ అవుతాయి. ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తుల వల్ల వృత్తిపరంగా ఇబ్బందులు ఎదురవుతాయి, అయినా వాటిని ఎదుర్కొని నిలబడతారు. వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. స్థిరాస్తులు కలిసివస్తాయి. స్థిరాస్తుల వల్ల వచ్చే ఆదాయం అంత సంతృప్తికరంగా ఉండదు. ఆర్థికపరమైన సర్దుబాట్లు తెలివితేటలతో చేయగలుగుతారు. అధికారుల వల్ల, రాజకీయనాయకుల వల్ల కావలసిన పనులను చేయించుకోగలుగుతారు. మనోధైర్యం పెరుగుతుంది. మానసిక ఉల్లాసం కలుగుతుంది. ప్రతి విషయంలోనూ తల్లిదండ్రులు, పెద్దలు కొండంత అండగా నిలుస్తారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి మీ వంతు కృషిగా తెలివితేటలను ఉపయోగించాలి. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. ఉద్యోగపరంగా స్థానచలనం సంభవించవచ్చు. ఉద్యోగపరంగా ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనగలుగుతారు. నూతన బాధ్యతలు అప్పగించబడతాయి. మీ సామర్థ్యంతో వాటిని సక్రమంగా నిర్వర్తించగలుగుతారు. పాత ఋణాలు తీర్చివేస్తారు. మీకు రావలసిన ధనం మధ్యవర్తుల పరిష్కారంతో పొందగలుగుతారు. కొన్ని సందర్భాలలో ఆశించిన లాభాలు రాకపోయినా నష్టం రాకుండా బయటపడగలుగుతారు. వ్యాపార విషయంలో ప్రధాన నిర్ణయాలు సెంటిమెంట్ ప్రకారం చేస్తారు. దూరప్రాంతంలో ఉన్నవారితో సంబంధబాంధవ్యాలు వ్యాపారానికి ఉపయోగపడే

విధంగా చేసుకుంటారు. ఉన్నతస్థానంలో ఉన్న పెద్దవాళ్ళ వల్ల కొన్ని విషయాలలో మీకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. అయితే అది తాత్కాలికమే అవుతుంది. రాజకీయ సంబంధమైన విషయంలో పురోగతి బాగుంటుంది. ఒక పదవికి ఎంపిక అవుతారు. మారుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థికపరిస్థితులకు అనుగుణంగా మీ వ్యూహాన్ని మార్చుకుంటారు. సాధ్యమైనంతవరకు తగాదాలకు, వివాదాలకు దూరంగా వుండండి. ఇతరులు నిందారోపణలు వేసినంతమాత్రాన మీ జీవితానికి వచ్చే నష్టం ఏమీ లేదు. వాళ్ళతో వాగ్వివాదాలు పెట్టుకోవడం వల్ల స్థాయిలేని వారికి మీరే ఒక స్థానం కల్పించినట్లు అవుతుంది. విమర్శలు, నిందారోపణలు లెక్కచేయకుండా మీ పని మీరు చేసుకుపోండి. దైవానుగ్రహం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకు, సేవాసంస్థలకు, మ్యారేజ్ బ్యూరోలకు మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థికంగా బలపడతారు. సమాజంలో ఉన్న అనుబంధాలు అన్నీ డబ్బుతో ముడిపడి ఉన్నవే అయినా, మానవీయ కోణంలో ఆలోచించే వ్యక్తులు కూడా ఉన్నారని గ్రహిస్తారు. అలాంటి వాళ్ళ వల్ల మీకు లాభం చేకూరుతుంది. పోగొట్టుకున్న డాక్యుమెంట్స్, సర్టిఫికెట్లు మీకు తిరిగి లభిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహిస్తారు. వాళ్ళకు ఏ లోటు లేకుండా చూసుకుంటారు. ప్రతి వారికీ ఏదో ఒక మేలు చేసి అందరికీ సన్నిహితం అవుతారు. అది సందర్భం వచ్చినప్పుడు మీకు ఉపయోగపడుతుంది. సంతానంలో ఒకరి పురోగతి మందగమనంలో ఉంటుంది. ఈ విషయమై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. ప్రతి విషయాన్ని చూసి నిర్ధారించుకోవడం మంచిది, రెండు వైపులా వాస్తవాలు పరిశీలించండి. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దు. వ్యాపారంలో మీరు ఊహించిన విధంగా భాగస్వాములు లాభాలలో కొంత భాగాన్ని తమ స్వంత ప్రయోజనాలకు వాడుకుంటారు. మీ లాభాలు మాత్రం పెట్టుబడుల రూపంలో సర్క్యులేషన్‌లో ఉంటాయి. తెగించి నిర్ణయాలు చేయలేని పరిస్థితి ఇబ్బంది కలిగిస్తుంది. లైసెన్సులు, లీజులు పునరుద్ధరించబడతాయి. వ్యాపార ప్రదేశం గురించి కొంత వివాదం తాత్కాలికంగా నెలకొంటుంది. విందులు,వినోదాలు, పిక్నిక్‌లు అధికం అవుతాయి. ఉత్సాహంగా పాల్గొంటారు. చలనచిత్రరంగంలోని వారికి, టీ.వీ రంగంలోని వారికి అనుకూల కాలం. నూనె, లోహపు వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు, రత్న వ్యాపారులకు, రవాణా వ్యాపారులకు అనుకూల కాలం మంచి లాభాలు వస్తాయి. దీర్ఘకాలిక వివాదాలు పరిష్కారం అవుతాయి. న్యాయసంబంధమైన విషయాలు మీకు అనుకూలిస్తాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరము. భార్యవైపు బంధువులతో విరోధం పెంచుకోవద్దు. మీ వినయ విధేయతలు, ప్రవర్తన, సందర్భానుసారంగా తీసుకునే నిర్ణయాలు, స్నేహితులను, భాగస్వాములను బాగా ఆకట్టుకుంటాయి. విచారణలు, సంప్రదింపులు, సందర్శనలు, సంభాషణలు మొదలైనవి అనుకూలిస్తాయి. మీ పరిశీలనలో కొన్ని ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు. అవి వృత్తిఉద్యోగాలపరంగా ఎంతగానో ఉపయోగపడతాయి. జాయింట్ ఖాతాల విషయంలో జాగ్రత్త వహించండి. కాఫీలు, టీలు, సిగరెట్లు తగ్గిస్తారు. ఇతరత్ర దురలవాట్లకు దూరంగా ఉంటారు. రియల్ ఎస్టేట్స్ సంస్థలు, పంచాయితీలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లు, గృహ, సహకార సొసైటీల కార్యకలాపాలలో పాల్గొనవద్దు, జీవితాన్ని కష్టాలపాలు చేసుకోవద్దు. ఉద్యోగపరంగా ఇతరులపైన వచ్చిన నిందలు, ఆరోపణలు ఎంతవరకు నిజమో విచారించి నివేదిక ఇవ్వవలసిన బాధ్యత మీపై పడుతుంది. సున్నితమైన ఈ అంశంలో

వాస్తవాలకన్నా మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణయాలు చేస్తారు. కొన్ని కార్యక్రమాలకు ఒంటరిగా శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నతస్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు మీ వైరివర్గానికి దిగ్భ్రాంతి కలిగిస్తాయి. ఈ సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి. సంవత్సర ప్రథమార్ధం కంటే ద్వితీయార్ధం మరింత బాగుంటుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. స్త్రీల వల్ల మేలు పొందుతారు. అధికార స్థానాలలో ఉన్న స్త్రీల వల్ల కొన్ని ప్రభుత్వ ఆర్డర్లు పొందుతారు. సహోదరసహోదరీ వర్గం అండగా ఉంటారు. యోగా, మెడిటేషన్ వంటివి అనుకూలమైన ఫలితాలనిస్తాయి. ప్రకృతి చికిత్సల వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఏదైనా పని చేసే సమయంలో సన్నిహితులను, నిపుణులను సంప్రదించండి. కార్యాలయంలో పని ఒత్తిడి పెరుగుతుంది. శాడిస్టు మనస్తత్వం కలిగిన అధికారుల వల్ల ఇబ్బంది పడతారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తారు. మీ సంతానాన్ని పక్కదోవ పట్టిస్తున్న వారి స్నేహితుల గురించి ఆలోచిస్తారు. మీ అంతరంగిక వర్గం, సన్నిహిత వర్గం ప్రాధాన్యత లేని విషయాలకు ప్రాముఖ్యతనిచ్చి అనవసరంగా భయపడి భ్రాంతి చెంది మిమ్మల్ని మానసిక ఒత్తిడికి గురిచేస్తారు. మీ ఆత్మీయుల మీద పడినటువంటి నిందలను మీపై వేసుకుంటారు. బరువు, బాధ్యతలు, ఇబ్బందులు కోరి తెచ్చుకుంటారు. వాళ్ళను రక్షించుకోవడానికి మరో మార్గం లేక మీరు ఈ విధంగా చేయాల్సి వస్తుంది. ఇది అర్థంలేని త్యాగం అని కుటుంబసభ్యులు విమర్శిస్తారు. మీరు మాత్రం ఇటువంటివి పట్టించుకోకుండా సమస్యలు పరిష్కారం అయ్యే మార్గం వెదుకుతారు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ మార్కులు వస్తాయి. విద్యార్థినీవిద్యార్థులు ప్రతిరోజు "సరస్వతీ తిలకం" ధరించడం, అన్నివిధాలా మంచిది. పూర్వీకులు వ్రాసిన డాక్యుమెంట్లలోని లోపాలు కొంత ఇబ్బంది పెడతాయి, దాయాదుల వల్ల నష్టపోతారు. సువర్ణాభరణాల భద్రత అవసరం. పోలీస్ స్టేషన్ స్థాయి పరిష్కారాలు ఇష్టంలేకపోయినా, స్నేహితులను విడిపించడానికి వాటిని తప్పక ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుంది. స్త్రీల సహాయసహకారాల నిరాకరణ వల్ల వాళ్ళలో ఏర్పడిన విభేదాల వల్ల కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తిచేయడానికి ఆటంకాలు ఎదురవుతాయి. వైఫల్యాల నుండి నేర్చుకున్న పాఠాలు విజయవంతమైన దిశకు నడిపిస్తాయి. కొన్ని కీలకమైన విషయాలు విజయవంతం అవుతాయి. దాని తాలూకు ఫలితాలు చేతికి అందడానికి సాంకేతిక కారణాలు అడ్డువస్తాయి. శక్తికి మించి శ్రమిస్తారు. అందరూ కూడి వచ్చి సహాయం చేస్తాం అని మాట ఇస్తారు. సమస్యలు మొదలుకాగానే మొహం చాటేస్తారు. వైద్యరంగంలో ఉన్నవారికి సాధారణ కాలం. హోమియోపతి, ఆయుర్వేద వైద్యులకు మంచికాలం, పురోగతి ఉంటుంది. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. సంతాన పురోగతి బాగున్నప్పటికీ వారిలో ఒకరి ప్రవర్తన ఇబ్బందికరంగా మారుతుంది. అతి గారాబం చేటు

తెచ్చిందని గ్రహిస్తారు, జాగ్రత్తలు తీసుకుంటారు. సహోదరసహోదరీ వర్గానికి చెందవలసిన ఆస్తులను వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయిస్తారు. కొన్ని గిఫ్ట్, డి.డి.లు మీ పేరు మీద రిజిస్టర్ అవుతాయి. విదేశాలలో మీ ఆత్మీయవర్గం స్వదేశానికి రాబోతున్నారన్న సమాచారం అందుతుంది. వాళ్ళకు మీరు ఇవ్వాల్సిన ధనాన్ని సిద్ధం చేయాల్సిన పరిస్థితి పరోక్షంగా సూచిస్తుంది. మొత్తంమీద నూటికి 90% అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. ప్రతి విషయాన్నీ కొత్త కోణంలో ఆలోచించి నూతనమైన విషయాలు కనిపెట్టాలని యోచిస్తారు. పెయింటింగ్, ఆర్ట్ డిజైనింగ్‌లో మంచి పేరుప్రఖ్యాతులు వస్తాయి. పొదుపు చేసిన ధనాన్ని సక్రమమైన వాటిల్లో పెట్టుబడిగా పెడతారు. దుబారా ఖర్చులు తగ్గిస్తారు. వీలైనంత పొదుపుగా కాలం గడుపుతారు. అయితే స్వసుఖాలను త్యాగం చేయరు. ఇతరులకు పెట్టే విషయంలో లోటు చేయరు. ఎప్పుడో కొనుగోలు చేసిన భూములకు, పొలాలకు మంచి ధర వస్తుంది. అమ్మాలనే ఉద్దేశ్యంతో కొనుగోలు చేసిన ఓ ఫ్లాటును అమ్మి ఆ ధనాన్ని వ్యాపారంలో పెట్టుబడిగా పెడతారు. బంధువుల మధ్య అనైక్యత తగాదాలు చికాకు కలిగిస్తాయి. ప్రతి విషయంలోనూ జీవితభాగస్వామికి వివరణ, సంజాయిషీ ఇవ్వవలసి రావటం మనోవేదనకి కారణం అవుతుంది. జీవితభాగస్వాములను నమ్మికలోకి తీసుకోకపోవటం బాధ కలిగిస్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా మీ బాధ్యతలని మీరు సక్రమంగా నిర్వర్తించగలుగుతారు. సమాజంలో మీకున్న పేరుప్రఖ్యాతులను గుడ్‌విల్‌ని నిలబెట్టుకోగలుగుతారు. కష్టపడి పనిచేసి ఫలితాలను ఆశిస్తారు. కష్టపడకుండా ఎలాంటి ఫలితాలను ఆశించరు. వ్యాపారంలో లాభాలు పంచుకునే విషయంలో పనిచేయని వ్యక్తులకు, సోమరిపోతులకు భాగాలు ఇవ్వాల్సి వస్తుంది. ఇలాంటి అనివార్యమైన పరిస్థితి మీ మనోవేదనకు కారణం అవుతుంది, దొంగకు, దొరకు ఒకే న్యాయం – మీరు జీర్ణించుకోలేకపోతారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. వివాహాది శుభకార్యాల విషయంలో కుటుంబపరంగా సమిష్టి నిర్ణయం తీసుకుంటారు. ఎక్కువ ఆలస్యం చేయకుండా శుభకార్యాలను ఘనంగా నిర్వహిస్తారు. చిన్నా, చితకా వ్యాపారాలు, చేతివృత్తులు, ఆధ్యాత్మిక సంబంధమైన వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీరు నమ్ముకున్న రాజకీయనాయకుల వల్ల ఆశించిన ప్రయోజనాలు లభించవు. పోటీపరీక్షలలో రెండవసారి ప్రయత్నాలు ఎక్కువగా లాభిస్తాయి. మీరు ఊహాలోకాలకు తెరదించాల్సిన పరిస్థితి తప్పదు. వాస్తవాలు గ్రహించి నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి తప్పనిసరిగా ఏర్పడుతుంది. ముఖ్యమైన ఒక సందర్భంలో మిమ్మల్ని ఆదుకుంటానని మాట ఇచ్చిన ఓ అధికారికి స్థానచలనం సంభవిస్తుంది. దీనివల్ల ఎంతో నిరాశకు లోనవుతారు. మీ వ్యూహాలు మార్చుకుంటారు, మీ జీవితాశయం సాధించడానికి ప్రయత్నం చేస్తారు. సమాజంలో గుడ్‌విల్‌ను నిరూపించుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఎన్నాళ్ళు కష్టపడి సేవ చేసినా నిరూపించుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఎన్నాళ్ళు కష్టపడి సేవ చేసినా ప్రయోజనాలు పొందలేకపోయాం అనే భావన చాలా సందర్భాలలో కలుగుతుంది.

**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ మిథునరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా అనుకూలంగా

వుంది. విద్యా, కళా, సాహిత్యరంగాలలో రాణిస్తారు. ఏ రంగంలోనైనా మీ టాలెంట్‌కు తగినటువంటి అవకాశాలు కలిసివస్తాయి. సమాజంలో మీరొక సెలబ్రిటీ అవుతారు. విదేశాలలో ఉన్నతమైన విద్యని అభ్యసిస్తారు. మెడికల్ సీటుకు సంబంధించి మీరు చేసిన కృషి వల్ల ఫ్రీ సీటు సంపాదిస్తారు. మీ తెలివితేటలు, జ్ఞాపకశక్తి చాలా విషయాలలో మీ స్థాయిని, స్థానాన్ని పెంచుతాయి. కష్టపడి ఫలితాన్ని ఆశిస్తారు కానీ కష్టపడకుండా ఎలాంటి ఫలితాన్ని మీరు ఆశించరు. సమాజంలో నెలకొన్న కుల, మత, వర్గ, ప్రాంతీయ వైషమ్యాలు మీకు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ నష్టం కలిగిస్తాయి. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి కాలం అనుకూలంగా వుంది. పోటీపరీక్షలలో విజయం సాధించి, మీ జీవితాశయం అయిన గొప్ప ఉద్యోగాన్ని పొందగలుగుతారు. ఆర్థికపరమైన పురోగతి సంవత్సర ద్వితీయార్ధంలో బాగుంటుంది. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏమాత్రం లాభం కలుగదు. మీ పేరుమీద ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. దాంతో పాటు మీ విలువ పెరుగుతుంది. మీ వ్యక్తిగత మైనటువంటి సర్టిఫికెట్స్, డాక్యుమెంట్స్, సెల్‌ఫోన్, కంప్యూటర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ మొదలగు వాటి విషయంలో జాగ్రత్తలు చాలా అవసరం. నూతనమైన వస్త్రాలు ఎక్కువగా ధరిస్తారు. సనాతన సాంప్రదాయాలపట్ల మొగ్గు చూపిస్తారు. పొదుపు చేసిన ధనంతో ఏదైనా స్థలం కానీ, ఫ్లాట్ కానీ తీసుకోవాలని అనుకుంటారు. మీమీద ఆధారపడిన వాళ్ళకి తగిన విధంగా సహాయసహకారాలు అన్నివిధాలుగా అందజేస్తారు. మనసులోకి ఎవరినీ రానీయకూడదు, ఎవరికీ చోటు ఇవ్వకూడదు అని గట్టిగా నిర్ణయించుకుంటారు. కానీ మన ఇష్టప్రకారం కాలచక్రం తిరుగదు కదా. మీరు మనసులో స్థానమిచ్చి, జీవితాన్ని పంచుకుందామని భావించిన ఓ వ్యక్తి మాట తప్పడం, మిమ్మల్ని మోసం చేయడం, మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. (ఇది కొంతమంది విషయంలోనే వర్తిస్తుంది. అందరికీ కాదు). వ్యాపార సంబంధమైన విషయంలో లాభాలు బాగుంటాయి. వ్యాపారాన్ని నాలుగైదు బ్రాంచీలుగా చేయగలుగుతారు. రాజకీయనాయకులు, ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. మీవల్ల కాదని అందరూ హేళన చేసిన ఓ గొప్ప కార్యక్రమాన్ని మీరు విజయవంతంగా పూర్తిచేస్తారు. అందరి ప్రశంసలు అందుకుంటారు. తెలివిగా ఆలోచించండి, చిరునవ్వుల వెనుక ఉన్న విష, వైషమ్యాన్ని జాగ్రత్తగా గమనించండి. పొగిడిన వాళ్ళంతా మీ అభిమానులు కారు. వెన్నుదట్టిన వాళ్ళందరూ మీ హితులు కారు. కాలం మీకు అనుకూలంగా ఉన్నంత వరకే, మీకు ఎలాంటి ఆర్థికఇబ్బందులు రానంతవరకే వాళ్ళ ప్రేమాభిమానాలు పరిమితమవుతాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో మీకున్న ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. దీనివల్ల ఆర్థికంగా ఉపయోగం లేకపోయినా మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఆధ్యాత్మిక చింతనలో, ధ్యానంలో, కొన్ని సందర్భాలలో మిమ్మల్ని మీరే మరిచిపోతారు. భగవంతుడిని నమ్మండి, ఆరాధించండి. ఆధ్యాత్మిక గురువులందరినీ నమ్మవద్దు. కాషాయ వస్త్రాలు ధరించిన ప్రతి ఒక్కరిని నెత్తిన పెట్టుకోవద్దు. దీనివల్ల తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది జాగ్రత్త. సంతానం వల్ల నూతనమైనటువంటి సమస్యలు ఏర్పడుతాయి. వాళ్ళను ఓ దారిలో పెట్టడానికి చాలా కష్టపడాల్సి వస్తుంది, ధనాన్ని వెచ్చించాల్సి

వస్తుంది. ప్రతిరోజు, ప్రతినిత్యం నాగసింధూరం ధరించండి. సుమంగళి పసుపుని పూజా కార్యక్రమాలలో, దైనందిన కార్యక్రమాలలో ఉపయోగించండి. మహాతీర్థం పొడితో, సిద్ధగంధంతో మీ ఇష్టమైన దేవుడికి, దేవతకి అభిషేకం చేసుకోండి చాలా బాగుంటుంది. సుగంధ సిద్ధ గంధాక్షింతలతో ఏ దేవతనైనా, దేవుడినైనా పూజించండి శుభం కలుగుతుంది. చార్టెడ్ అకౌంటెంట్స్‌కు, సివిల్ ఇంజనీర్లకు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు, విద్యాసంస్థలు నడిపేవారికి కాలం చాలా అనుకూలంగా వుంది. గతంలో చేసిన పొరపాట్లు తిరిగి జరగకుండా జాగ్రత్త పడతారు. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. పుత్ర సంతానం కోసం ఎదురుచూసే వారికి పుత్ర సంతానం కలుగుతుంది. ఒకానొక సందర్భంలో మిమ్మల్ని అర్థం చేసుకునే మనుషులే కరువవుతారు. చివరికి పెద్దలు, తల్లిదండ్రులు కూడా మిమ్మల్ని అర్థం చేసుకోలేరు. కేంద్రప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. రాజకీయ వాతావరణంలో మీ శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు ప్రదర్శించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మిమ్మల్ని మీరు నిరూపించుకోవలసిన పరిస్థితి చాలా సందర్భాలలో ఏర్పడుతుంది. అగ్నిపరీక్షలు ఎదురైనా మీకున్న నైతిక ధర్మం బలంతో వాటిని అవలీలగా అధిగమిస్తారు. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు అమృత మహాపాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**


**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

## హనుమాన్ సింధూర్

హనుమాన్ సింధూర్ ధరించుట శుభప్రదం. దీనినే గంగా సింధూరం అంటారు. ఈ సింధూరంతో శ్రీ ఆంజనేయ స్వామి వారికి పూజ చేయించి ధరించడం మంచిది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే హనుమాన్ సింధూర్ ధరించడం వల్ల గాలి, ధూళి దోషాలు పోతాయి. భూత, ప్రేత, పిశాచాల బాధ ఉండదు. శని మహర్దశ, శని అంతర్దశ నడుస్తున్న వాళ్ళు ఈ సింధూరం ఉపయోగించడం వలన మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.

## సర్వరక్షా చూర్ణం

నవగ్రహముల మూలికలు సమిధలను చూర్ణం చేసి తయారుచేసినది సర్వరక్షా చూర్ణం. అన్ని గ్రహముల బాధలు (కుజగ్రహ సంబంధిత బాధలు కూడా) తొలగిపోయి మంచి జరుగుతుంది.



# 2018-2019 లో కర్కాటకరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 8 | వ్యయం - 2 | రాజ - 7 | అవ - 3 |

**పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.**

## 2018-2019 సంవత్సర ఫలితములు

**కర్కాటకరాశి :** ఈ రాశివారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. షష్టమంలో శనిగ్రహ సంచారం, చతుర్థ పంచమాలలో గురుగ్రహ సంచారం, లగ్నంలో రాహుగ్రహ సంచారం, సప్తమంలో కేతుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. కఠినమైన కొన్ని సమస్యల పరిష్కారానికి దారి దొరుకుతుంది. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. విద్యాసంబంధమైన విషయాలు కలిసి వస్తాయి. వృత్తిఉద్యోగాలపరంగా బాధ్యతలు పెరుగుతాయి. కళా, క్రీడా, సాహిత్యరంగాలపరంగా మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది. మీ సంతానం విషయంలో ముఖ్యంగా వారి చదువుల నిమిత్తం కొన్ని స్పష్టమైన నిర్ణయాలు చేయవలసి వస్తుంది. అధిక ధనం చెల్లించవలసిన పరిస్థితి రావచ్చు. పిల్లల విద్యా విషయమై వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలనే ఆలోచనలు వస్తాయి. పెండింగ్‌లో ఉన్న బిల్లులు సమయానికి చేతికి అందుతాయి. వృత్తిఉద్యోగాలపరంగా మీకంటే పెద్దస్థాయి కలిగిన వారిలో అంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఉభయులకు ఆసక్తికరమైన అంశాలపై ఒప్పందం కుదురుతుంది. ఆరోగ్యపరమైన విషయాలలో కొన్ని జాగ్రత్తలు అవసరం. పార్శ్వపు నొప్పి బాధించవచ్చు. ఇ.ఎన్.టి. సమస్యలు రావచ్చు. గతంలో పాల్గొన్న క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అప్పటి పరిచయాలు, సర్టిఫికెట్లు ఇప్పుడు మీకు ఉపయోగపడతాయి. వివాదస్పద వ్యవహారాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. అయినప్పటికీ వివాదస్పద వ్యవహారాలు మమ్మల్ని వెతుక్కుంటూ వస్తాయి. అయితే మీకున్న మంచి పేరు వల్ల సమస్యలను అధిగమించగలుగుతారు. శారీరక రుగ్మతల కన్నా మానసిక రుగ్మతలు చాలా ప్రమాదకరమని గ్రహిస్తారు. అసూయాద్వేషాలకు దూరంగా ఉంటారు. మంచి జరిగినా, చెడు జరిగినా ఏమాత్రం ప్రతిస్పందన ఉండదు. ఇది మీకు మీరుగా తెచ్చిపెట్టుకున్న మార్పు. విదేశాలలో ఉన్న మీ బంధువర్గానికి, మిత్రులకు ఇక్కడి ఆస్తులు కొనుగోలు చేయడంలో సహకరిస్తారు. బాధ్యత అంతా మీరే తీసుకుని ఆస్తులు కొంటారు. ఆస్తుల విలువ రెట్టింపు అవుతుంది. బంధుమిత్రుల సంతోషానికి అవధులు ఉండవు.

**గమ్యం స్థిరంగా ఉండాలి. ప్రయత్నంలో రాజీ ఉండకూడదు. అపుడే విజయం మనదవుతుంది.**

సన్నిహితులు ఇచ్చిన బహుమతులు స్వీకరించరు. అలాగే మీ ఆధ్వర్యంలో నడుస్తున్న సేవాసంస్థలకు, సాంస్కృతిక సేవాసంస్థలకు మంచి కీర్తిప్రతిష్టలు లభిస్తాయి. కష్టపడటంలో ఉన్న ఆనందాన్ని గుర్తిస్తారు. టీ.వీ, సినీకళాకారులకు, యాంకర్లకు నూతన అవకాశాలు కలిసి వస్తాయి. వచ్చిన అవకాశాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటారు. దురభ్యాసాలకు, విందువినోదాలకు దూరంగా ఉంటారు. సంగీత, సాహిత్యాది, లలితకళల పట్ల ఆసక్తి కనబరుస్తారు. సంతానం వల్ల సమాజంలో వాళ్ళు చేస్తున్న కార్యక్రమాల వల్ల మీ పరపతి, గౌరవం పెరుగుతుంది. నిరుద్యోగులైన విద్యావంతులకు తాత్కాలిక ఉద్యోగం, పార్ట్ టైం ఉద్యోగాలు లభిస్తాయి. సంవత్సర ద్వితీయార్ధంలో ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయి. రాజకీయపరమైన నిర్ణయాలు లాభిస్తాయి. రాజకీయపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. ముఖ్యమైన సభలకు, సమావేశాలకు ఆహ్వానాలు అందుతాయి, బహిరంగసభల్లో ప్రసంగిస్తారు. అవార్డులు, రివార్డులు వస్తాయి. నయవంచకుల సలహాలను పక్కన పెడతారు. దొంగస్వామీజీల మోసకారి మాటలు నమ్మి నష్టపోయే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. బదిలీ కోరుకురనే వారికి ఉద్యోగంలో బదిలీ లభిస్తుంది. విదేశీ ఉద్యేగం, విదేశీ విద్యాయత్నాలు ఫలిస్తాయి. ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీలలో సీటు లభిస్తుంది. సాంకేతికపరమైన విద్యలో చక్కగా రాణిస్తారు. వ్యాపార సంబంధమైన విషయాలు కూడా లాభిస్తాయి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల కొన్ని చికాకులు సంభవిస్తాయి. ఇన్సూరెన్సుల విషయంలో జాగ్రత్త వహించండి. చోరభయం పొంచి ఉందని గ్రహించండి. పూర్వీకులు రాసిన డాక్యుమెంట్లు, వీలునామాల్లోని లోపాలు కీలక సమయంలో ఇబ్బంది పెడతాయి. స్పష్టతలేని పెద్దల అభిప్రాయాలు సంకటానికి గురిచేస్తాయి. జ్ఞాపకశక్తిని పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. సహోద్యోగులు మీపై పుట్టిస్తున్న పుకార్లు ఉత్తవేనని నిరూపించుకుంటారు. ఉన్నతాధికారులు మీ శ్రమని గుర్తిస్తారు. సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా ఆర్థిక సహాయం చేస్తారు. ఫ్యాన్సీ షాపులవారికి, ఎలక్ట్రానిక్స్ వస్తువుల విక్రేతలకు, స్టేషనరీ వ్యాపారస్థులకు, బ్యూటీపార్లర్ల వారికి, చేతివృత్తుల పనివారికి, సుగంధద్రవ్య వ్యాపారులకు, ఎగ్జిబిషన్ కౌంటర్స్ వారికి, హోల్‌సేల్ వ్యాపారులకు అనుకూలంగా ఉంది. ట్రావెల్స్, ఆటోమొబైల్స్ వ్యాపారం బాగుంటుంది. ఇతరుల పేర్లమీద చేసే వ్యాపారాలు బాగుంటాయి. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి. విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. భాగాల పంపిణీల విషయంలో విభేదాలు పొడచూపుతాయి, వివాదాలకు దూరంగా ఉండాలని మీ లాభాలు తగ్గించుకుంటారు. ఇతరుల

పేరు మీద వ్యాపారాలు చేయకూడదని నిర్ణయించుకుంటారు. చెక్కుబౌన్సులు అవడం చికాకు కలిగించే వ్యవహారంగా మారుతుంది. శుభకార్యాల నిమిత్తం ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. మీ వ్యక్తిగత పరపతి పెరగటంతో పాటు శత్రువులు కూడా పెరుగుతారు. సమాజంలో ఓ స్థాయి కలిగిన వారు కూడా మీపై నిష్కారణంగా అసూయా, ద్వేషం పెంచుకుంటారు. నిత్యం నాగసింధూరంలో కొన్ని నీళ్ళు కలిపి నుదుటన ధరించడం వలన నరదిష్టి తగలకుండా ఉంటుంది. కోర్టులలో తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. అయినప్పటికీ అంతం లేని ఆలోచనలతో మీ మనస్సు ఆందోళనకు గురి అవుతుంది. కాంట్రాక్టులు, లీజులు, లైసెన్సులు, సబ్ కాంట్రాక్టులు మొదలైనవి లాభిస్తాయి. వ్యాపారవిస్తరణకు ప్రారంభంలో ఆటంకాలు ఎదురైనా వ్యాపారం వృద్ధి చెందుతుంది. సామాజికంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల సంతాన విషయమై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తారు. అధికంగా ఖర్చు చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ రకమైన ఖర్చులు భవిష్యత్తులో మీకు ఉపయోగపడతాయి. సంతానానికి బంగారుబాటలు అవుతాయి. పూలు, పండ్ల, వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారాలు, పసుపు, మిర్చి, పత్తి, అపరాలు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. ఒరిగిపోయిన ఒక జీవి జ్ఞాపకాలు పదేపదే వేధిస్తాయి. భగవంతుని నిర్ణయాన్ని మీరు జీర్ణం చేసుకోలేరు. ఆధ్యాత్మిక భావాలు మీ ఆవేదనకు అడ్డుకట్ట వేయలేవు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంబంధమైన సంస్థలు మంచి ప్రఖ్యాతి వహిస్తాయి. సామాజిక కారణాల వల్ల విద్యాసంస్థలకు కొన్ని సందర్భాలలో మంచి, కొన్ని సందర్భాలలో చెడు జరుగుతుంది. అయితే సంస్థల గుడ్‌విల్స్ యథాతథంగా ఉంటాయి. జలసంబంధమైన, నూనె సంబంధమైన, ఖనిజ సంబంధమైన వ్యాపార విషయవ్యవహారాలు లాభిస్తాయి. మీకు వచ్చిన లాభాలలో కొంత శాతం సామాజిక, ఆధ్యాత్మిక విషయాల కోసం ఖర్చు పెడతారు. సంవత్సర ద్వితీయార్ధంలో వ్యాపారసంబంధమైన విషయాలలో లాభనష్టాల సమతుల్యత జాగ్రత్తగా పాటించవలసి వస్తుంది. వచ్చే లాభాలకి, ఖర్చులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండదు. ఆ సమయంలో మరొక సంపాదన కోసం కష్టపడవలసి వస్తుంది, ఫలితం ఉంటుంది. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. విద్య, ఉద్యోగసంబంధమైన విషయాలు, విదేశీయానం, గ్రీన్‌కార్డు, వివాహ సంబంధమైన విషయాలు, వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలు ఈ సంవత్సరం ఫలిస్తాయి. సంవత్సర ప్రథమార్ధం కన్నా ద్వితీయార్ధం బాగుంది. నిత్యం ఇంట్లో "అష్టమూలికా గుగ్గిలం"తో ధూపం వేయటం శుభకరం. ఆడపిల్లల విషయంలో కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సమాజం కోసం, దర్పం కోసం ధనం ఖర్చు చేస్తారు. ఇది అనవసరమైన ఖర్చు అని తెలిసికూడా చేస్తారు. రవాణా సంబంధమైన విషయాలు, ప్రింటింగ్, డాక్యుమెంట్స్, అప్లికేషన్స్, ఇంటర్వ్యూ కార్డులు మొదలైన విషయాలు అతి జాగ్రత్తగా పరిశీలించుకోవాలి. నమ్మిక విషయంలో, రొటీన్ సంతకాల విషయంలో వ్యక్తిగత అభిమానాలకు, బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించాలి. అనుబంధాలను లక్ష్యపెట్టకూడదు. ఇంత జాగ్రత్తగా ఉన్నా అసౌకర్యము, ఇబ్బందులు తప్పుతాయన్న గ్యారెంటీ లేదు. మీవైపు తప్పు లేదని మాత్రం రుజువు చేసుకోగలుగుతారు. ప్రతిరోజు సర్పదోష నివారణ చూర్ణముతో,

సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయటం వలన సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలుగుతాయి. ఎలర్జీ, అజీర్తి, కీళ్ళనొప్పుల వంటి స్వల్ప ఇబ్బందుల పట్ల అప్రమత్తంగా ఉండుట చెప్పదగిన సూచన. సహోదరసహోదరీ వర్గం సహకారం లభిస్తుంది. రాజకీయ పలుకుబడి మీకు లాభిస్తుంది. చిట్స్, చిల్లర బాకీలకు చెల్లించవలసిన ధనాన్ని అతికష్టం మీద చెల్లించగలుగుతారు. చెల్లించవలసిన ధనం కన్నా దానికి సంబంధించిన మనోభీతి ఎక్కువగా బాధిస్తుంది. నెగిటివ్ ఆలోచనలు, ప్రతి చిన్నదానికీ ఆందోళన పడటం అలవాటుగా మారుతుంది. ప్రభుత్వసంబంధమైన రాయితీలు, మినహాయింపులు, బిల్స్‌కు సంబంధించిన రాయితీలు మొదలగువాటిని, చట్టసంబంధమైన నియమనిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి చిన్న ఆధారాన్ని పెట్టుకుని సానుకూల ఫలితాలు సాధిస్తారు. స్త్రీల ఆరోగ్యం విషయమై శ్రద్ధ వహించవలసి వస్తుంది. కుటుంబ విషయాలపై శ్రద్ధ పట్టు తగ్గుతున్నట్లుగా అనిపిస్తుంది. మీరు పట్టించుకోకపోయినప్పటికీ కుటుంబ పురోగతి బాగుంటుంది. ఇది మీకు సంతోషం కలిగించే అంశంగా మారుతుంది. కొన్ని బాధ్యతలు విస్మరించినందుకు వృత్తిఉద్యోగాలకు పరిమితమైనందుకు బాధపడతారు. మీవైపు దొర్లిన లోపాలను మీవాళ్ళు విమర్శించకుండా సమర్ధిస్తారు. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఈ రాశివారు ఈ సంవత్సరం "మహాపాశుపత హోమం" చేయుట చెప్పదగిన సూచన.

## స్త్రీలకు ప్రత్యేకం :

ఈ కర్కాటక రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. విద్యా, కళా, సాహిత్య రంగాలలో బాగా రాణిస్తారు. క్రీడారంగంలో కూడా మీ ప్రతిభాపాటవాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. ప్రతి విషయంలోనూ ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. ఎదుటివాళ్ళు, అయినవాళ్ళు మీరు ప్రతి విషయంలో బాగా ఆలస్యం చేస్తారని, సోమరిగా ప్రవర్తిస్తారని ఏదైనా పనిచేయటానికి చాలా సమయం తీసుకుంటారని విమర్శిస్తారు. కానీ మీ ఆలోచనా విధానం వేరు. అందరి కళ్ళు మనవైపే ఉన్నాయి, ప్రజలు మనం చేసే పనులను గమనిస్తున్నారని ప్రతి విషయంలో మీరు జాగ్రత్తగా వ్యవహరిస్తారు. మీ ఆంతర్యం పక్కవాళ్ళకు తెలియదు. వైద్యవిద్యను అభ్యసించడానికి అవకాశం కలిసి వస్తుంది. విదేశాలలో చదువుకోవడానికి, ఉద్యోగం చేయడానికి మీరు చేసే కృషి ఫలిస్తుంది. ప్రతి విషయాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటారు. ఎవరైనా ఏదైనా చిన్న మాట అన్నా దానిని మనసులో పెట్టుకుని సమయం వచ్చినప్పుడు సమాధానం చెప్పాలని భావిస్తారు. మీ జ్ఞాపకశక్తి మీకు ఎంతగానో ఉపయోగ పడుతుంది. అదేవిధంగా మనసు కష్టపడటానికి ఈ జ్ఞాపకశక్తే కారణమవుతుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి. కష్టపడి చదివి ఇంటర్వ్యూలలో విజయం సాధించి మంచి ఉద్యోగాన్ని సంపాదిస్తారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలని మీ సౌఖ్యాన్ని, సౌకర్యాలని తగ్గించుకుంటారు. విద్యాసంబంధమైన విషయాలలో మెరిట్ మార్కులు సంపాదిస్తారు. ఇంట్లో వాళ్ళు చూసిన పెళ్ళి సంబంధం మీకు నచ్చుతుంది. తల్లిదండ్రుల నిర్ణయాలకే మీ జీవితాన్ని వదిలేస్తారు. పునర్వివాహ సంబంధమైన విషయాల్లో భగవంతుడు

సహకరిస్తాడు, మంచి సంబంధం కుదురుతుంది. రాహుగ్రహ దుష్ప్రభావం వలన జుట్టురాలిపోయే సమస్యతో బాధపడతారు. అధికార స్థానంలో ఉన్న స్త్రీలకి మంచి అడ్మినిస్ట్రేటర్‌గా పేరు వస్తుంది. మీరు తీసుకున్న నిర్ణయాల వల్ల చాలా మందికి ఉద్యోగపరంగా ప్రయోజనం కలుగుతుంది. రాజకీయరంగంలో రాణిస్తారు. అందరూ మనవాళ్ళే అన్న భావనతో అందరితో అన్ని విషయాలు పంచుకుంటారు. అంతరంగిక విషయాలు బయటకు తెలియడం వల్ల కొన్ని చిక్కులు ఏర్పడతాయి. ఎంతటి ఆత్మీయుల దగ్గరనైనా గుట్టు గోప్యం చాలా అవసరమని గ్రహిస్తారు. సంతాన సంబంధమైన విషయాలు బాగున్నప్పటికీ వాళ్ళు చేస్తున్న పనుల మీద దృష్టి పెట్టడం, శ్రద్ధ తీసుకోవడం చెప్పదగిన సూచన. అనుబంధాలు పెంచుకోవడం చాలా కష్టమైన పని తెంచుకోవడం చాలా తేలికైన పని. ఈ విషయాన్ని గ్రహించి చాలా ఓర్పుతో ప్రవర్తిస్తారు. ప్రతిరోజు, ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. మహాతీర్థం పొడితో, లక్ష్మీచందనంతో, ఆరావళి కుంకుమతో, పరిమళ గంధంతో అమ్మవారిని పూజించండి. ఏదైనా ఇబ్బందికరమైన విషయాలు ఎదురైనప్పుడు మహాతీర్థం పొడితో, సుమంగళి పసుపు జలాలతో అభిషేకం చేయండి. మంచి జరిగే అవకాశం ఉంది. ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిపెట్టిన ధనం కంపెనీ దివాళ తీయటం వలన గతంలో నష్టపోయారు. అందులో ఎంతోకొంత సొమ్ము తిరిగి వస్తుందని చట్టం, న్యాయం వల్ల మేలు జరుగుతుందని భావిస్తారు. కానీ ఆచరణలో ఒక్క రూపాయి కూడా లభించదు. దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్టు అవుతుంది. జి.ఎస్.టి. ప్రభావం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఏది ఏమైనా వ్యాపారాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారు. కష్టపడి మీకంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకుంటారు. ఇంట్లో మనశ్శాంతి లేకపోవటం, జీవితభాగస్వామితో విభేదాలు, కలవనటువంటి అభిప్రాయాలు చాలా ఇబ్బందికరంగా మారుతాయి. అవమానాలు, పడరాని మాటలు మీ మనస్సుని తీవ్రంగా బాధిస్తాయి. దీనికి ఏదో ఒక పరిష్కారం చూసుకోవాలని గట్టిగా నిర్ణయించుకుంటారు. (ఇది కొంతమందికి మాత్రమే వర్తిస్తుంది, అందరికి కాదు). నా ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు బతికి ఉంటే నాకు ఈ గతి పట్టేది కాదు కదా, పాత జ్ఞాపకాలు అన్ని గుర్తుకు వస్తాయి. మనసులో వేదన, రోదనలు కలుగుతాయి. సామాజిక సేవారంగంలో మంచి పేరు వస్తుంది. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకి గుడ్‌విల్ పెరుగుతుంది. స్థిరచరాస్థులు ఏర్పర్చుకోగలుగుతారు. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. మీరు చేసే సమాజసేవ అందరికీ ఆదర్శప్రాయం అవుతుంది. కలిసి వచ్చిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారు. సాంకేతిక విద్యారంగంలో ప్రభుత్వపరమైన పోటీపరీక్షలలో మీ సామర్థ్యం మంచి ఫలితాలనిస్తుంది. సి.ఎ. పూర్తవుతుంది. ఐ.ఐ.టికి ఎంపికవుతారు. బ్యాంక్ ఉద్యోగాలకు ప్రయత్నాలు చేసే వారికి, కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకి ప్రయత్నాలు చేసే వారికి మంచి ఫలితాలు లభిస్తాయి. అన్నిటికీ మూల కారణం మీరు నమ్మిన దైవమేనని భావిస్తారు. మీ ద్వారా ప్రయోజనం పొంది, ఒక ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తి కీలకమైన సమయంలో మీకు సహాయం చేయడు. ఇది అన్యాయానికి పరాకాష్టగా మీరు భావిస్తారు. ఫైనాన్స్ వ్యాపారాలు ఎట్టి పరిస్థితిలో చేయవద్దు. మీ జీవితంలోకి వద్దామని, మీతో కలిసి అడుగులు వేద్దామని ప్రేమ సామ్రాజ్యాన్ని నిర్మిద్దామని కలలు కన్న ఓ ప్రేమికుడికి మీ నిర్ణయాల వల్ల అసంతృప్తి మిగులుతుంది. బలహీనమైన క్షణాలను

బలవత్తరమైనటువంటి కఠిన హృదయంతో అధిగమించగలుగుతారు. ప్రేమపెళ్ళిళ్ళ పట్ల మీకున్న అపనమ్మకం చాలా సందర్భాలలో మీతో ఇలాగే చేయిస్తుంది. ప్రతిరోజు లక్ష్మీతామర వత్తులతో, అరటినార వత్తులతో దీపారాధన చేయండి, హనుమాన్ వత్తులు, ఎరుపు వత్తులు, పసుపు వత్తులు, నవగ్రహ వత్తులు, నలుపు వత్తులు సందర్భాన్ని బట్టి ఉపయోగించుకోండి. మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. మీ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఇవి మీకు ఉపకరిస్తాయి. సూర్యగ్రహణం, చంద్రగ్రహణం వచ్చినప్పుడు తగిన గ్రహణదోష పరిహార శాంతి చేయించండి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు మహాపాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**


**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

## నాగబంధం

నరదృష్టి, నరఘోష పోవడానికి, నాగభయం, అర్థంకాని రోగాలు, సమస్త దుష్టశక్తుల నివారణకు, గండాలు పోవడానికి ఉపయోగించదగినది. ఈగలు, కుక్కలు, పిల్లులు రాకుండా తలుపులు వేస్తాము, వాటిని నివారించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తాము అదేవిధంగా ఏలాంటి దుష్టశక్తులు దరిచేరకుండ ఉండటానికి నాగబంధం కూడా అలా ఉపయోగపడుతుంది. చేతబడి, బాణామతి నుండి రక్షిస్తుంది. ఇది అత్యంత శక్తివంతమైనది

## ఐశ్వర్యనాగిని

ఈ ఐశ్వర్యనాగిని దేవతా వృక్షముల నుండి, సర్పదేవతా వృక్షాల నుండి తయారుచేయబడినది. కర్ణాటకలోని సత్యమంగళం అడవుల్లో – మధ్యప్రదేశ్ అటవీ ప్రాంతంలో ఇలాంటి వృక్షాలు ఉన్నాయి. ఈ ఐశ్వర్య నాగిని పొడిగా ఉంటుంది. మూడు చెంచాల పొడిని రాత్రిపూట నీళ్ళలో కలపాలి. దానిపై మూత ఉంచాలి. ఉదయాన్నే ఆ నీళ్ళను తులసి కోటలో గాని, చెట్లకు గాని, ఎవరు నడవని ప్రదేశంలో గాని పోయాలి. ప్రతిరోజు ఇదేవిధంగా చేయాలి. స్త్రీలు, పురుషులు ఎవరైనా ఉపయోగించవచ్చు. ఐశ్వర్యనాగిని పొడిని నీళ్ళలో వేసి గడపల దగ్గర, అన్ని దర్వాజాల దగ్గర, ప్రతిగదిలో ఏ మూలనైనా ప్రతిరోజూ చల్లాలి. చేతిరుమాలులో ఈ పొడిని వేసి పర్సులో ఉంచాలి. చిన్నపొట్లం కట్టి జేబులో ఉంచుకోవాలి. రెండు రోజులకు ఒకసారి ఐశ్వర్యనాగిని పొడిని మార్చాలి. ప్రతిరోజు స్నానం చేసే నీళ్ళలో రెండు చెంచాలు ఐశ్వర్యనాగిని పొడిని వేసుకుని స్నానం చేయాలి. **ఇది చాలా ముఖ్యమైనది.** (తలస్నానం చేయరాదు). ఈ విధంగా చేయడం వల్ల ఐశ్వర్యనాగిని లక్ష్మీకటాక్షాన్ని ఇస్తుంది.



# 2018-2019 లో సింహరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 11 | రాజ - 3 | అవ - 6 |

**మఘ 1, 2, 3, 4 పాదములు, పుబ్బ 1, 2, 3, 4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టినవారు "మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.**

## 2018-2019 సంవత్సర ఫలితములు

**సింహరాశి :** ఈ రాశివారికి ఈ సంవత్సరం బాగుంది. పంచమంలో శనిగ్రహ సంచారం, తృతీయం, చతుర్థ స్థానాలలో గురుగ్రహ సంచారం, షష్ఠమంలో కేతుగ్రహ సంచారం, వ్యయంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర, మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆర్థిక విషయాలలో పురోగతిని సాధిస్తారు. రావలసిన డబ్బు, స్థిరాస్తులు చేతికి అందుతాయి. వృత్తిఉద్యోగాలపరంగా మీ స్థాయి, మీ స్థానం పెరుగుతుంది. సివిల్ సర్వీసు వంటి ఉన్నతవిద్యలకు ఎంపిక అవుతారు. వివాహాది శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. విదేశీయాన సంబంధమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఎలాగైనా సరే జీవితాశయం సాధించాలనే పట్టుదలతో కృషి చేస్తారు. విద్యారంగంలో మెరిట్ మార్కులు సాధిస్తారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగానికి సంబంధించిన పోస్టింగ్ వస్తుంది. దగ్గరి దాకా వచ్చి వెళ్ళిపోతున్న అవకాశాలను ఈసారి చేజిక్కించుకుంటారు. సన్నిహితులతో బంధుత్వం కలుపుకోవాలని మీరు ప్రయత్నాలు చేస్తారు. స్నేహం, బంధుత్వంగా మారే అవకాశం ఉంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు, డిస్ట్రిబ్యూషన్ వంటి వ్యాపారాలు అనుకూలంగా ఉన్నాయి. వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తులు, ఆహారధాన్యాల, అపరాల వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. టెండర్లు అనుకూలిస్తాయి. లైసెన్సులు, లీజులు పొడిగింపబడతాయి. వ్యాపార విస్తరణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఈ విషయమై చేసే ప్రయత్నాలలో ఒకింత పురోభివృద్ధిని కూడా సాధించగలుగుతారు. సంభాషణలు, చర్చలు సాగించే సమయంలో సహనం కోల్పోకుండా సంయమనం పాటించండి. కార్యాలయంలో సహోద్యోగులతో, అధికారులతో నేర్పుగా వ్యవహరించండి, తొందరపడకుండా సంయమనం పాటిస్తూ ప్రతి విషయంలోనూ సమయం కోసం ఎదురుచూడండి. అప్పుడే మీకు విజయం లభిస్తుంది. కొన్ని సందర్భాలలో మీకన్నా మీ సహోద్యోగులు, సహచరులు అధికంగా లాభపడటం మీ అసంతృప్తికి కారణం అవుతుంది. సంతానం విషయంలో అతిస్వల్పమైన విషయాలకు కూడా ఆందోళన చెందుతారు. మీ సంతానం మీ కనుసన్నల్లో మెలగడం మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. జీవితం సంతృప్తికరంగా ఉన్నట్లు తోస్తుంది. తరతమ భేదం లేకుండా అందరినీ కలుపుకొని లాభపడతారు. కార్యాలయంలో

సమర్థవంతంగా పనిచేస్తున్న మీరు మంచికోసం కొన్ని సంస్కరణలు, మార్పులు చేస్తారు. సోమరిపోతులైన వారికి మీ ఉత్తర్వులు నచ్చవు. మీ ఉత్తర్వుల్ని వివాదాస్పదం చేస్తారు. సమాజంలో ఉన్నటువంటి అనారోగ్య పరిస్థితులు, కుల, మత, వర్గ, ప్రాంతీయ ద్వేషాలు, అగ్నిజ్వాలలుగా సమాజాన్ని ఆవహించడం మీరు భరించలేని అంశంగా మారుతుంది. కృషికి, సామర్థ్యానికి, ధర్మానికి విలువలు లేని కాలం దాపురించిందని విచారిస్తారు. చాలా సందర్భాలలో సమస్యల నుంచి తప్పించుకోవడానికి అవకాశం ఉన్నా ఆ విధంగా చేయక సమస్యలను, బాధ్యతలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. నైతికధర్మానికి ప్రాతిపదికగా నిలుస్తారు. అందరినీ ఒకేమార్గంలో నడిపించడానికి సన్నాహాలు సాగిస్తారు. అందరూ ఒకేమార్గంలో ఉంటేనే విజయాలు సాధిస్తామని అందరికీ నచ్చచెపుతారు. ఈ వ్యూహం వల్ల మంచి అవకాశాలు ఎక్కువగా మీ వర్గమే దక్కించుకుంటుంది. ప్రతిష్టాత్మకమైన, ఒక ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకోగలుగుతారు. దూరప్రాంతంలో ఉన్న మీ వాళ్ళను కొంతకాలం ఆర్థికంగా ఆదుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. సహోదరసహోదరీ వర్గంతో సత్సంబంధాలు ఏర్పడి ఒక ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవడంలో కృతకృత్యులు అవుతారు. అందరూ కలిసి ఐక్యంగా ఉండాలన్న మీ భావనకు తూట్లు పొడిచే వాళ్ళు తయారవుతారు. వాళ్ళ ఎత్తులు పారవు. అయితే మీ మంచి మనస్తత్వానికి మంచి గుర్తింపే లభిస్తుంది. ఇంట్లోవాళ్ళకి, బయటవాళ్ళకి సహాయం చేయడంలో మీరే ముందుంటారు. కుటుంబ ప్రతిష్ట కోసం మానసికంగా, శారీరకంగా శ్రమిస్తారు. మిమ్మల్ని ఇష్టపడి మీ జీవితంలో ప్రవేశించాలనుకున్న ఒకరికి మీ నుండి నిరాశపూరిత సమాధానం వెలువడుతుంది. ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అనే విధంగా ఆలోచనలు మందకొడిగా సాగుతాయి. ఈ క్రమంలో ఇతరుల నుండి సలహాలు, సూచనలను ఎక్కువగా తీసుకుంటారు. వేటిని ఆచరించాలో, ఏ సూచనని పరిగణలోకి తీసుకోవాలో తెలియని అయోమయం ఆవరిస్తుంది, చివరికి మనస్సాక్షి ప్రామాణికంగా నిర్ణయాలు అమలు చేస్తారు. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. చేతివృత్తి పనులవారికి, క్యాటరింగ్, గృహసంబంధమైన తినుబండారాల తయారీ వారికి, అలంకార సంబంధమైన వృత్తుల వారికి అనుకూల కాలం. విద్యారంగంలోని వారికి పెనుసవాళ్ళు ఎదురవుతాయి. వాటిని అధిగమించి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. జీతం ఎక్కువగా వస్తుందనే ఆశతో మంచి కంపెనీలో ఉద్యోగాన్ని వదులుకొని, వేరొక కంపెనీలో చేరుతారు. ఇది పొరపాటు నిర్ణయమని కాలక్రమేణా రుజువు అవుతుంది. ప్రతిరోజు "అష్టమూలికా తైలంతో" దీపారాధన చేయండి, నిత్యం నాగసింధూరంలో కొన్ని నీళ్ళు కలిపి నుదుటన ధరించడం వలన నరదిష్టి తొలిగి, జనాకర్షణ ఏర్పడుతుంది. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. పెద్దలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం కలిగి, వాళ్ళ మనోభావాలు దెబ్బతినకుండా ప్రవర్తించి వారి ఆశీస్సులు అందుకుంటారు. మీరు చేస్తున్న ఈ కార్యక్రమానికి కొంతమంది బాధపడుతున్నారని తెలిసినా మీ వైఖరిలో మార్పు రాదు. సంతాన పురోగతి సంవత్సర ప్రథమార్థం కంటే ద్వితీయార్థం చాలా బాగుంది.

రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. ప్రతిష్టాత్మకమైన పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. గృహంలో అదనంగా ఒకరి సంపాదన పెరుగుతుంది. కొన్ని స్థిరాస్తులు విలువ సాధారణంగా పెరుగుతుంది. మీరు ఊహించినట్లుగా అసాధారణంగా పెరిగే అవకాశాలు లేవు. ప్రజాసంబంధాలు పెంచుకోవడానికి, పూర్వపు పరిచయాలు పునరుద్ధరణ చేసుకోవడానికి ఎంతగానో శ్రమిస్తారు. తద్వారా జన సమీకరణ ద్వారా, బల సమీకరణ చేసి మిమ్మల్ని మీరు నిరూపించుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్నేహితులలో వచ్చే కొన్ని మార్పులు మీకు ఇబ్బందికరంగా మారుతాయి. బాధ్యతలని విస్మరించి మొండిగా వ్యవహరిస్తారు. సందర్భోచితంగా తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. ఇతరులకు సంబంధించిన స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి, ఆర్థికంగా ప్రయోజనం పొందుతారు. ఉత్తర-ప్రత్యుత్తరాలను నిర్లక్ష్యం చేస్తారు. ఇందువల్ల నష్టపోయే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. క్రమశిక్షణలేని వ్యక్తులకు, వ్యసనాలు కలిగిన వ్యక్తులకు కొన్ని పనులు అప్పగించి నష్టపోతారు. బాధ్యతలని సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన సామర్థ్యం ఎవరిలో ఉందో వాళ్ళని ప్రక్కనపెట్టి స్నేహానికి ప్రాముఖ్యతనిచ్చి తప్పిదాలు చేస్తారు. ఈ పద్ధతి మార్చుకోవడం చెప్పదగిన సూచన. అవివాహితులకు వివాహకాలం, పునర్వివాహాల ప్రయత్నాలు కూడా ఫలిస్తాయి. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీవిద్యార్థులు ప్రతినిత్యం సరస్వతీ తిలకం నుదుటన ధరించాలి. మొత్తం మీద ఈ సంవత్సరం కొన్ని గడ్డు సమస్యలు అధిగమిస్తారు. మీ శక్తిసామర్థ్యాలు బేరీజు వేసుకొని ఇతరులకు సహాయం చేస్తానని మాట ఇవ్వండి. లేకుంటే ఇవ్వవద్దు. మాటమీద నిలబడిన వ్యక్తిగా మీ గుడ్‌విల్ నిలబెట్టుకోవడానికి మరింత కృషి చేయమని చెప్పేవారిని, ఇతరుల లోపాలు చెప్పే వ్యక్తులను దూరంగా ఉంచండి. విదేశాలలో నివసించే వారికి ఉద్యోగపరంగా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. దారిద్ర్య ఉద్వాసనకు "నలుపువత్తులతో" దీపారాధన చేయండి. విదేశాలలో నివసించే వారికి స్థిరనివాసాలకు సంబంధించిన అనుమతులు మంజూరు అవుతాయి. సంవత్సర ద్వితీయార్ధంలో స్త్రీలతో లేక భాగస్వాములతో విభేదాలు గోచరిస్తున్నాయి, వీలైనంత వరకు సర్దుకుపోవడానికి ప్రయత్నించండి. ఇతరుల పేరుమీద మీరు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. పశువుల పెంపకం, డెయిరీ, ఔషధ సంబంధమైన కొన్ని వ్యాపారాలు, మద్యం వ్యాపారం ఈ సంవత్సరంలో ఈ రాశివారికి లాభాలు తెచ్చిపెడతాయి. లక్కీ డ్రాలు, ఫైనాన్స్ స్కీంలకు దూరంగా ఉండండి. మీ మిత్రవర్గాన్ని, బంధువర్గాన్ని కూడా అలాంటి విషయాలకు దూరంగా ఉంచండి. ఆదాయం ఉంటుంది, చేతిలో నిల్వ ధనం మాత్రం ఉండదు. వచ్చింది వచ్చిన విధంగానే ఖర్చు అవుతుంది. అయితే మంచి విషయాల కోసం ఖర్చుపెడతారు. పురోగతి కోసం ఖర్చు పెడతారు. మంచి పెట్టుబడుల కోసం ఖర్చు పెడతారు. సంతానంలో ఒకరిని విదేశాలకు పంపించడానికి గట్టి ప్రయత్నం చేసి సఫలీకృతులు అవుతారు. ముఖ్యమైన కార్యక్రమాల పురోభివృద్ధికి పెద్ద ఎత్తున రుణాలు చేస్తారు. బ్యాంకు రుణాలు కూడా లాభిస్తాయి. భాగస్వాములుగా చేరతాము అన్న వాళ్ళు మాట నిలబెట్టుకోరు. దాంతో భారం అంతా మీపైనే పడుతుంది. ధైర్యం చేసి కార్యక్రమాలను ఒంటరిగా ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నాలు చేసి అఖండ విజయం సాధిస్తారు. ఉద్యోగ అవకాశాలు వదులుకొని వ్యాపారం వైపే మొగ్గు చూపిస్తారు. తోడబుట్టిన వాళ్ళు, రక్తసంబంధీకులు కొంతమేరు సహాయపడతారు. పిల్లల భవిష్యత్తు

**ప్రపంచంలో అన్నింటికంటే అత్యంత కష్టమైన విషయం ఎదుట మనిషిని అర్థం చేసుకోవడమే.**

గురించి ఆందోళన కలుగుతుంది. వాళ్ళను ఓ దారిలో పెట్టే క్రమంలో చాలా కష్టపడతారు. అయితే సానుకూల ఫలితాలు ఉంటాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. స్టేషనరీ, ఎలక్ట్రానిక్ వస్తువులు, తోలు ఉత్పత్తులతో చేసే వ్యాపారాలు, హెర్బల్స్ వ్యాపారాలు లాభసాటిగా నడుస్తాయి. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాలు కూడా లాభసాటిగా నడుస్తాయి. పండ్లు, పూలతోటలకు సంబంధించిన వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. చలనచిత్రపరిశ్రమ సంబంధంగా ఓ అవకాశం వస్తుంది. కొన్ని కారణాల చేత అవకాశం వద్దని నిర్ణయించుకుంటారు. శుభకార్యాలకు సంబంధించిన వ్యవహారాలు అనుకోకుండా కలిసివస్తాయి. బరువుబాధ్యతలను దించుకుంటారు. అంతేగాక ఈ రాశిలో జన్మించినవారికి ఈ సంవత్సరం వివాహకాలము. సంవత్సర ద్వితీయార్ధంలో సొంత ఇంటి కల నెరవేరుతుంది. వాహనం మార్పు చేస్తారు. విలాసవంతమైన జీవితానికి దూరంగా వుంటారు. ఊహలు, అపోహలు వీడి నిజజీవితంలో వాస్తవాలు తెలుసుకోవడమే చెప్పదగిన సూచన. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు ఈ సంవత్సరం చాలా బాగుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. కాల్ లెటర్స్ ద్వారా ఉద్యోగాలు వస్తాయి. కానీ ఉద్యోగపరంగా తృప్తి ఉండదు. బంగారం, వెండి, జాతిరత్నాలు, రాళ్ళు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. లిటిగేషన్ వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి. దీంతో దీర్ఘకాలిక సమస్యలు కొన్నింటికి తెరపడుతుంది. పాత స్నేహాలు, కొత్త స్నేహాలు ఉపకరించే విధంగా ఉంటాయి. మీరు అభిమానించిన వ్యక్తులు ఇబ్బందులలో పడడం మానసిక బాధకు కారణం అవుతుంది. వారికి రహస్యంగా, పరోక్షంగా సహాయపడతారు. ఇతరులు తీసుకునే రుణాలకు మధ్యవర్తి సంతకం చేయవలసి వస్తుంది. గతంలో కొనుగోలు చేసిన పొలాలను అమ్మాలని మీపైన ఒత్తిడి పెరుగుతుంది. ఉన్న ఆస్తులను అమ్మకూడదని నిర్ణయించుకుంటారు. ఇతర భాషలలో ప్రావీణ్యం సంపాదించడానికి షార్ట్ టర్మ్ కోర్సులలో చేరతారు. విలువైన వస్తువులు లేదా ఆస్తులను వాయిదా పద్ధతులలో కొనుగోలు చేస్తారు. చోరభయం పొంచి ఉంది, జాగ్రత్త వహించండి. పిల్లల విషయమై అధిక జాగ్రత్తలు అవసరం అవుతాయి. జ్యేష్ఠ సంతానం విషయంలో కొన్ని స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇలాంటి పరిస్థితి వస్తుంది. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. ఎంతమంది సహాయం ఉన్నప్పటికీ మీ కష్టం మీకు తప్పదు.

**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ సింహరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సయత్సరం చాలా బాగుంది. విద్యాసంబంధమైన విషయాలు, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితి, వృత్తిఉద్యోగాలలో పురోగతి బాగుంటుంది. కళాసాహిత్య రంగంలోని వారికి మంచి గుర్తింపు, ప్రఖ్యాతి లభిస్తుంది. మీ వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవాలని గట్టి పట్టుదలతో ఉంటారు, మంచి ఫలితాలు సాధిస్తారు. ఎవరికీ లొంగి ఉండవలసిన అవసరం లేదని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడమే ముఖ్యమని భావిస్తారు. మిమ్మల్ని ఆకర్షించి గుప్పిట్లో పెట్టుకోవాలనుకునే వారికి నిరాశ తప్పదు. విలువైన స్థిరాస్థులు కొనుగోలు చేసే అవకాశం

ఉంది. సంతానపరమైన విషయంలో కొంత ఇబ్బంది వున్నా, ద్వితీయార్ధంలో సంతానం పరిస్థితి బాగుంటుంది. విద్యారంగంలో పిల్లలు మంచి విజయాలు సాధిస్తారు. తల్లివైపు బంధువులకు కొంతకాలం అండగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీ ఆత్మీయవర్గం విదేశాలలో స్థిరపడతారు. మీకు అన్నివిధాలా అందుబాటులో ఉంటారు. చేతివృత్తులు, అలంకార కేంద్రాలు, బ్యూటీపార్లర్లు, డిజైనింగ్, వస్త్ర వ్యాపారం మొదలైనవి సానుకూలమైనటువంటి ఫలితాలను ఇస్తాయి. ఫైనాన్స్ మరియు చిట్టీల వ్యాపారం పెడితే దివాళా తీస్తారు, జాగ్రత్త! క్రీడారంగంలో మంచి ప్రతిభాపాటవాలు చూపించినా కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేదాల వల్ల మీకు లభించవలసిన ఖ్యాతి, అవార్డులు, రివార్డులు లభించవు. ప్రతి రంగంలోనూ మీకు కులమే శాపమవుతుంది. చలనచిత్రరంగంలో, టీవీరంగంలో అవకాశాలు కలిసి వస్తాయి. పెళ్ళి చేసుకోమని వేధిస్తున్న ఒక వ్యక్తి విషయంలో కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కీలక సమయంలో మీ శక్తిసామర్థ్యాలు నిరూపించుకుంటారు. మీ శత్రువర్గానికి తగిన విధంగా గట్టి గుణపాఠం చెబుతారు. అవార్డులు, రివార్డులు, ప్రైజ్‌మనీ, మీ దగ్గరికి వెతుక్కుంటూ వస్తాయి. ఏ మాత్రం సామర్థ్యం లేని వారు కుల, మత, వర్గ వైఖరి వల్ల మంచి ప్రయోజనాలు సాధించడం మీ మానసిక వేధనకు కారణమవుతుంది. అవివాహితులైన స్త్రీలకి మంచి సంబంధం కుదురుతుంది. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది. మీరు చేసే వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో కష్టపడి వ్యాపారాన్ని ఒకదారిలోకి తీసుకువస్తారు. టీం స్పిరిట్‌తో మంచి ఫలితాలు సాధిస్తారు. టీం వర్క్ చాలా బాగుంటుంది. మీ వ్యక్తిగత భావాలను విమర్శించే వారిపట్ల శతృత్వం పెంచుకుంటారు. కోపాన్ని అదుపులో పెట్టుకోలేరు. సౌందర్య సాధక చిట్కాలు, యోగాభ్యాసాలు, మెడిటేషన్ మొదలైన అలవాట్ల వల్ల ఆరోగ్యం కాపాడుకుంటారు. ఉన్నంతలో అందంగా కనిపించాలని, శ్రమించాలని, మీరు భావిస్తారు. మిమ్మల్ని ఎదురుగుండా పొగిడి చాలా మంది మంచిపనులు సాధించుకోగలుగుతారు. ఆ పొగడ్తల వెనుక ఉన్న వాస్తవాలను మీరు గ్రహించలేరు. డబ్బులు ఖర్చు పెట్టే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తారు. సహేతుకమైన దానధర్మాలు చేస్తారు. పెళ్ళి ముందా ? చదువు ముందా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ విషయంలో పెద్దల మాట వినరు. చదువు పూర్తయ్యాకే పెళ్ళి చేసుకుందామని నిశ్చయించు కుంటారు. వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న వాళ్ళకి పెళ్ళిచూపులలో అందరికీ మీరు నచ్చుతారు. మీకు మాత్రం ఎవరూ నచ్చరు. ఇదొక అంతర్జాతీయ సమస్యగా మారుతుంది. ఇ.ఎన్.టి సమస్యలు బాధించే అవకాశం ఉంది. ఒళ్ళు బరువు తగ్గించుకుని నాజూకుగా కనిపిస్తారు. తల్లిదండ్రుల సలహాలు లేనిదే ఏ పనీ చేయరు. మీ శత్రువర్గం ఏ విషయంలోనూ మిమ్మల్ని అధిగమించలేక గర్విష్టి, అహంకారిగా నిందలు వేస్తారు. మానసిక ఉల్లాసం కలిగించే ప్రదేశాలను సందర్శిస్తారు. సుగంధ సిద్ధగంధాక్షింతలతో ప్రతి రోజు మీ ఇష్టదేవతలను పూజించండి, మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశాలు ఉన్నాయి. డ్రైవింగ్ – స్విమ్మింగ్ నేర్చుకుంటారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలేని అభిలాష కలుగుతుంది. ఐపిఎస్ పాసై పోలీస్ ఆఫీసర్ కావాలని కృషి చేస్తారు. మంచి ఫలితాలు ఉంటాయి. కీలకమైన పోటీలలో మీరు రాణించినా, మీ కీర్తిప్రతిష్ఠలు నాలుగు గోడల వరకే పరిమితమవుతాయి. కారణం మీరు జన్మించిన కులం. శక్తిసామర్థ్యాల కన్నా కుల, మత, వర్గ, ప్రాంతీయ విషయాలే ప్రధాన పాత్ర

వహిస్తాయని మీరు కొత్తగా తెలుసుకుంటారు. ఉద్యోగంలో ప్రమోషన్లు, బదిలీలు సంభవిస్తాయి. మీకంటూ ఒక నివాసం ఏర్పర్చుకుంటారు. వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. వృత్తిఉద్యోగ బాధ్యతల వల్ల న్యాయాన్ని, ధర్మాన్ని అనుసరించి ఇతరులకు మీరు ఇచ్చినటువంటి వాగ్ధానాన్ని నిలుపుకోలేరు. మీరు మాట కన్నా వృత్తిఉద్యోగాల పట్ల నిబద్ధతకే కట్టుబడి ఉంటారు. ఎంత అధికారం చేతుల్లో ఉన్నా సహాయం చేయటానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. కర్కశ, ధర్మ, శృంఖలా బద్ధములైన మీ చేతులకు స్వేచ్ఛ లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే సహాయం చేసే మీ చేతులు బంగారపు సంకెళ్ళతో బంధించబడిన విధంగా ఉంటాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మానసికంగా సంతోషంగా ఉంటారు. పెద్దవాళ్ళని ప్రేమగా చూస్తారు. సహోదరసహోదరీ వర్గాన్ని కూడా ఆదరిస్తారు. మీమీద ఉన్న బాధ్యతల్ని సక్రమంగా నిర్వహిస్తారు. మనకెందుకులే మనం తప్పించుకుపోదాం, డబ్బులెందుకు ఖర్చు పెట్టాలి ? సేవలు ఎందుకు చేయాలి ? నా తోడబుట్టిన వాళ్ళందరికి లేని బాధ్యత నాకు మాత్రం ఎందుకు ? ఈ విధంగా మీరు ఆలోచించరు. ఇటువంటి ఆలోచన మీ కలలోకి కూడా రాదు. ధర్మాన్ని వదిలేస్తే భగవంతుడు మనల్ని వదిలేస్తాడని మీ ప్రగాఢ నమ్మకం. ఇదే రకమైన బుద్ధి అందరికీ ఉంటే ఈ దేశం ఎంత బాగుండేదో కదా. ఏది ఏమైనా మీ అభివృద్ధిని మీ పరపతిని, మీ ఐశ్వర్యాన్ని, మీ గొప్పతనాన్ని సమాజంలో పెరిగిన మీ స్థాయిని చూసి సంతోషించే నిజమైన నా ఆత్మీయుడు శాశ్వతంగా దూరం కావటం మీ మనోవేధనకు కారణం అవుతుంది. ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో, అరటినార వత్తులతో, జిల్లేడు వత్తులతో దీపారాధన చేయటం వలన మంచి ఫలితాలు పొందుతారు. మీ ఇంట్లో కానీ, వ్యాపార ప్రదేశాలలో కానీ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. మీ ఇష్టదేవతలను ఆరావళి కుంకుమతో పూజించండి. మంచి ఫలితాలు వస్తాయి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు అంగారక పాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

## దైవికమ్

దుష్టశక్తుల పాలిట తిరుగులేని ధూపం. మీ పిల్లలకు సర్వదా రక్షాకవచం. గాలి, ధూళి, ఒళ్ళునొప్పులు, నరదృష్టి, పిల్లలు నిద్రలో ఉలిక్కిపడి లేచుట, ఎదుగుదల లేకపోవుట మొదలగు లక్షణాలు మంచివి కావు. ఈ రకమైన లక్షణాలు దుష్టశక్తుల వల్ల, కంటిచూపు వల్ల వస్తాయి. మంచి దృష్టి లేనివాళ్ళవల్ల, శత్రు దృష్టి వల్ల రకరకాల ఇబ్బందులు వస్తాయి. వీటన్నింటి నుండి మీ పిల్లల రక్షణకు "దైవికమ్" వాడండి. దీని ధూపం వల్ల మీ పిల్లలకు అన్ని రకాల దుష్టశక్తుల నుండి రక్షణ కలుగుతుంది.

గమనిక -: **స్వాతిహెర్బల్స్‌కు సంబంధించిన పూజా సామగ్రి లేబుల్‌పై 040-24758435 నెంబరు చూసి కొనండి. నకిలీవి కొని మోసపోవద్దు. స్వాతిహెర్బల్స్ లేబుల్ పరిశీలించి తీసుకోండి.**



# 2018-2019 లో కన్యారాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 2 | రాజ - 6 | అవ - 6 |

**ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త 1, 2, 3, 4 పాదములు, చిత్త 1, 2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యరాశికి చెందినవారు.**

# 2018-2019 సంవత్సర ఫలితములు

**కన్యారాశి :** ఈ రాశివారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. చతుర్థంలో శనిగ్రహ సంచారం, ద్వితీయ, తృతీయాలలో గురుగ్రహ సంచారం, పంచమంలో కేతుగ్రహ సంచారం, ఏకాదశంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటుంది. ఎక్కువగా సర్దుబాటు చేయాల్సి వస్తుంది. వ్యాపారపరంగా కృషి చేసి చిన్నచిన్న ఆర్డర్లు సంపాదించగలుగుతారు. ఎవరికైతే ప్రజలలో పేరుప్రఖ్యాతులు, టాలెంట్ ఉన్నాయో వాళ్ళను అనుసరించిపోతారు. చేసిన పొరపాట్లను సరిదిద్దుకునే యత్నాలు చేయరు. మితిమీరిన ఆత్మవిశ్వాసం, నష్టాలకు కారణం అవుతాయి. ప్రతి పనిలోనూ జాప్యం, సమయానికి పూర్తి చేయలేకపోవడం జరుగుతుంది. స్త్రీలతో సంబంధబాంధవ్యాలు బాగుంటాయి. వాళ్ళ వల్ల ప్రయోజనం పొందుతారు. వాటర్ ఫౌంటేషన్ బిజినెస్ బాగుంటుంది. మద్యం దుకాణాల వారికి, డాక్టర్లకు, విద్యాసంస్థలకు, ఆయుర్వేద వైద్యులకు, సంతాన సాఫల్య కేంద్రాలకు, చార్టెడ్ అకౌంటెంట్స్‌కు కాలం అనుకూలంగా ఉంది. వివాహాది శుభకార్యాల విషయంలో మీ అంచనాలు నెరవేరుతాయి. శుభకార్యాన్ని నిర్విఘ్నంగా పూర్తిచేయగలుగుతారు. మీ ఆధ్వర్యంలో నడిచే సామాజిక సేవాసంస్థలలో లోటుపాట్లు, పొరపాట్లు దొర్లుతాయి. విదేశాల నుండి అందవలసిన సహాయానికి ఆటంకం కలుగుతుంది. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. అభిమానించి నెత్తికెక్కించుకున్న వాళ్ళు పెత్తనం చలాయిస్తారు. ఆత్మస్థైర్యంతో చేయవలసిన పనులలో ఆత్మవిశ్వాసం లోపిస్తుంది. "కొంతమంది" డబ్బు ఉండి కూడా పిసినారితనం వదులుకోలేరు. పిల్లికి భిక్షం పెట్టరు. సంపాదనంతా కూడబెట్టి, సంపదను మేటవేసి ఎవరికి పెట్టాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ధనం, సంపాదన రక్తసంబంధీకులకు కూడా దక్కదు. డబ్బు విషయంలో అంత కఠినంగా వ్యవహరిస్తారు. ఇలాంటి వారికి మంచిమాటలు చెప్పి వాళ్ళలో మార్పు తీసుకువస్తారు. పద్ధతులలో, మనస్తత్వంలో మార్పు తెచ్చుకుంటే మంచివాళ్ళుగా మిగిలిపోతారు. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. సంతాన విద్యా విషయమై అధికంగా ఖర్చు

చేస్తారు, వాళ్ళ భవిష్యత్తుకు ఏ లోటూ రాకుండా చేస్తారు. ఎగుమతి-దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. కమీషన్ ఏజెంట్లకు అనుకూలమైన కాలం. ప్రజాసంబంధాలు, పలుకుబడి పెంచుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తారు. వివాదాలు, తగాదాలు, ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. స్త్రీలతో విభేదాలు అశాంతికి దారితీస్తాయి. ఇతరుల మధ్య ఐకమత్యం కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీరు చాలా ఓర్పు వహించవలసి వస్తుంది. మధ్యవర్తిత్వాలకు, రాజీయత్నాలకు ముఖ్యంగా మీకు సంబంధం లేని వాటికి దూరంగా వుండండి. మూర్ఖులు మారని మనసు గురించి ఆలోచన చేసి ప్రాకులాడి మీ సమయాన్ని వృథాచేసుకోవద్దు. మంచి స్థానంలో ఉన్నవాళ్ళు కూడా ప్రతిసారీ మీ అభివృద్ధిని చూసి ఏడుస్తూ ఉంటారు. అర్థంలేని ఇతరుల ఏడుపులు పట్టించుకోకండి. ఏకాగ్రతగా మీ పని మీరు చేసుకుపోండి. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి అయ్యాక వారి వివరములు తెలియజేయండి. పని పూర్తికాకుండా ఎవరికీ, మీ వ్యూహం చెప్పవద్దు, అందువల్ల నష్టం ఏర్పడుతుంది. సంవత్సర ప్రథమార్ధంలో సంతాన పురోగతి మీరు ఆశించినంత సంతృప్తి కలిగించదు (ఇది కొంతమందికే వర్తిస్తుంది). సంతానం కోసం అనేక రకాల ఆలోచనలు, అంతర్గత భావాలు కోపాన్ని అదుపు చేసుకుని మనస్సులో ఒక విధంగా, పైకి ఒక విధంగా ఉంటారు. మనస్సు విప్పి మాట్లాడడం వల్ల సమస్యలు వస్తాయని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు. ఇతరుల మధ్య ఐకమత్యం కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇందుకుగాను మీరు చాలా ఓర్పు వహించవలసి వస్తుంది. సువర్ణాభరణాల విషయంలో జాగ్రత్త వహించాలి, చోరభయం పొంచి వుంది. మీరు దూరంగా ఉండాలన్న వ్యక్తులతో మీ కుటుంబసభ్యులు సన్నిహితంగా మెలగడం పెనుసమస్యగా మారుతుంది. వాస్తవాలు మీ వాళ్ళకు తెలియవు, ఎంత చెప్పినా బోధపడవు. ఉద్యోగంలోనూ, వృత్తిఉద్యోగాలలోనూ ప్రమాదకరమైన వ్యవహారాలను విజయవంతంగా ఎదుర్కొంటారు. ఉద్యోగంలో మార్పు, పదోన్నతి, బదిలీ వంటివి సంభవిస్తాయి. కార్యాలయంలో మీ స్థాయి, మీ స్థానం పదిలంగా ఉంటాయి. మీరు పనిచేస్తున్న విధానం మీ పైఅధికారులకు నచ్చదు. నూతన వ్యాపారాలు, ఉద్యోగాలు మీ అంచనాలకు మించి బాగుంటాయి. ఉద్యోగ సమస్యలకు సంబంధించిన విషయాలలో, యూనియన్‌కు సంబంధించిన కార్యక్రమాలలో ఇంతవరకూ మీ అవసరం లేదన్నట్లుగా వ్యవహరించిన వర్గం విచక్షణలు ప్రాధాన్యత సంతరించుకుంటాయి. మీ అంతరంగిక వర్గంగా చెలామణి అవుతున్నవారు శత్రువర్గానికి సమాచారం చేరవేస్తారు, జాగ్రత్త వహించండి. విద్యాసంస్థలకు సంబంధించిన విషయాలు, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి. ఉన్నతవిద్యా కోర్సులు అభ్యసిస్తారు. స్కాలర్‌షిప్పులు లభిస్తాయి. మంచి ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ ప్రతిష్ఠ నిలబెడతారు. పెద్దల సంతోషానికి మీరే కారణం అవుతారు. కొన్ని ముఖ్యమైన బరువుబాధ్యతలను కుటుంబసభ్యులతో ఐకమత్యంగా నిర్వహిస్తారు. యోగా, మెడిటేషన్, ప్రకృతి వైద్యంపట్ల మక్కువ చూపిస్తారు. టీచింగ్ వృత్తిలో విద్యాసంస్థల నిర్వహణలోను మీకు మంచి పేరుప్రఖ్యాతులు, ధనం లభిస్తాయి. భూమి సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. మీ అంచనాలు సరితూగుతాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. ప్రకృతి, సుగంధ సంబంధిత, ఔషధ సంబంధిత మొక్కల పెంపకం మొదలైన ఆధునిక వ్యవసాయ విధానాలు చర్చలలో ప్రధానాంశం అవుతాయి. వ్యవసాయ, జల సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. సంవత్సరం మొత్తం మీద ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. విలువైన

ఆస్తులు కొనుగోలు చేస్తారు. ఎగుమతి-దిగుమతి వ్యాపారాలు, కొనుగోలు-అమ్మకాలకు సంబంధించిన అంశాలు, రాజీయత్నాలు, పంచాయితీలు, మధ్యవర్తిత్వాలు ఇవి మధ్యస్థంగా లాభిస్తాయి. సహోదరసహోదరీ వర్గానికి అండగా నిలబడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీరు అనుకున్నది సాధించడానికి ఏటికి ఎదురీదవలసి వస్తుంది. కొంతమేర అనుకూల ఫలితాలు సాధించగలుగుతారు. ఉపశమనం లభిస్తుంది. ఆత్మీయులు వక్రమార్గాన వెడుతుంటే అడ్డుకుని మంచి సలహాలు చెబుతారు. మీ సలహా విని వారు బాగుపడతారు. ఆ తర్వాత మీకు విరోధులు అవుతారు. ఎంతకీ మారని వ్యక్తులను మార్చడానికి ప్రయత్నించవద్దు. మీ మాటలు వారి చెవికి ఎక్కవు. వారి జీవన గమనంలో మార్పురాదు. మీ సొంత విషయాలలో, సున్నితమైన వ్యాపార సంబంధిత, ప్రజాసంబంధిత విషయాలలో మీ పరోక్షంలో ముఖ్యమైన నిర్ణయాలు మీతో సంప్రదించకుండా మీ వాళ్ళు ప్రకటిస్తారు. మీరు ఇచ్చిన స్వేచ్ఛ మీరు చూపిన ఆదరణ ఈ విధంగా దుర్వినియోగం అవుతుంది. ప్రింటింగ్, ప్రచార సంబంధ విషయాలు, లీజులు, సబ్ లీజులు అనుకూలిస్తాయి, లాభాలు వస్తాయి. వ్యతిరేక ప్రచారాన్ని పట్టించుకోకపోవడం వల్ల మీకు మేలు జరుగుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో ఆరోగ్యం వృద్ధి చెందుతుంది. విలువైన ఆస్తులు కొనుగోలు చేస్తారు. భాగస్వాములతో విసిగిపోయి వేరొకరి పేరు మీద వ్యాపారం ప్రారంభిస్తారు. న్యాయరంగంలోని వారు కఠినమైన సవాళ్ళు ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అయినవాళ్ళు, రక్తసంబంధీకులు, మీకు కావలసిన పెద్దలు, మీరు గౌరవించే పెద్దలు కీలక సమయంలో దూరంగా ఉంటారు. మీ సంపాదన పట్ల ఉన్న శ్రద్ధ మీ సమస్యల మీద వారికి ఉండదు. కఠినమైన ఈ నిజాన్ని జీర్ణించుకోండి. సన్నిహితులైన ఆత్మీయులతో కూడా విభేదాలు వస్తాయి. దూరప్రాంతాలలో ఉన్న మిత్రుల సహాయంతో వ్యాపారాలు ప్రారంభిస్తారు, అనుకూల ఫలితాలు సాధిస్తారు. మీ తెలివితేటలతో వందరూపాయలు, వెయ్యి రూపాయలు చేసి బాగుపడి, ఇతరులు కూడా బాగుపడేలా చేస్తారు. నిద్రాహారాలు లెక్కచేయకుండా శ్రమిస్తారు. తాత్కాలిక ఉద్యోగాలు చేస్తున్న వారికి ఉద్యోగంలో పర్మినెంట్ అవుతుంది. ఇక వివాహం కాదు, నాకు వివాహయోగం లేదు అని నిర్ధారించుకున్న వారికి ఈ సంవత్సరం ద్వితీయార్ధంలో వివాహం అవుతుంది. నిత్యం "సర్వరక్షాచూర్ణముతో" స్నానం చేయండి. స్త్రీలతో నిష్కారణమైన విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది. మీకు ఏమాత్రం సంబంధం లేకపోయినా ఒక స్త్రీ మీరు మోసం చేశారన్న నిష్కారణమైన ఆరోపణలు మీపై చేస్తుంది. తప్పు చేయనంతవరకు ఎవ్వరికీ భయపడకూడదని నిర్ణయించుకుంటారు. దానికి తగ్గట్టుగానే మీ ప్రవర్తన ఉంటుంది, ధీటుగా సమాధానం చెబుతారు. విద్యార్థినీవిద్యార్థులు నిత్యం "సరస్వతి తిలకం" ధరించాలి. కొన్ని చిక్కు సమస్యల నుండి బయటపడతారు. చాలాకాలంగా వేధిస్తున్న సమస్యలకు, వ్యక్తులకు దూరం అవుతారు. రుణాలు తీరుస్తారు, కొత్త రుణాలు చేస్తారు. వృత్తిపరంగా నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. వృత్తిని వదులుకోలేక వీళ్ళ పోరు భరించలేక ఇబ్బందికరమైన వాతావరణం ఎదుర్కొనవలసి వస్తుంది. విద్యాసంబంధమైన విషయాలు, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలు, విదేశీయాన, ఉద్యోగ, విద్యావిషయాలు ఫలిస్తాయి. స్త్రీ సంతానం అండగా నిలుస్తారు, మీమీద ఎలాంటి విమర్శలు రాకుండా వాళ్ళు అడ్డుకుంటారు. నరదృష్టి అధికంగా ఉంది. నిత్యం నాగసింధూరంలో నీళ్ళు కలిపి నుదుటన ధరించండి. మొండికి పడ్డ ఓ అధికారి

మీ మీద నిష్కారణ ద్వేషం వహించి ఎంతమంది ప్రముఖులు చెప్పినా మీకు అనుకూలంగా నిర్ణయం తీసుకోదు. ప్రతి విషయంలోనూ మీ పాలిట సైంధవుడిలా అడ్డుపడుతున్న ఆ అధికారికి స్థానచలనం సంభవిస్తుంది. ఇది మీకు ఎంతో ఊరట కలిగించే అంశంగా మారుతుంది. జీవిత స్థిరత్వం ఏర్పడుతుంది. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి కూడా శక్తిసామర్థ్యాలకు తగిన మంచి ఉద్యోగం లభిస్తుంది. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. విదేశాలలో ఉద్యోగాలు చేయడానికి అవకాశాలు లభిస్తాయి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. విలువైన భూమిని కొనుగోలు చేస్తారు. కమర్షియల్ ఏరియాలో ఒక అపార్ట్‌మెంట్ కూడా కొనుగోలు చేస్తారు. మీ కొనుగోళ్ళు అన్నీ గోప్యంగా ఉంటాయి. ఆర్థికసంస్థలను నడిపేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రతి విషయంలో అచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. శత్రువర్గంలో ఉన్న వ్యక్తులు మిమ్మల్ని ఆశ్రయిస్తారు. ఇది మిమ్మల్ని ఆశ్చర్యం కలిగించే అంశంగా మారుతుంది, వారిని ఆదరిస్తారు. చర్చలు, ఇష్టాగోష్టులు, విందువినోదాలు, సమావేశాలు మొదలైన వాటితో క్షణం తీరిక లేకుండా గడుపుతారు. మీరు చేసే ప్రతి పనిలో ఆర్థికప్రయోజనాలు చూసుకుంటారు. వ్యాపారలావాదేవీలలో నిర్మొహమాటంగా వ్యవహరించడం ఉత్తమం. విమర్శలు ఎదురైనా మీ పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం లేదు. చాలా కాలంగా పరిష్కారం కానీ ఓ ఆర్థికసమస్య ఈ సంవత్సరం ద్వితీయార్ధంలో సానుకూలపడుతుంది. ధైర్యంతో మీరు తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. వ్యాపారసంబంధమైన నూతన ఒప్పందాలలో కొన్ని మార్పులకు మీరు అంగీకరించని కారణంగా అగ్రిమెంట్స్ వాయిదా పడతాయి. ప్రత్యర్థి వర్గంలోని గ్రూప్ రాజకీయాలను మీకు అనుకూలంగా మలుచుకుంటారు. ఇలాంటి విషయాలు కుటుంబసభ్యుల సహాయసహకారాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయి. నిష్కారణంగా ముఖ్యమైన వ్యక్తులను, ఆత్మీయులను, సన్నిహితులను అనుమానించి మానసికంగా దూరం చేసుకోకండి. మీ వల్ల శుభకార్యాలు వాయిదాపడ్డాయి అనే నిందలు రాకుండా జాగ్రత్త వహించండి. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. విదేశీయాన సంబంధమైన ప్రయత్నాలు, గ్రీన్‌కార్డ్ యత్నాలు ఫలిస్తాయి. ఐ.ఐ.టి వంటి సాంకేతికవిద్యలకు ఎంపిక అవుతారు. మంచి యూనివర్సిటీలలో సీటు లభిస్తుంది. సివిల్ సర్వీసులకు ఎంపిక అవుతారు. మీ కష్టం వృథా పోదు, మీ కష్టానికి తగిన గుర్తింపు వస్తుంది. భగవంతుడి అనుగ్రహం ఉంది. తల్లిదండ్రులకు, పెద్దలకు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. వాళ్ళకి చెప్పనిదే ఏ పనీ చేయరు. అరిష్ట ఉద్వాసకు “నల్లవత్తులతో” దీపారాధన చేయండి. ప్రభుత్వపరమైన కాంట్రాక్టులు, లీజులను తక్కువ ధరకే దక్కించుకుంటారు. వ్యాపార విస్తరణ చేయడానికి నూతన భాగస్వాములను కలుపుకుంటారు. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు

ఎదురవుతాయి. బ్యాంకులావాదేవీలు చికాకుపరుస్తాయి. ముఖ్యమైన విషయాలలో భాగస్వాములతో లేక కుటుంబసభ్యులతో అభిప్రాయభేదాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగస్తులు మధ్యవర్తిత్వం ద్వారా లబ్ధి పొందుతారు. కార్యాలయంలో సమస్యలు సమసిపోతాయి. చాలా విషయాలలో గతంలో కంటే సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. విడిపోవాలని నిర్ణయించుకున్న వారితో విడిపోతారు. ఉన్నవాళ్ళతోనే సుఖంగా ఉండగలుగుతారు. జ్యేష్ఠ కుమారుడిని మీరు అతి గారాబం చేయడం వల్ల ఇంట్లోనే విమర్శలు వస్తాయి. ఎవ్వరు ఎన్ని మాట్లాడుకున్నా పెద్దకొడుకు పట్ల మీ ప్రేమాస్పద వైఖరి మారదు. ఈ విషయంలో మీ తల్లిదండ్రులు కూడా మిమ్మల్ని సమర్థిస్తారు. సంవత్సర ద్వితీయార్ధంలో ట్యాక్సులు వసూలు చేసే అధికారుల ద్వారా మీ ప్రత్యర్థులు వ్యూహ, ప్రతివ్యూహాలు చేసి కొంతమేరకు నష్టాన్ని కలిగిస్తారు. రాజకీయ పరపతిని ఉపయోగించి చాలా వరకు నష్టాన్ని నివారించుకోగలుగుతారు. ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. ఫిక్స్డ్ డిపాజిట్‌ల గురించి కుటుంబంలో అంతర్గత రాజకీయాలు బయటపడతాయి. బంధువర్గం వారి స్వప్రయోజనాల కోసం మిమ్మల్ని ఉపయోగించుకొంటారు. వారికి మీరు సహాయ నిరాకరణ చేస్తే, మీ ఇంట్లోని వారి ద్వారా మీపై ఒత్తిడి పెంచుతారు. ఎంతమంది పక్కన ఉన్నా, ఎన్ని విధాలుగా కలిసి వచ్చినా ఒంటరిగా ఉన్నామన్న భావన మీ మనస్సులో ప్రబలంగా నాటుకుంటుంది. వ్యక్తులకు, వ్యక్తులకు మధ్య ఉన్నవి కేవలం వాణిజ్య సంబంధాలే తప్ప మరొకటి లేదు అన్న భావన మిమ్మల్ని వైరాగ్యం వైపు నడిపిస్తుంది. ప్రచార సంబంధిత విషయాలు, లీజులు, సబ్‌లీజులు మీకు అనుకూలంగా ఉంటాయి. మీ ప్రయోజనాలు స్థిరంగా కాపాడుకోగలుగుతారు. డాక్యుమెంట్లు, విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్త వహించాలి. ధాన్యం వ్యాపారులకు, అలంకార సామాగ్రి వ్యాపారాలు, స్టేషనరీ వ్యాపారాలు, తోలు ఉత్పత్తులతో చేసే వ్యాపారాలు తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు, ఆహార సంబంధమైన వ్యాపారాలు కలిసి వస్తాయి, లాభసాటిగా ఉంటాయి. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. జీవితభాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించడం మంచిది. సమస్యలను పొడిగించకుండా వెనువెంటనే నిర్ణయాలు తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాలలో లాభపడతారు, కొన్ని సందర్భాలలో నష్టపోతారు. ఏది ఏమైనా ఆచితూచి వ్యవహరించడం, నిపుణుల సలహాలు తీసుకోవడం చెప్పదగిన సూచన. ఒక నెలరోజుల పాటు కారణం లేని, నిష్కారణమైన అసంతృప్తి నెలకొని ఉంటుంది. నిద్రలేమి, పీడకలల వల్ల, అజీర్తి వల్ల, ఎలర్జీ వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో మానసికమైన ఒత్తిడి, కండరాల నొప్పులు, తరుచూ విసుగు కలిగించే అనారోగ్యం ఏర్పడవచ్చు, జాగ్రత్త వహించండి. డాక్యుమెంట్లు, లిఖితపూర్వక వ్యవహారాలయందు అప్రమత్తంగా ఉండాలి. కొనుగోలులో మోసపోయే అవకాశం ఉంది, అప్రమత్తతో మెలగండి. పదేపదే స్నేహితులకు సహాయసహకారాలు అందించడం చిరాగ్గా మారుతుంది. మీ రక్తసంబంధీకులకు, ఇతరులకు మీరు చేసే సహాయం ఎలా ఉన్నా గృహంలో మాత్రం అశాంతి పెరుగుతుంది. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. సంతానం లేని వారికి

సంతానం కలుగుతుంది. కుటుంబ వ్యవహారాలకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. జీవితభాగస్వామి సలహాలు, సూచనలు పాటిస్తారు. ఊహించని అతిథుల రాక మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. అన్ని విషయాలలోనూ గోప్యంగా వ్యవహరిస్తారు, ఉపయుక్తం లేని విషయాలను పట్టించుకోరు. మొత్తం మీద ఈ సంవత్సరం గడిచిన రెండు సంవత్సరాల కంటే అనుకూలంగా ఉంటుంది.


**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ కన్యారాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. మంచి సంబంధం కుదురుతుంది. మీ మనస్సుకు నచ్చిన వివాహం చేసుకోగలుగుతారు. సమాజంలో మీ స్థాయిని, స్థానాన్ని పెంచుకోవడానికి దివారాత్రాలు విశేషంగా కృషి చేస్తారు. చాలా మంది అసూయపరులు మీరు అభివృద్ధి చెందకూడదని వాళ్ళ చేతుల్లో ఉన్న రాళ్ళు వాళ్ళు వేస్తారు. స్త్రీకి స్త్రీయే శత్రువు అనే నానుడి మీ విషయంలో నిజమవుతుంది. అన్నింటిలోనూ మెరిట్ మార్కులు సంపాదిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగానికి ఎంపికవుతారు. కుటుంబానికి అండగా ఉండటానికి భగవంతుడు ఈ అవకాశం కల్పించాడని మీరు భావిస్తారు. ఎక్కడ ఎవరి విషయంలోనూ జోక్యం చేసుకోరు. స్వంతవాళ్ళను ఇతరులు అవమానిస్తే వాళ్ళకు తగిన విధంగా బుద్ధి చెబుతారు. సంతానపురోగతి బాగుంటుంది. విద్యారంగంలో చక్కగా రాణిస్తారు. వాళ్ళను చదివించడానికి అవసరమైన ధనం మీ వద్ద లేకపోవడం వల్ల ఇతరుల సహాయం మీద ఆధారపడటం, అప్పులు చేయాల్సిన పరిస్థితి రావడం సంభవిస్తుంది. పేదరికం వల్ల మనం చదువుకోలేని చదువులు కనీసం పిల్లలైనా చదువుకోవాలని ఆశిస్తారు. ఆ దిశగా ఎంతగానో కష్టపడతారు. భగవంతుడి మీద భారం వేస్తారు. దొంగస్వామీజీలను, దొంగబాబాలను, దొంగగురువులను నమ్మి మోసపోతారు. పిల్లల ప్రవర్తన, క్రమశిక్షణ, అలవాట్లు, స్నేహితులు మొదలైన విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. దేశకాలమాన పరిస్థితులను బట్టి మీ ప్రత్యక్ష పర్యవేక్షణ చాలా అవసరం. మెరిట్ మార్కులు సాధించినా, ఇతరాత్ర రంగాలలో మీకు మెరిట్ సర్టిఫికెట్లు ఉన్నా ఏ విద్యాసంస్థలోనూ ఫీజులో కన్సెషన్ లభించదు. డబ్బులు లేని వారికి చదువులెందుకు ? మీరు బయటకు పొండి, పనిపాట చేసుకుని బ్రతకండి. ఇలాంటి మాటలే వినబడతాయి. విద్యా దానం గొప్పదని విన్నాం, దాన్నెప్పుడూ చూడలేదు. ఈ రోజు విద్యా వ్యాపారాన్ని చూస్తున్నాము. ధర్మదేవత ఒంటి కాలు మీద నడవటం స్పష్టంగా కనబడుతుంది. క్రీడారంగంలో, కీలకమైన పోటీలలో మెడల్స్ సాధించినా ఆధరణ ఉండదు. దీనికి కూడా కుల, మత, వర్గ, ప్రాంతీయ విషయాలే శక్తిసామర్థ్యాలను శాసిస్తాయి, అదృష్ట, దురదృష్టాలను నిర్ణయిస్తాయి. కష్టపడి జీవితాన్ని నిర్మించుకుంటారు. ధనాన్ని సంపాదిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అధికారం కలిగిన స్థానంలో ఉంటారు. అఖండమైన పేరుప్రఖ్యాతులు కలిగి ఉంటారు. మీ మాటకు ఎదురులేని పరిస్థితి, మీ నిర్ణయానికి తిరుగులేని పరిస్థితి ఏర్పడుతుంది. కానీ భగవంతుడు అన్నీ ఇవ్వడు కదా. కష్టాలలో నాతో పాలుపంచుకున్న నా ఆత్మీయుడు, రక్తబంధువు తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోవటం తీవ్రమైన మానసిక వేధనకు కారణమవుతుంది. వ్యాపారప్రదేశాలలో, ఇంట్లో వారానికి రెండుసార్లు దైవికం అనే పొడితో ధూపం వేయటం వలన దుష్టశక్తులు నశిస్తాయి. ప్రతిరోజు నాగసింధూరం నుదుటన ధరించండి, నరదిష్టి తగలకుండా ఉంటుంది. అష్టమూలికా తైలంతో అరటినార వత్తులతో దీపారాధన చేయటం వలన మంచి ఫలితాలు

లభించే అవకాశం ఉంది. మీ పేరు మీద జరిగే వ్యాపారవ్యవహారాలు సక్రమంగా నడుస్తాయి. వ్యాపారంలో లాభాల కన్నా గుడ్‌విల్‌కు, నాణ్యతకు, క్వాలిటీకి ప్రాధాన్యతను ఇస్తారు. ఉద్యోగులను క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో నడిపిస్తారు. అందరిని కన్నబిడ్డల్లాగా చూసుకుంటారు. ఎవరైనా తప్పు చేస్తే మీరు క్షమించడం అనే ప్రశ్నే ఉండదు. చాలా కఠినంగా ప్రవర్తిస్తారు. విదేశాలు వెళ్ళాలన్న కోరిక నెరవేరుతుంది. ఈ రాశిలో జన్మించిన వారికి విదేశాలలో ఉద్యోగం లభిస్తుంది, గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. కీళ్ళకు సంబంధించిన ఆరోగ్య విషయంలోనూ, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన విషయాలలోనూ, జుట్టు కాపాడుకునే విషయంలోనూ జాగ్రత్తలు వహించాలి. "సైట్" పెరిగే అవకాశం ఉంది. సివిల్ సర్వీస్‌లకుగాని, గ్రూప్-1 సర్వీస్‌లకు గాని, మెడికల్ సీటుకుగాని, ఐఐటి సీటుకిగాని ఎంపికయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏదో ఒక ఉద్యోగం మీరు సాధించగలుగుతారు. కాకతాళీయంగా మీ జీవితంలోకి ఒక వ్యక్తి ప్రవేశించడం జరుగుతుంది. అతనితో జీవితాన్ని పంచుకోవాలని భావిస్తారు. ఆ వ్యక్తితో కొంతకాలం కలిసి నడుస్తారు. అతనికోసం ఈ ప్రపంచాన్నైనా ఎదురించాలని భావిస్తారు. అతనికి డబ్బు లేకపోయినా, నా డబ్బు ఉంది కదా, అతనికి చదువు లేకపోయినా కొండంత సంస్కారం ఉంది కదా, అన్నింటికి మించి నన్ను ప్రేమించే విశాల హృదయం ఉంది కదా, ఇంతకంటే అర్హతలు ఏమి కావాలి ? చదువు, ఉద్యోగం లేని వాళ్ళు మంచి వాళ్ళు కాదా ? వాళ్ళకు పెళ్ళిళ్ళు అక్కర్లేదా ? వాళ్ళు ప్రేమించడానికి అనర్హులా? ఈ రకమైన విప్లవాత్మకమైన పద్ధతిలో మీరు కొంతకాలం నడుస్తారు. మీ పూర్వజన్మ పుణ్యఫలం వల్ల భగవంతుడు కరుణించి మీకు మేలు చేస్తాడు. మీరు జీవితంలోకి ఆహ్వానించాలనుకున్న వ్యక్తికి ఇది వరకే రెండు పెళ్ళిళ్ళు అయ్యాయన్న విషయం మీరు తెలుసుకోగలుగుతారు, దృఢపరుచుకుంటారు. పాతాళంలోకి పడిపోయినట్లుగా అనిపిస్తుంది. మనస్సు నివ్వెరపోతుంది. నవనాడులూ కృంగిపోతాయి. మీ మనస్సు, మీ కళ్ళు రెండూ మోసం చేశాయని గ్రహిస్తారు. నేను చాలా తెలివిగల దానిని అనే అహంభావం ఉన్న మీకు, మీరెంత తెలివితక్కువ వాళ్ళో సాక్షిభూతంగా రుజువవుతుంది (ఇది కొంతమంది విషయంలో మాత్రమే జరుగుతుంది. అందరికీ కాదు). పెళ్ళికి సంబంధించి తల్లిదండ్రుల మాటలు వినాలని నిర్ణయించుకుంటారు. యోగ, మెడిటేషన్ వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు చాలా అవసరం. విహారయాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శన మానసిక సంతోషానికి కారణమవుతాయి. సహోదరసహోదరీ వర్గాన్ని తప్పులు చేసినా వాళ్ళని వెనకేసుకు వస్తారు. సంతాన విషయంలో ఏమి దిగులు లేదు. గర్భస్థశిశు రక్షణ చాలా ముఖ్యమని గ్రహించండి. పునర్వివాహ సంబంధమైన ప్రయత్నాలు చేస్తున్నవారికి సంవత్సర ద్వితీయార్ధంలో సానుకూలమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణముతో స్నానమాచరించండి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీ దేవి పూజ చేయండి. అన్నివిధాలుగా మంచి జరుగుతుంది. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు భృగుపాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**



# 2018-2019 లో తులారాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 5 | రాజ - 2 | అవ - 2 |

**చిత్త 3, 4 పాదములు, స్వాతి 1, 2, 3, 4 పాదములు, విశాఖ 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు తులారాశికి చెందినవారు.**

## 2018-2019 సంవత్సర ఫలితములు

**తులారాశి :** తులారాశివారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. తృతీయంలో శనిగ్రహ సంచారం, లగ్న, ద్వితీయాలలో గురుగ్రహ సంచారం, చతుర్థంలో కేతుగ్రహ సంచారం, దశమంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. వృత్తిఉద్యోగాలపరంగా ఒడిదుడుకులు ఎదురవుతాయి. ప్రతి విషయాన్ని ఎంతో జాగ్రత్తగా, ఔధ్యతాయుతంగా చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎన్నిరకాల ఆటంకాలు వచ్చినా శుభకార్యాలు మాత్రం పూర్తవుతాయి. సామాజిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, యూనియన్‌కి సంబంధించిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. విదేశీయాన సంబంధమైన విషయాలు రెండవ ప్రయత్నంలో సఫలీకృతమవుతాయి. విదేశాలలో ఉన్నవారికి కాస్త ఊరట కలిగించే ఉద్యోగం లభిస్తుంది. చదువులో మీ ఊహలకు, అంచనాలకు తగినంత ఫలితం రాదు. మొత్తం మీద మంచి స్థానంలో అయితే నిలబడతారు. విదేశాలలో ఉన్న మీ మిత్రులు, బంధువర్గం పెట్టిన పెట్టుబడికి తగిన లాభాలుచూపిస్తారు. కీళ్ళ నొప్పులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఎలర్జీ సమస్యలు బాధిస్తాయి. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించాలి. చిన్నచిన్న తరహా వ్యాపారం చేసుకునే వారికి కాలం అనుకూలంగా ఉంది. ఇతరుల పేరు మీద మీరు చేసే వ్యాపారాలు బాగుంటాయి. కొద్దిపాటి వైఫల్యాలు ఏర్పడినా దానిని భూతద్దంలో చూపించేవాళ్ళు అధికం అవుతారు. ప్రమోషన్ పరీక్షలలో విజయం సాధిస్తారు. అందివచ్చిన అవకాశాలు చేజార్చుకోకుండా ఉపయోగించు కోగలిగితే మంచి ఫలితాలు సాధిస్తారు. ప్రమోషన్ లభిస్తుంది. లభించిన ప్రమోషన్ ద్వారా మీ సహచరులకు కూడా మీరు న్యాయం చేస్తారు. టీం వర్క్ అంటే మీరు, మీరు అంటే టీం వర్క్ అన్న విధంగా కార్యాలయంలో ప్రతి పనికి మిమ్మల్ని బాధ్యుల్ని చేస్తారు. వ్యక్తిగత సామర్థ్యం వలన ఇటువంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. కష్టపడినందుకు ప్రతిఫలం దక్కుతుంది. ఆదాయానికి మించిన ఖర్చులు తప్పవు. మిమ్మల్ని మీరు ప్రశాంతంగా ఉంచుకోవడానికిగాను సాధ్యమైనంత వరకు వివాదాలకు దూరంగా ఉంటారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి

రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాల వల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. కుటుంబంలోని పెద్దల ఆరోగ్య విషయమై అధిక శ్రద్ధ అవసరం అవుతుంది. వ్రాత పూర్వకంగా ఒప్పందాలు జరగవలసిన చోట మౌకిక ఒప్పందాలతో సరిపెట్టుకోవాల్సి ఉంటుంది. నిత్యం నాగసింధూరంలో కొన్ని నీళ్ళు కలిపి నుదుటన ధరించడం వల్ల నరదిష్టి తగలకుండా ఉంటుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. కుటుంబ వ్యక్తిగత అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. మొత్తం మీద ఈ విషయం సానుకూల పడుతుంది. సమస్త దుష్టశక్తుల నివారణకు, నాగభయం, అర్థంకాని రోగాలు, నరదృష్టి, నరఘోష పోవడానికి, గండాలు పోవడానికి నాగబంధాన్ని ఉపయోగించండి. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. నేల విడిచి సాము చేయరు. చాలా సందర్భాలలో ఉన్నదానితో తృప్తి పడతారు. సంతానం యోగక్షేమాలపైన అధిక శ్రద్ధను కనబరుస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే పరోక్ష లాభం అని గుర్తిస్తారు. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూలపడతాయి. నిపుణుల సలహాలను అమలు చేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామమాత్రం అవుతుంది. మీది ప్రధాన పాత్ర అవుతుంది. రాయితీలు పొందడానికిగాను కావలసిన ప్రాథమిక వనరులను సమకూర్చు కుంటారు. ముఖ్యమైన వ్యక్తులతోటి పరిచయాలు ఉన్నా అంతగా ఉపయోగపడవు. మౌనాన్ని, సహనాన్ని అధికంగా కనబరుస్తారు. ఆత్మసాక్షికి విలువనిచ్చి కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాజకీయనాయకుల ద్వారా మీ అధికార స్వేచ్ఛకు ఇబ్బందులు కలుగుతాయి. మీ విధి నిర్వహణలో ఆటంకాలు ఏర్పడతాయి. ఉన్నతస్థానంలో ఉన్నాం అన్న సంతృప్తి మిగలదు. జీవితభాగస్వామితో భేదాభిప్రాయాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. జ్యేష్ఠ సంతాన విషయమై జాగ్రత్తలు అవసరం అవుతాయి. సోదరసహోదరీ వర్గంతో భేదాభిప్రాయాలు వస్తాయి. ప్రతికూలమైన కాలానికి ఎదురీది అనుకూల ఫలితాలు సాధించడానికి ఎంతగానో శ్రమిస్తారు. దైవానుగ్రహం లేనట్లుగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. మిత్రుల సహాయసహకారాల వల్ల మానసిక ప్రశాంతతను కొంతమేర పొందగలుగుతారు. సహాయం చేస్తామని మీకు మాట ఇచ్చిన వారు సకాలంలో అందుబాటులో లేని కారణంగా తాత్కాలికంగా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది, కుటుంబ వ్యవహారాలు మీ కనుసన్నల్లో సాగుతాయి, ప్రయాణాలు, బంధుమిత్రుల రాకపోకలు అధిక ధనవ్యయానికి, ఆనందోత్సాహలకు కారణం అవుతాయి. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి ప్రభుత్వ నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంక్ లావాదేవీలు చికాకుపరుస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగినప్పటికీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి. దీర్ఘాలోచనలు చోటు చేసుకుంటాయి. ఏకాంతపు ఆలోచనలు కూడా తప్పవు. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోతాయి (తలస్నానం చేయరాదు). మీ పరపతి మీకు తెలియకుండా దుర్వినియోగం అవుతుంది. డాక్యుమెంట్స్‌లో ఉన్న లోపాలు గుర్తించి నష్టపోకుండా జాగ్రత్తపడతారు. అయితే మీ సలహాల వల్ల ఇతరులు కొన్ని విషయాలలో నష్టపోయే అవకాశం ఉంది. అందుకు సంబంధించిన నైతిక బాధ్యతను మీరు స్వీకరిస్తారు. సంవత్సర ద్వితీయార్ధంలో కోర్టుకేసులకు సంబంధించిన ఇబ్బందులు ఎదురవుతాయి. మీ

సన్నిహిత వర్గం, అనుచర బంధువర్గం చేసిన తెలివితక్కువ పనులకు ఇలాంటి ఇబ్బందులు వస్తాయి. రాజకీయరంగంలో మీకు ముఖ్యమైన వారు మీ ద్వారా సహాయం పొందిన వారు కీలక సమయంలో తప్పుకుంటారు, అండగా ఉండరు. ఇది దీర్ఘకాలిక విరోధాలకు దారితీస్తుంది. క్రమశిక్షణతో కూడిన కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులపై అతిగా ఆధారపడకూడదని నిర్ణయం తీసుకుంటారు. మొత్తం మీద ఈ సంవత్సరం ఆటుపోట్లను తట్టుకుని ఆర్థికంగా నష్టపోకుండా నిలబడతారు. పనులు పూర్తి అయ్యేవరకు, ఒక కొలిక్కి వచ్చేవరకు మీ మనసులో మాట బయటపెట్టవద్దు. నిత్యం "అష్టమూలికా గుగ్గిలంతో" గృహంలోనూ, వ్యాపారప్రదేశంలోనూ ధూపం వేయండి. ఆత్మీయులు, స్నేహవర్గం, బంధువర్గం దగ్గరవుతారు. అయితే వాళ్ళ చిరునవ్వుల వెనుక దాగిన విషమనస్తత్వాన్ని గ్రహించలేరు. సమాజం పోకడ ఎలా ఉన్నా ఎవరినో ఒకరిని నమ్మక తప్పదు కదా అని సరిపెట్టుకుంటారు. ఉద్యోగపరంగా స్థానచలనం సంభవిస్తుంది. మీ సహోద్యోగులు అడ్డదారిలో ప్రయోజనాలు, సౌకర్యాలు పొందుతారు. ఇది మీ మనోవేదనకు కారణం అవుతుంది. ఇన్సూరెన్స్ విషయంలో అశ్రద్ధ ఎంతమాత్రం పనికిరాదు. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. పేర్లు, అడ్రస్‌ల లోపాల వల్ల, ఫోన్ నెంబర్ పొరపాటు వల్ల మీకు అందవలసిన ముఖ్య సమాచారం ఆలస్యం అవుతుంది. కొంతమంది సన్నిహితులతో కలిసి వ్యాపార వ్యవహారాలు ప్రారంభిస్తారు. మొదట్లో లాభాలు బాగుంటాయి. లాభాలలో మీకు వాటా ఇవ్వాల్సి వస్తుందని స్నేహితులు నమ్మకద్రోహం చేస్తారు. లిటిగేషన్‌లో ఉన్న భూమి అని తెలియక కొని అవస్థపడతారు. మీ బాటలోనే నడిచి కొంతమంది నష్టపోతారు. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. రాజకీయ పదవి లభిస్తుంది. సంతాన పురోగతి కోసం అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. సంతాన సంబంధమైన విషయాలు పురోగతిలో ఉన్నప్పటికీ మధ్యమధ్యలో వాళ్ళకి హితబోధ చేయాల్సి ఉంటుంది. కొంతకాలం ఏకాంత జీవితం గడపాల్సి వస్తుంది. ఆరోగ్యపరమైన విషయాలలో జాగ్రత్త వహించాలి. ఇ.ఎన్.టి, ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. స్త్రీల సహాయసహకారాలు లభిస్తాయి. ఎంతమంది అండగా ఉన్నా మీ కష్టం మీకు తప్పదు. ఇతరులు సొంత ప్రయోజనాల కోసం అడ్డదారులు త్రొక్కుతున్నారని ప్రచారం చేస్తారు. అపనిందలు వేస్తారు. వీటిని లెక్కచేయకుండా మీ పని మీరు చేసుకుపోతారు. మీ మనస్తత్వం, పనితీరు చాలామందికి ఆశ్చర్యం, భయం కలిగిస్తాయి. మనస్సు సున్నితంగా ఉంటే సమస్యల బరువు మోయలేమని గ్రహిస్తారు. కుటుంబరాజకీయాలు ఒకరు అంటే ఒకరికి గిట్టని స్థితి మీకు చికాకు కలిగిస్తాయి. సొంతవాళ్ళతో సంబంధాలు తెంచుకోలేని స్థితి, అలాగని వాళ్ళను సమర్థించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. రహస్య ప్రయాణాలు, రహస్య చర్చలు ఫలిస్తాయి, లాభిస్తాయి. ప్రేమవివాహాలు, స్త్రీలతో వివాదస్పద అంశాలు సర్దుబాటు మీకు అనుకూలంగా ఉండవు. జల సంబంధిత, నూనె సంబంధిత, గ్రానైట్స్‌కు సంబంధించిన వ్యాపారాలు లాభిస్తాయి. లీజుల పొడిగింపు వంటి విషయాలు ప్రభుత్వపరంగా స్థాయిని ధృవీకరించే

ఆధారాలు మీకు అనుకూలంగా ఉంటాయి, మీ నిర్లక్ష్యం వలన చెల్లించిన పన్నులే తిరిగి చెల్లించవలసి వస్తుంది. పన్నులు వసూలు చేసే అధికారులతో వాగ్వివాదాలు, ట్రిబ్యునల్స్‌ను ఆశ్రయించే పరిస్థితి గోచరిస్తుంది, మీరు చేస్తున్న సేవింగ్స్ భద్రత గురించి ఆలోచించండి. కొంతమంది అధికారులు మీకు అనుకూలంగా నోటిమాటగా ఉత్తర్వులు జారీచేస్తారు. వాటిని అమలు చేయవలసిన వారు నిర్లక్ష్యం చేస్తారు. మీ ద్వారా ప్రయోజనం పొంది వాగ్దానాలు చేసిన వ్యక్తులు వాగ్దానాలను మరిచిపోయి మీకు శాశ్వత శత్రువులు అవుతారు. మీరు దెబ్బతీయడానికి సమయం కొరకు వేచి ఉన్నారని ఎదుటివాళ్ళు గ్రహిస్తారు. ఆర్థిక ప్రయోజనాలను, వ్యక్తుల ప్రవర్తనను వేరువేరుగా చూస్తారు. ఇది మీ సిద్ధాంతంగా రుజువు అవుతుంది. దీనివల్ల ఆర్థికంగా నష్టం ఏర్పడుతుంది. ప్రతి విషయం ధనంతోటే ముడిపడి ఉందని కాస్త ఆలస్యంగా గ్రహిస్తారు. వ్యక్తిగతంగా మీకు ఇష్టం లేకపోయినా అయిన వాళ్ళకు లాభాలు ఇచ్చి మీ పేరు తెలియకుండా మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. ప్రతీకారం, ద్వేషం బహిరంగపరచక సర్దుకుపోవడమే వివేకం అని గ్రహిస్తారు. అనంత కాలచక్రంలో ఏర్పడిన సంఘటనలకు చలించక దృఢంగా నిలబడతారు. కుటుంబస్థితిని వృద్ధి చేస్తారు. సరైన సలహాదారులు, నమ్మకస్తులైన సేవకాజనం లోపించడం తీరని సమస్యలలో ఒకటిగా మారుతుంది. ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తారు, మనం ఆశించే అంశాలు వేరు – దైవిక సంకల్పం వేరు. అదనపు ఆదాయం సమకూర్చుకునే విషయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాని బాకీలు రాకపోగా వివాదస్పదమవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల నష్టపోకుండా నిలబడతారు. దైవానుగ్రహం లేదని మాత్రం నిరాశపడవద్దు. ఆర్థికస్థితి ద్వితీయార్థంలో మెరుగుపడుతుంది. ఇంట్లో మరొకరి సంపాదన మొదలవుతుంది. శుభకార్యాలు ముడిపడతాయి. శుభకార్యాల విషయంలో మీ మాట నెగ్గించుకుంటారు. ప్రేమవివాహాల పట్ల మీ అభిప్రాయాలను స్పష్టం చేయాల్సి వస్తుంది. తీర్పులు చెప్పి బలమైన వర్గానికి దూరం అవుతారు. సీజనల్ వ్యాపారాలు, ఎగుమతి–దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. జీవితభాగస్వామితో సఖ్యత చాలా విషయాలలో ప్రభావితం చేస్తుంది. ఇది కీలకమైన అంశంగా భావించండి. స్త్రీల భాగస్వామ్యం, సహాయసహకారాలు కీలక సమయంలో మీకు అండగా నిలుస్తాయి. ఏకపక్ష నిర్ణయాలు, ఏకపక్ష వాదనల ఆధారంగా నిర్ణయాలు చేయవద్దు. అన్ని వైపుల నుండి వాస్తవాలు గ్రహించండి. ఏమి చేయాలో మార్గం మీకే బోధపడుతుంది. రహస్య పెట్టుబడి పెట్టిన వ్యవహారాలు న్యాయపరమైన చిక్కుల్లో పడతాయి. మీ మనోధైర్యం, తెలివితేటలు సొంత విషయాలు చక్కదిద్దుకోవడానికి కాక మీ వర్గం కొరకు, సమాజం కొరకు ఉపయోగపడటం వల్ల మేలు జరుగుతుంది. ఈ రాశివారు ఈ సంవత్సరం "మహాపాశుపత హోమం" చేయటం మంచిది. మనస్సాక్షికి విరుద్ధంగా ఉద్యోగం చేయాల్సి వస్తుంది. ఉద్యోగపరంగా మీరిచ్చే ఉత్తర్వులు కొన్ని సందర్భాలలో బేఖాతరు చేయబడతాయి. ఎదురు లేదనుకున్న ఉద్యోగంలో ఎదురుదెబ్బలు తగులుతాయి. ఒక ప్రాంతాన్ని అభివృద్ధిపరచవలసిన బాధ్యత మీపై పడుతుంది. సరైన నిధులు లేక ఎలా అభివృద్ధి చేయాలో మీకు అర్థం కాదు. నిధులు లేని విధులు నిర్వహించడం బహుభారమవుతుంది. నిధుల విషయమై ప్రజలలో అపోహలు చోటు చేసుకుంటాయి. ఆర్థికపరిస్థితి మెరుగుపరుచుకోవడానికి ఎన్నో మార్గాల ద్వారా ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. ఫలితాలు గొప్పగా ఉండకపోయినా నిరుత్సాహంగా

మాత్రం ఉండవు. ఏకపక్ష నిర్ణయాలు కూడా కలిసిరావు. నలుగురితో కలిసి చర్చించి నిపుణుల సలహాలు తీసుకుని మీ ఆలోచనలు అమలు చేయండి. దినసరి జీవితంలో ఖర్చులు అధికం అవుతాయి. కుటుంబ వ్యవహారాల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తారు. అంతరంగిక విషయాలలో ఇతరుల జోక్యాన్ని నిరోధిస్తారు. సంతాన విషయమై కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని సరిదిద్ది వాళ్ళని సక్రమమైన మార్గంలో పెట్టడానికి ఒక నెల సమయం పడుతుంది. ఫాస్ట్‌ఫుడ్స్, బేకరీల వ్యాపారాలు, హాస్టళ్ళ నిర్వహణ మొదలైనవి మధ్యస్థంగా ఉంటాయి. హోల్‌సేల్ వ్యాపారాలు, సుగంధద్రవ్య వ్యాపారాలు బాగుంటాయి. అగ్రిమెంట్లు, లైసెన్సులు కూడా మీకే అనుకూలిస్తాయి. ఆకస్మిక ధనం చేతికి రావటం వల్ల కొన్ని మొండి బకాయిలు తీర్చగలుగుతారు. కొన్ని అవమానాలు ఎదురయ్యే పరిస్థితులు సూచిస్తున్నాయి. సహనాన్ని కోల్పోక మనస్సును దృఢం చేసుకోవాలి. ఈ అవమానానికి సన్నిహితులు, బంధువులే కారణం అవుతారు. మనస్సు కష్టపెట్టుకోకుండా మనోధైర్యంతో మెలగండి. మీ ద్వారా లబ్ధి పొంది, ఉన్నత స్థానంలో కూర్చున్న వ్యక్తులు మరియు మీ ఆలనా, పాలనాలో పెరుగుతున్న మీకన్నా చిన్నవాళ్ళు మీ మాటను ధిక్కరిస్తారు. వ్యసనాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. వ్యసనాలు మానివేసి, కఠినమైన క్రమశిక్షణతో కాలం గడుపుతున్నా హేళన భావంతోనే చూస్తారు. మీ ముందు పొగడడం, మీ చాటున తిట్టడం కొందరికి నిత్యకృత్యం అవుతుంది. గట్టిగా మాట్లాడి, సాక్ష్యాలను చూపించి కొన్ని వివాదస్పద అంశాలను శాశ్వతంగా పరిష్కరించుకోగలుగుతారు. పూలతోటలు, ద్రాక్ష తోటలు మధ్యస్థంగా లాభిస్తాయి. వైద్య, న్యాయరంగాలలోనివారు కఠిన సవాళ్ళను ఎదుర్కొనవలసి వస్తుంది. మీ వృత్తిమీద దుష్ప్రచారం అనే మరకలు ఏర్పడే అవకాశం ఉంది. చేసే ప్రతి పనినీ జాగ్రత్తగా ఆలోచించి చేయాల్సి ఉంటుంది. విద్యార్థినీవిద్యార్థులు కొంత మానసిక ఒత్తిడికి లోనైనప్పటికీ విజయాన్ని సాధిస్తారు. నిత్యం "సరస్వతీ తిలకం" ధరించటం, చెప్పదగిన సూచన. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. కానీ వెళ్ళాలా ? వద్దా ? అనే సందిగ్ధంలో ఉంటారు. ప్రస్తుతం ఉన్నచోట ఉద్యోగం లభిస్తుంది. విదేశాలలో ఉన్న మిత్రులతో కలిసి ఇక్కడ చేస్తున్న వ్యాపారాలు లాభిస్తాయి. న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ఎవరికి రావలసిన వాటాలను వారికి పంపకం చేస్తారు. మీరు సంపాదించిన ఒక పెద్దమొత్తాన్ని అంతరంగిక మిత్రుల వద్ద దాచిపెడతారు. మిత్రత్వాన్ని వదులుకొమ్మని కుటుంబసభ్యుల నుండి ఎంత ఒత్తిడి వచ్చినా కుటుంబసభ్యులను వదులుకోవడానికి సిద్ధపడతారే కానీ, స్నేహాన్ని వదులుకోవడానికి సిద్ధపడరు. కుటుంబానికి ఇబ్బంది లేనటువంటి పరిస్థితి ఉంటుంది. కుటుంబ వ్యవహారాలలో బంధువుల ప్రమేయం వల్ల కొన్ని వివాదాలు చోటు చేసుకుంటాయి, పరిష్కరించుకోవడానికి వీలు లేనటువంటి లేనిపోని అపోహలు కలిగిస్తారు. మీ బంధువర్గంలో పదేపదే మీ నుండి ఆర్థికసాయం ఆశిస్తున్న వాళ్ళు విసిగించడం మొదలుపెడతారు. వాళ్ళను వదిలించుకోవడం కష్టతరం అవుతుంది. గృహంలోగానీ, వ్యాపార ప్రదేశంలోగానీ అష్టమూలికా గుగ్గిలం పొగ వేయడం ఒకమంచి సాంప్రదాయం. మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు కప్పు సాంబ్రాణిని తయారు చేశారు. ఆవు పేడతో, అత్యున్నతమైన పూజాద్రవ్యాలతో ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలాన్ని తయారు చేయబడినది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉంటుంది. దీన్ని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళాలు వెదజల్లుతుంది. సంతకాలు చేసిన ఖాళీ చెక్కులను ఇంట్లో ఉంచే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి. ఫైనాన్స్ స్కీంలు, లక్కీడ్రాలు,

షేర్లు, కోడిపందాలకు, గుర్రపుపందాలకు దూరంగా ఉండడం ఎంతైనా శ్రేయస్కరం. అసూయకు, అవధులు, భవబంధాలు లేవని గ్రహిస్తారు. మచ్చలేని మనిషిగా వ్యక్తిత్వం నిలుపుకోవడానికి మీ ప్రయత్నం మీరు చేస్తారు. మీ కీర్తిప్రతిష్టలకు ఎటువంటి మచ్చా రాకుండా జాగ్రత్త వహించండి. వ్యూహ, ప్రతివ్యూహాలను రచించడంలో ఎంతో జాగ్రత్త తీసుకుంటారు. మీ వైరివర్గాన్ని బోల్తా కొట్టించడానికి మీరు పన్నిన వ్యూహం ఫలిస్తుంది. సొంత విషయాలకు, సొంత మనుషులకు సంబంధించి అధికంగా ఖర్చు పెడతారని మీమీద వచ్చిన ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుంది. పంతాలు, పట్టింపులకు పోకుండా చర్చలతో సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రాధాన్యతనిస్తారు. కృతఘ్నతను మీరు భరించలేరు. మీ సంఘటనలు పదేపదే గుర్తుకు వచ్చి మనస్సును బాధిస్తాయి. కొన్ని సమస్యలను ఒంటరిగానే ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మొండిధైర్యంతో సమస్యలను దాటుకొని అనుకూల ఫలితాలను సాధిస్తారు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో లీగీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, వైషమ్యం, నిరుత్సాహం అవరిస్తాయి. ఆహార, లోహపు వ్యాపారులకు, రెడీమెడ్ దుస్తుల వ్యాపారులకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, ఫైనాన్స్ వ్యాపారులకు, హోటల్ వ్యాపారులకు, మత్స్య వ్యాపారులకు, పాల వ్యాపారులకు, మందుల షాపుల వారికి, పాదరక్షల వ్యాపారులకు అనుకూలమైన కాలం. ఆయుర్వేద వైద్యానికి మహర్దశ, ఆయుర్వేద వైద్యుల పరిస్థితి బాగుంటుంది. హోమియోపతి వైద్యులకు కాలం అనుకూలంగా ఉంది. పాత రికార్డులతో పని పడుతుంది. కొన్ని సందర్భాలలో అర్హతలు ఎక్కువ కావడం వల్ల అవకాశాలు జారిపోవడం జరుగుతుంది. కొన్ని అవకాశాలకు మీ అర్హతలు తక్కువ అవుతాయి. ఇది కొద్దికాలం మాత్రమే జరుగుతుంది. మీ మనస్సు సంతృప్తి కలిగే పని, ఉద్యోగం ఎట్టకేలకు లభిస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్ధం కన్నా ద్వితీయార్ధం బాగుంది. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటారు. కఠినమైన సమస్యలు ఎదుర్కొనడానికి మానసికంగా సిద్ధపడతారు. మీలో వచ్చిన ఈ మార్పు చాలామంది సంతోషానికి కారణం అవుతుంది. ప్రతి శుక్రవారం "ఆరావళి కుంకుమ"తో, "లక్ష్మీచందనం"తో శ్రీ మహాలక్ష్మీ దేవి పూజ చేయడం వలన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి.


**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. విద్య, సాంకేతిక, క్రీడారంగాలలో విశేషంగా రాణిస్తారు. మీ శక్తిసామర్థ్యాలకుగాను ప్రభుత్వపరంగా, ప్రైవేట్‌పరంగా గౌరవ పురస్కారాలు లభిస్తాయి. పోటీపరీక్షలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటారు. ఎలాగైనా విజయం సాధించాలనే మీ మొండితత్వం మంచి ఫలితాలను ఇస్తుంది. ప్రేమవివాహాలకు సంబంధించిన కీలకమైన నిర్ణయాలు తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సాంకేతిక విద్యాపరంగా చక్కగా రాణిస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో, అరటినార వత్తులతో దీపారాధన చేయండి. తల్లిదండ్రులతో పెనవేసుకున్నటువంటి అనుబంధాలు ఏమవుతాయోనని సందిగ్ధ వాతావరణం ఏర్పడుతుంది. కార్యాలయంలో అనుకూలమైన వాతావరణం ఉంటుంది. సంవత్సర

ద్వితీయార్ధంలో నూతన అవకాశాలు కలిసివస్తాయి. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. వైవాహిక జీవితంలో చిన్న చిన్న ఒడిదుడుకులు ఏర్పడే పరిస్థితులు గోచరిస్తున్నాయి. మీ పిల్లలపై ఇతరులు చూపే మమకారం మీకు కృత్రిమంగా తోస్తుంది, మీ పిల్లలపై ఇతరుల పెత్తనం మీకు నచ్చని విషయంగా అవుతుంది. ఒకప్పుడు మీరు అత్యంత గౌరవించిన వ్యక్తులే మీకు బద్ధశత్రువులు అవుతారు. మీ దైనందిన జీవితానికి భిన్నంగా నూతన రంగాలలో ప్రవేశించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే అందులో రాణింపు, గుర్తింపు లభిస్తాయి. పిల్లలను మందలించేటప్పుడు పరుష పదజాలాలను ఉపయోగించవద్దు. పూజాకార్యక్రమాలలో పరిమళ జువ్వాది, పరిమళ గంధాన్ని ఉపయోగించండి. దివాళా తీసిన ఫైనాన్స్ కంపెనీ నుండి కొద్దో గొప్పో డబ్బులు వస్తాయని ఆశపెట్టుకుంటారు. మీ ఆశ నిరాశ అవుతుంది. కీలకమైన విషయాలలో తల్లిదండ్రుల సలహాలు కోరతారు. మీ బాధను, మీకు జరుగుతున్న అన్యాయాన్ని, మీ ఆక్రోశాన్ని వెల్లడి చేసుకుంటారు. బంధువుల, స్నేహితుల మధ్య మంచి వాతావరణం సమకూర్చడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీరు కోరుకున్న ఉద్యోగం లభించడం మీ మానసిక ఆనందానికి కారణం అవుతుంది. వైద్యవిద్యలో రాణిస్తారు. వ్యాపారపరమైన విషయాలు, వ్యాపారంలో రొటేషన్‌లు బాగుంటాయి. లీజులు, లైసెన్స్‌లు రెన్యువల్స్ మీకు అనుకూలంగా మారతాయి. జాలి, దయ లేని అధికారుల వల్ల కొంతకాలం ఇబ్బంది పడతారు. వంశపారంపర్యంగా రావలసిన ఆస్తిలో మీ వాటా మీకు దక్కుతుంది. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి వస్తుంది. మొండివాళ్ళను సరి అయిన దారిలో పెట్టవలసిన బాధ్యత మీపై పడుతుంది. ఆవేశంలో మీరు మాట్లాడిన మాటలకి బాధపడి, చింతించవలసి ఉంటుంది. గ్రహ ప్రభావం వల్ల జీవితభాగస్వామి, తత్సమానమైన వారితో విభేదాలు ఏర్పడి విడిపోవడం సంభవిస్తుంది. పునర్వివాహం చేసుకునే ఉద్దేశ్యం ఉన్న వారికి పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన జీవితాన్ని ఉత్సాహంగా ప్రారంభించగలుగుతారు. మీపై ఇతరుల పెత్తనం ఉండకూడదని తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతి తిలకం ధరించడం చెప్పదగిన సూచన. విద్యాపరంగా కొన్ని కొత్త నిర్ణయాలు తీసుకుని నూతన కోర్సులను పూర్తిచేసి అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. సరదాగా మీరు అభ్యసించినటువంటి కోర్సు ఇప్పుడు మీకు అక్కరకు వస్తుంది. దూరదృష్టితో మీరు చేసే ప్రతి పనీ మీకు కలిసివస్తుంది. మీ చెడు కోరుకునే వారు మీకు అత్యంత సమీపంలో ఉన్నారన్న విషయాన్ని గుర్తించి, అత్యంత జాగ్రత్తలు తీసుకోండి. స్వగృహయోగం కలుగుతుంది. ఉద్యోగపరంగా ప్రమోషన్ లభిస్తుంది. స్థానచలనానికి అవకాశం ఉంది. ప్రతిరోజూ, ప్రతినిత్యం సర్పదోష నివారణ చూర్ణంతో స్నానం చేయండి, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని అర్చించండి. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**



# 2018-2019 లో వృశ్చికరాశి ఫలితములు

| ఆదాయం - 2 | వ్యయం - 14 | రాజ - 5 | అవ - 2 |
|---|---|---|---|

**విశాఖ 4వ పాదము, అనూరాధ, 1, 2, 3, 4 పాదములు, జ్యేష్ఠ 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృశ్చికరాశికి చెందినవారు.**

## 2018-2019 సంవత్సర ఫలితములు

**వృశ్చికరాశి :** ఈ రాశివారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. ద్వితీయంలో శనిగ్రహ సంచారం, వ్యయంలో, రాశిలో గురుగ్రహ సంచారం, తృతీయంలో కేతుగ్రహ సంచారం, తొమ్మిదవ ఇంట రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. సామాజికంగా, రాజకీయంగా వచ్చే మార్పులు మీమీద ప్రత్యక్షంగా, పరోక్షంగా మంచి ప్రభావాన్ని చూపిస్తాయి. విద్యా, వైజ్ఞానికరంగాలలో అనుకున్నది సాధిస్తారు. పి. హెచ్.డి. వంటివి పూర్తిచేస్తారు. సివిల్ సర్వీసులు, ఇతర పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. విదేశీయాన ఖర్చులకు, విద్యాసంబంధమైన విషయానికి, పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ మొత్తంలో ధనం ఖర్చు చేస్తారు. మీరు చేస్తున్నది మంచికో, చెడుకో అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. కార్యాలయ సంబంధమైన సమస్యలను అధిగమించడానికి ఈ ప్రమోషన్ ఉపయోగపడుతుంది. విదేశాలలో కెరీర్, అక్కడి వాతావరణం మీకు అంతగా నచ్చవు, ఎక్కువ కాలం ఉండాలనిపించదు. మాటపట్టింపు, మొండి వైఖరి వల్ల కొన్నింటికి దూరంగా ఉంటారు. పరిస్థితుల ప్రభావం వల్ల జీవనమార్గం సక్రమంగానే దొర్లుతుంది. అనువంశికంగా రావలసిన ఆస్తులు ఎట్టకేలకు సానుకూలపడతాయి. దీర్ఘకాలికంగా వివాదంలో ఉన్న ఆస్థి గొడవలు ఒక కొలిక్కి వస్తాయి. రూపాయి ఖర్చు అయ్యే చోట వందరూపాయలు ఖర్చు అవుతాయి. మాటనిలకడ, మనసులో మంచితనం లేని వ్యక్తులకు సహాయం చేస్తే చిక్కులు వస్తాయని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు. విదేశీ ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి. కుళ్ళురాజకీయాలు, కులరాజకీయాలు, ప్రాంతీయ విభేదాల వల్ల ప్రత్యక్షంగాకానీ, పరోక్షంగాకానీ ఇబ్బంది పడతారు. ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న అధికారులను న్యాయస్థానం ద్వారా ఎదుర్కొంటారు. సమష్టి న్యాయంలో భాగంగా మీకు కూడా న్యాయం జరుగుతుంది. కంటికి సంబంధించిన ఆరోగ్యసమస్యలు వస్తాయి. సైట్ పెరుగుతుంది. కీళ్ళ బాధ పెరుగుతుంది. 'నెగిటివ్ థింకింగ్' మాని ప్రతి విషయాన్నీ సానుకూల దృక్పథంతో ఆలోచిస్తారు. మీలో చోటు చేసుకున్న ఈ మార్పు సంవత్సర ద్వితీయార్థంలో ఎంతగానో ఉపకరిస్తుంది. బ్యాంక్ రుణాలు సింగిల్ సెటిల్‌మెంట్ ద్వారా పూర్తవుతాయి. ఇది ఎంతో

ఊరట కలిగిస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల వలన ప్రయోజనం లేదని, వాటిని మరో రూపంలో పెట్టాలనే యోచన చేస్తారు. నిపుణుల సలహాలు తీసుకుంటారు. ఫైనాన్స్ స్కీమ్‌కు, లక్కీడ్రాలకు దూరంగా ఉండండి. టెలివిజన్ రంగంలో ముఖ్యంగా సాంకేతిక సిబ్బందికి చాలా అనుకూలం. వైద్య, వైజ్ఞానిక, సాంకేతిక, సాంస్కృతికరంగాలలో మీకు ప్రతిష్టాత్మక సర్టిఫికెట్లు, సన్మానాలు, ప్రఖ్యాతి లభిస్తాయి. సంతానం, కుటుంబసభ్యుల కోరిక కాదనలేక ఆర్థికభారం మోస్తారు. ఆరోగ్యవృద్ధికి కూడా ధనం ఖర్చు అవుతుంది. వీటన్నింటినీ భరించడానికి కావలసిన ధనం ఎప్పటికప్పుడు సర్దుబాటు కావడం విశేషం. సంతానం భవిష్యత్తు కోసం విచ్చలవిడిగా ధనాన్ని ఖర్చు చేస్తారు. వారి పేరుమీద స్థిరాస్తులు కొంటారు. బంగారం, వెండి వస్తువుల భద్రతా విషయంలో జాగ్రత్త చాలా అవసరం, క్రెడిట్ కార్డులు, ఎ.టి.యం. కార్డుల విషయంలో అప్రమత్తంగా ఉండండి. యూనియన్ పోరాటాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. న్యాయం కోసం చేసే పోరాటంలో ముందుంటారు. న్యాయస్థానాల వరకు పోరాటం పోవచ్చు. రాజకీయ జీవితం బాగుంటుంది. సినిమా, డిస్ట్రిబ్యూటర్లకు అగ్నిపరీక్షా కాలం. టెండర్ల విషయంలో కొంత అయోమయం ఏర్పడుతుంది. మీ వ్యక్తిగత, ఆఫీసు రహస్యాలను మీ శత్రువర్గానికి చేరవేస్తున్న నమ్మకద్రోహులను గమనించి తగు చర్య తీసుకుంటారు. వైరివర్గానికి సంబంధించిన ముఖ్య సమాచారం మీకు అందుతుంది. వారిని ఇబ్బంది పెట్టడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది. అయితే మీరు హుందాగా వ్యవహరిస్తారు, ఇలాంటి వాటితో శత్రువర్గాన్ని దెబ్బతీయరాదన్న మానవీయ కోణంలోనే మీ ఆలోచనలు ఉంటాయి. ప్రతి చిన్న విషయానికి మీ మీదే ఆధారపడుతున్న బంధువర్గాన్ని దూరంగా ఉంచుతారు. మీ సహనం నశిస్తుంది, కోపం వస్తుంది. నిర్మొహమాటంగా ప్రవర్తిస్తారు. శాశ్వత అన్నదాన పథకాలకు విరాళం ఇస్తారు. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయటం వలన సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలుగుతాయి. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు లాభిస్తాయి. సుగంధద్రవ్య వ్యాపారులకు అధికలాభాలు సంభవం. అగ్రిమెంట్స్ కుదుర్చుకునే సమయంలో జాగ్రత్త వహించండి. టైలర్లకు, కోళ్ళఫారాలు నడిపేవారికి బాగుంది. ఎన్నో వివాహ సంబంధాలు చూసి విసిగిపోతారు. మీ ప్రమేయం లేకుండానే ఆకస్మికంగా వివాహం కుదురుతుంది. మానసిక సంతోషం కలుగుతుంది. విదేశాలలో ఉండి నిరుద్యోగం అనుభవిస్తున్న వారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. తిరుగు ప్రయాణం ఆగిపోతుంది. తిండిపెట్టి ఆదరించి కష్టకాలంలో ధైర్యం చెప్పి, విద్య నేర్పిన మీ మంచితనం ఎందుకూ కొరగాకుండా పోతుంది. మీ ద్వారా జీవితాన్ని నిలబెట్టుకున్న వారే మీ గురించి వ్యతిరేకంగా ప్రచారం చేస్తారు. వృత్తి రహస్యాలు, వ్యక్తిగత బలహీనతలు ఎక్కడా బయటపెట్టరాదన్న సూత్రాన్ని తెలుసుకుంటారు, జాగ్రత్తపడతారు. వ్యాపారంలో మీ భాగస్వాములు తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వలన కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. ఎందుకూ పనికిరాని భజనపరులు, సామర్థ్యంలేని వాళ్ళు దొడ్డిదారిలో పరపతి ఉపయోగించి అర్హతలేని వారిని అందలం ఎక్కిస్తారు, ప్రయోజనాలు పొందుతారు. ఇది మీకు అత్యంత కష్టం కలిగించే అంశంగా మారుతుంది. దొడ్డిదారి రాజకీయాలు, లంచాలు, కులమతాలు, ప్రాంతీయ వివక్ష ఇవన్నీ అభివృద్ధికి సోపానాలని స్పష్టంగా తెలుసుకుంటారు. దొంగలు, అసమర్థులతో కలిసి ఉన్నత శిఖరాలు

అధిరోహించే కన్నా చెప్పులు లేని కాళ్ళతో నడిచి వెళ్ళడం ఉత్తమమని భావిస్తారు. అంతర్మాత సాక్షిగా మీరు నమ్ముకున్న సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వరు. భవిష్యత్తు ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే శ్రమిస్తారు. మీరు చాలా మందికి అర్థం కాని మనిషి అవుతారు. చాలా విషయాలకు మీ నుండి ఇతరులకు అవసరమైన వివరణ లభించదు. మనుషుల మీద నమ్మకం పోతుంది. నమ్మకద్రోహం విసుగు కలిగిస్తాయి. మౌనంగా మీ పని మీరు చేసుకుపోతారు. బాధలు, భావాలు, నైతిక బాధ్యతలు, వృత్తిఉద్యోగాలలో ఒడిదుడుకులు సమన్యాయం అమలు కాకపోవడం ఇలా ఎన్నో విషయాలు అంతరంగంలో దాచుకొని పైకి నిండుగా, నిదానంగా ప్రవహిస్తున్న గంగాప్రవాహం వలె కనిపిస్తారు. బాధ్యతలు, వైరాగ్యం అవినాభావ సంబంధం కలిగి ఉన్నాయని గ్రహిస్తారు. వివాహం చేసుకున్న కొద్దిరోజులకే విడిపోవాలని నిర్ణయించుకున్న దంపతులను చూసి బాధపడతారు. (ఇది కొంతమందికి మాత్రమే పరిమితం, అందరికీ కాదు). నైరాశ్యం కలుగుతుంది. వారిని కలిపే ప్రయత్నాలు ఫలించవు. ఈ రకమైన దృష్టి సమాజంలో ఉన్మాదంగా మారడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. ప్రేమవివాహాల పట్ల మీ అభిప్రాయాలు మార్చుకుంటారు. ప్రేమవివాహాలను ప్రోత్సహించ కూడదని నిర్ణయించుకుంటారు. వాయిదా పద్ధతిలో ఒక స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. డబుల్ రిజిస్ట్రేషన్ పట్ల జాగ్రత్త వహించండి. గత అనుభవాలే దీనికి కారణం. యోగాభ్యాసం, ప్రకృతివైద్యం, మూలికా వైద్యం మీకు మంచి ఫలితాలను ఇస్తాయి. వైద్య సంబంధ రంగానికి చెందిన ఫ్యాక్టరీలకు లాభాలు బాగుంటాయి. సందర్భానుసారంగా విందువినోదాలలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొంటారు. సన్నిహితవర్గం అడగకపోయినా సలహాలు, సూచనలు ఇచ్చి వారిని మంచి దారిలో పెడతారు. రాజకీయ జీవితం బాగుంటుంది. ప్రతి విషయంలోనూ విజయం నాదేనన్న అహంభావం, మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల ఇబ్బందిపడే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. సర్వసంగపరిత్యాగులైన నిజమైన స్వామీజీలు మీకు సన్నిహితం అవుతారు. వారి బోధనలు మీకు మంచి మార్గం చూపుతాయి, మనశ్శాంతిని కలిగిస్తాయి. దీవెనలు, మన కోరికలు, ఆశలు జరిగేది మాత్రం దైవసంకల్పమే. పునర్వివాహ విషయంలో మీరు చేస్తున్న కృషికి ఆటంకాలు ఏర్పడతాయి. మొదటి వివాహం చేసుకున్న వారికన్నా ఎక్కువగా మీ వాళ్ళ గొంతెమ్మ కోరికలు ఉండటం మీకు ఆశ్చర్యం, కోపం తెప్పిస్తాయి. జీవితంలో సర్దుకుపోలేని వ్యక్తుల విషయంలో మనం ఏమీ చేయలేమని, వారి మూర్ఖత్వానికి వారి జీవితం వదిలి వేస్తారు. నిజమైన ప్రేమాభిమానాలు, అనుబంధాలు ఉన్నాయా ? లేవా? అనే అనుమానం కలుగుతుంది. ప్రతి విషయానికి అతిగా స్పందించడం వల్ల ఈ రకమైన మానసిక ఆందోళన కలుగుతుంది. మీరు అనుకున్న పనులు సమయానికి కాస్త అటుఇటుగా పూర్తవుతాయి. భగవంతుడు అన్నీ ఇచ్చినా మిగతావి మనం చేసుకోవలసిన ముఖ్య కార్యాలు ఉన్నాయన్న భావంతో అవిశ్రాంతిగా కృషి చేస్తారు. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు లాభిస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అనుకున్నంత వెసులుబాటు ఉండకపోవచ్చు, వ్యాపార వాతావరణంలో ఇమడలేరు. పోటీపరీక్షల ద్వారా మంచి ఉద్యోగాన్ని సంపాదించగలుగుతారు. ఆర్థికపరిస్థితి బాగుంటుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. సమాజంలో కీర్తిప్రతిష్టలు లభిస్తాయి. మీ అభివృద్ధికి సనాతన సంప్రదాయాలు కూడా కారణం అవుతాయి. గ్రీన్ కార్డ్ లభిస్తుంది. రాజకీయపదవి లభిస్తుంది. జీవితభాగస్వామి పేరుమీద నూతన వ్యాపారం ప్రారంభిస్తారు.

**గురువుగారిని తమ కుడివైపునకు ఉండేటట్లుగా చూసుకొని శిష్యులు సేవించవలెను.**

లాభాలు బాగుంటాయి. ఇన్‌కం ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ అధికారుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. ఇతరుల ధనాన్ని, డాక్యుమెంట్లని మీ దగ్గర భద్రపరచడం వల్ల లేనిపోని చిక్కులు వస్తాయి. ఇలాంటి వాటికి దూరంగా ఉండడం మంచిది. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. సహోదర సహోదరీ వర్గంతో స్వల్పమైన భేదాభిప్రాయాలు ఏర్పడతాయి. భేషజానికి పోకుండా వివాదాలు సర్దుబాటు చేసుకుంటారు. సంతాన విషయంలో పురోగతి బాగుంటుంది. అయినప్పటికీ ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుంటారు. జ్యేష్ఠ సంతానం విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరము. ఎట్టకేలకు సంతానాన్ని ఒక దారిలో పెట్టగలుగుతారు. విద్యాపరంగా వాళ్ళ పురోగతి బాగుంటుంది. ఉద్యోగంలో ఒడిదుడుకులు ఏర్పడినా వాటిని ఏదో విధంగా అధిగమిస్తారు. ఉద్యోగంలో స్థానచలనం చివరి క్షణంలో ఆగిపోతుంది. పరపతి కలిగిన రాజకీయనాయకులు, స్నేహితులు అండగా ఉంటారు. సంవత్సర మధ్యకాలంలో జీవితభాగస్వామి ఆరోగ్యం గురించి, పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. టి.వి., సినీరంగాలలోనివారికి అనుకూల కాలం. ఈ రాశివారు ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, 11 మంగళవారాల పాటు ఆంజనేయ స్వామివారికి ఆకుపూజ చేయించి, వడమాల సమర్పించండి. ఈ రాశివారు అఘోరపాశుపత హోమం చేయించండి. స్టేజీ అర్టిస్టులకు, లాయర్లకు, స్టేషనరీ వ్యాపారస్తులకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, కమీషన్ వ్యాపారస్తులకు అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. హోమియోపతి, ఆయుర్వేదం డాక్టర్లు విశేషంగా రాణిస్తారు. రెండు నెలలు ఇంట్లో ఐకమత్యత లోపిస్తుంది. పాత శత్రువులే నూతన కోణంలో తారసపడతారు. వైరివర్గంతో కానీ, స్త్రీలతో కానీ, రాజకీయనాయకులతో కానీ వైరానికి ముందుకు దూకవద్దు. సాధ్యమైనంతవరకు చర్చలు వాయిదా వేయడం, తప్పుకోవడం చాలా మంచిది. మీ ప్రయాణాలకు సంబంధించిన విషయాలు, వివరాలు, మీ రోజువారీ సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచండి, లేని పక్షంలో నష్టపోయే ప్రమాదం ఉంది. సంవత్సర ద్వితీయార్ధం కన్నా ప్రథమార్ధం బాగుంది. ప్రథమార్ధంలో ఉన్నటువంటి ఉత్సాహాన్ని ద్వితీయార్ధంలో కొనసాగించగలిగితే మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకులావాదేవీలు చికాకుపరుస్తాయి. కొన్ని ముఖ్యమైన బరువుబాధ్యతలను కుటుంబసభ్యులంతా ఐకమత్యంగా ఉండి, ఆ బాధ్యతలన్నీ సక్రమంగా నిర్వహిస్తారు. సంఘంలో పలుకుబడి కలిగినవారి అండ, ఆశీస్సులు లభిస్తాయి. విదేశాలకు వెళతారు, ఉద్యోగాలు చేస్తారు, చదువుకుంటారు. దారిద్ర్యానికి దూరంగా కుటుంబాన్ని ఉంచాలనే ఉద్దేశ్యంతో దివారాత్రులు కష్టపడి ధనాన్ని కూడబెడతారు. వ్యాపారంలో రొటేషన్ బాగున్నా భాగస్వాముల అసమర్థత వల్ల సంస్థకు ఆశించిన లాభాలు రావు. భాగస్వాములతో విసిగిపోయి వేరొకరి పేరుమీద మీరు వ్యాపారం ప్రారంభిస్తారు. కుటుంబంలో మరొకరి సంపాదన మొదలవుతుంది. ఇది మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. ఆర్థికభారం తేలిక అవుతుంది. కొన్ని

అవమానాలు ఎదురయ్యే పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఈ అవమానానికి కారకులు బంధువులు, సన్నిహితులు అవుతారు. మనస్సు కష్టపెట్టుకోక మనోధైర్యంతో మెలగండి. ఫాస్ట్‌ఫుడ్స్ వ్యాపారాలు, బేకరీలు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. హోల్‌సేల్ వ్యాపారాలు బాగుంటాయి. లీజులు పొడిగించబడతాయి. లైసెన్సులు మీకు అనుకూలంగా ఉంటాయి. విద్యార్థినీవిద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనైనప్పటికీ మంచి ఫలితాలు సాధించగలుగుతారు. సరస్వతీ తిలకం నుదుటన ధరించండి. గతించిపోయిన వారి జ్ఞాపకార్థం చెప్పుకోదగిన కొన్ని మంచి కార్యాలు చేస్తారు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. ఈ సంవత్సరం చాలా కీలకం అయినది. ఆత్మీయులతో విడిపోవడం మరికొంతమంది వ్యక్తులతో కలవడం జరుగుతుంది. వివాదాస్పద విషయాలలో తలదూర్చి ఓ వర్గానికి దూరం అవుతారు. వృత్తిఉద్యోగాలకు సంబంధించిన విషయాలు సంవత్సర ప్రథమార్థంలో కన్నా ద్వితీయార్థంలో బాగుంటాయి. మొత్తం మీద ఈ సంవత్సరం నూటికి 90% బాగుంది. అనువైన కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. ప్రతిరోజూ "అష్టమూలికా తైలంతో" తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి.

**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ వృశ్చిక రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. అభివృద్ధి కార్యక్రమాలు బాగుంటాయి. నూతన వ్యాపారాలు లాభిస్తాయి. ఎప్పటినుంచో చేస్తున్న వ్యాపారం లేక ఎప్పటినుంచో నడుపుతున్న ఫ్యాక్టరీ వీటి విషయంలో కొంత ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుంది. ఉన్నదాన్ని అభివృద్ధి చేయడానికి డబ్బులు పెట్టుబడి పెట్టడమా ? లేక వీటిని అమ్మివేయడమా ? ఎటూ తేల్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. సంవత్సర ప్రథమార్థంలో వ్యయంలో ఉన్న గురుగ్రహ కారణం చేత, ద్వితీయంలో సంచరిస్తున్న శనిగ్రహ కారణం చేత ఆర్థికపరమైన ఒత్తిడిలు, శారీరక, మానసిక ఒత్తిడి, పిల్లలు మాట వినకపోవడం, ధిక్కరించి మాట్లాడి ప్రధానమైన విషయాల్లో స్వతంత్ర్య నిర్ణయాలు తీసుకోవటం మీ మానసిక వేదనకు కారణమవుతుంది. పరిస్థితులు చక్కబడటానికి అఘోరపాశుపత హోమం చేయటం చెప్పదగిన సూచన. విద్యారంగంలో, వైద్యరంగంలో రాణిస్తారు. ఐఐటి, మెడిసిన్ మొదలైన వాటిల్లో రూపాయి ఖర్చు లేకుండా సీటు దొరుకుతుంది. ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా కష్టపడి చదివి, కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, తల్లిదండ్రుల బాధ్యతల్లో భాగం పంచుకోవాలని నిర్ణయించుకొంటారు. మానసికంగా మీ దృఢమైన వైఖరి వల్ల కష్టించిన ప్రతి రంగంలోనూ మంచి ఫలితాలను సాధించగలుగుతారు. మీ సామర్థ్యం, మీరు సాధించిన స్థితి ఇతరులకు అసూయ కలిగించే విధంగా ఉంటుంది. ఆరోగ్యపరమైన విషయంలో జాగ్రత్తలు వహించాలి. చిన్న అనారోగ్యమే కదా అని నిర్లక్ష్యం చేయవద్దు. సెల్ఫ్ డ్రైవింగ్, స్విమ్మింగ్, మార్షల్ ఆర్ట్స్ వైపు మీ దృష్టి మళ్ళుతుంది. వాటిని నేర్చుకోవాలని ఎంతగానో ఉబలాట పడతారు. కొంతమేర మంచి ఫలితాలు సాధిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు

అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనస్ఫూర్తిగా నిర్వర్తించగలుగుతారు. మీరు నమ్ముకున్న దైవం మీకు మేలు చేస్తాడు. విదేశాలకు వెళ్ళి చదువుకోవాలనే మీ ఆశయం సంవత్సర ద్వితీయార్ధంలో ఫలిస్తుంది. శక్తిసామర్థ్యాలకు తగిన విధంగా ఆర్థికపరమైన అండదండలు, అధికారంలో ఉన్నవాళ్ళ ఆశీస్సులు లభించవు. కుల, మత, వర్గ, ప్రాంతీయ విషయాలు ప్రతిచోట మీకు అవరోధంగా మారుతాయి. అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకు వెళ్తారు. సహోదర సహోదరీ వర్గం అండదండలు లభిస్తాయి. చదువు ముందా ? పెళ్ళి ముందా ? అనే సంశయం ఏర్పడుతుంది. ఎట్టకేలకు చదువు వైపే మొగ్గు చూపిస్తారు. ప్రజాసంబంధాలు బాగా వృద్ధి చెందుతాయి. (కొంతమంది విషయంలో ఓ వ్యక్తితో ఏర్పడిన పరిచయాన్ని చాలామంది వక్రీకరిస్తారు, అనవసరమైన నిందలు, ఆరోపణలు చేస్తారు, ఇంట్లోవాళ్ళ ఒత్తిడి తట్టుకోలేక వివాహానికి అంగీకరిస్తారు, వైవాహిక జీవితంలో చేదు అనుభవాలు చోటు చేసుకుంటాయి, వైవాహిక జీవితం పెనుసమస్యగా మారుతుంది, వాళ్ళతో చట్టరీత్యా విడిపోవాలని స్పష్టంగా నిర్ణయించుకుంటారు). వృత్తి, ఉద్యోగ, వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. దొంగస్వామీజీలను, దొంగగురువులను నమ్మి మోసపోతారు. సహోదర సహోదరీ వర్గానికి సహాయపడతారు. వాళ్ళ కష్టనష్టాలను మీతో చెప్పుకుంటారు. తల్లిదండ్రుల కన్నా మీకే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. మీ సహకారం వల్ల, ఆరాటం వల్ల ఇంట్లో ఒకరి వివాహం పూర్తవుతుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. అధికారం కలిగిన మంచి ఉద్యోగాన్ని పొందుతారు. పిల్లల విద్య విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. అదే కోణంలో వాళ్ళ అలవాట్లపైన కూడా నిఘా ఉంచుతారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. దానిని మీరు అనుసరిస్తారు. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేస్తున్న వారికి మంచి సంబంధం కుదురుతుంది. కొంతమంది వ్యక్తులతో కలిసి పనిచేయడం ఇష్టంలేక ఆర్థిక ప్రయోజనాలు వదులుకుంటారు. కుటుంబ పరువుప్రతిష్ఠలకు భంగం వాటిల్లరాదని మీరు విశ్వప్రయత్నాలు చేస్తారు. దీనికి ఎవరూ సహకరించరు. ఆత్మీయులే యమకింకరులవుతారు. చాలామంది దృష్టి మీ ఆస్తి మీద, మీరు సంపాదించే ధనం మీద ఉందని ఆలస్యంగా గ్రహిస్తారు. నిజమైన ప్రేమాభిమానాలు కలిగిన ఒక జీవుడు మిమ్ములను వదిలి శాశ్వతంగా వెళ్ళిపోవడం మీ మనోవేదనకు కారణమవుతుంది. ప్రతిరోజు, ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయటం వలన మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. మీ ఇంట్లో, వ్యాపారప్రదేశాలలో దైవికం అనే పొడితో ధూపం వేయడం వలన చీడ, పీడ బాధలు తొలిగి ప్రశాంతత ఏర్పడే అవకాశం ఉంది. సుమంగళి పసుపుతో, మహాతీర్థం పొడితో అమ్మవారికి అభిషేకం చేయండి. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). జీవిత లక్ష్యం సాధించాలని నిర్ణయించుకున్న మీరు ఈ సంవత్సరం అది సాధిస్తారు. మొత్తం మీద సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ అనుకూలంగా ఉన్నాయి. లక్ష్మీచందనంతో, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి, అన్నివిధాలుగా మంచి జరిగే అవకాశం ఉంది. పెళ్ళికాని ఆడపిల్ల విషయంలో సంబంధాలు కుదరని పరిస్థితి, వృత్తిఉద్యోగాలలో స్థిరపడని మగపిల్లల పరిస్థితి, ఏ విషయం పట్టించుకోని మీ జీవితభాగస్వామి మనస్తత్వం మీకు ఎంతో ఇబ్బందికరంగా మారుతుంది. ఏదైనా మంచి మాట చెబితే కోపంతో

రగిలిపోయే పుత్ర సంతానాన్ని చూసి మీరు ఆశ్చర్యపోతారు. నేను కనిపెంచిన బిడ్డలేనా వీళ్ళు ? ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని ఎంతో మనోవేదనకు గురవుతారు. "అడ్డాలనాడు బిడ్డలు కాని గడ్డాల నాడు కాదు" అనే సామెత గుర్తుకు వస్తుంది. దేవుడిపైన భారం వేసి, స్నేహితుల, బంధువుల సహకారంతో అమ్మాయి పెళ్ళి కుదుర్చుతారు. సంవత్సర ద్వితీయార్థంలో మగపిల్లలకు కూడా ఉద్యోగం దొరకడం, పెళ్ళి సంబంధాలు రావడం జరుగుతుంది. మీరు నమ్ముకున్న దైవం మిమ్మల్ని మోసం చేయలేదని ఈ సంవత్సరం కచ్చితంగా నమ్ముతారు. నిరంతరం యంత్రంలాగా పనిచేస్తున్న మీరు విశ్రాంతిని, ఆరోగ్యాన్ని మరువకండి. ఏ విషయంలోనైనా మన ప్రయత్నాలు మనం చేస్తాం, ఈశ్వరేచ్ఛ జరుగుతుంది. ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఏలిననాటి శని నడుస్తున్నది కావున ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**


## ఆరావళి కుంకుమ


ఆరావళీ కుంకుమ లక్ష్మీదేవి పూజకు ప్రత్యేకమైనది. ఆరావళి పర్వత శ్రేణులలో లభించే ప్రత్యేకమైన పూలతో ఈ కుంకుమ తయారుచేయబడుతుంది. కలువ పూలతో మహాలక్ష్మీ దేవికి చేసిన హోమ భస్మం కూడా ఇందులో కలుస్తుంది. లక్ష్మీదేవి పూజకు ఈ కుంకుమ శ్రేష్ఠమైనది.

## సుమంగళి పసుపు

ఇది స్వచ్ఛమైన పసుపు. దీనిని అన్ని శుభకార్యాలకు వినియోగించవచ్చు, నిత్యం వాడుకోవచ్చు. డూప్లికేట్ వస్తువులు ఆధ్యాత్మికరంగంలో ఒక అపశృతి. నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన, శుభప్రదమైన పసుపు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సుమంగళి పసుపును మీకు అందిస్తున్నాము. (దీనిని ఆహారపదార్థాలలో ఉపయోగించరాదు)

## కప్పు సాంబ్రాణి

గృహంలో గానీ, వ్యాపార ప్రదేశంలో గానీ గుగ్గిలం పొగ వేయటం ఒక మంచి సాంప్రదాయం. మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు "కప్పు సాంబ్రాణి"ని తయారు చేశారు. ఆవుపేడతో, అత్యుత్తమమైన పూజా ద్రవ్యాలతో, ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలం తయారుచేయబడింది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉంటుంది. దీనిని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళాలు వెదజల్లుతుంది. ఇది ఎంతో సౌకర్యవంతమైనది, ఉపయుక్త మైనది, పవిత్రమైనది. చిన్న పిల్లలకు కూడా కప్పు సాంబ్రాణితో గానీ, అష్టమూలికా గుగ్గిలంతో గానీ ధూపం వేయడం చాలా మంచిది.



# 2018-2019 లో ధనుస్సురాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 5 | వ్యయం - 5 | రాజ - 7 | అవ - 5 |

**మూల 1, 2, 3, 4 పా॥లు, పూర్వాషాఢ 1, 2, 3, 4 పా॥లు, ఉత్తరాషాఢ 1వ పాదాల యందు పుట్టినవారు "యే, యో, బా, బి, భూ, ధా, భా, డ, భే" అను అక్షరములను తమ పేరునకు మొదట గలవారు ధనుస్సురాశికి చెందినవారు.**

## 2018- 2019 సంవత్సర ఫలితములు

**ధనుస్సురాశి :** ధనుస్సు రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. లగ్నంలో శనిగ్రహ సంచారం, ఏకాదశంలో, వ్యయంలో గురుగ్రహ సంచారం, ద్వితీయంలో కేతుగ్రహ సంచారం, అష్టమంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్రగ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ప్రతిపనికి అధికంగా శ్రమించవలసిన పరిస్థితి వస్తుంది. ఆర్థిక పరిస్థితి కూడా మధ్యస్థంగా ఉంటుంది. శుభకార్యాల నిమిత్తం, అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రుణాలు చేయవలసిన పరిస్థితి గోచరిస్తుంది. కష్టం మీద శుభకార్యాలు చేయగలుగుతారు. ఆరోగ్యపరమైన విషయాలలో స్వల్ప జాగ్రత్తలు అవసరము. భూసంబంధమైన వ్యవహారాలు వివాదస్పదం అవుతాయి. కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దైవానుగ్రహం వలన కొన్ని విషయాలు సానుకూల పడతాయి. తల్లిదండ్రులతో, పెద్దలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉంటారు. ప్రజాసంబంధాలు పెంచుకోవడానికి చేయవలసిన ప్రయత్నాలు చేసినా అవి ఫలించవు. విద్యాసంబంధమైన విషయాలు, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలు సానుకూలంగా ఉన్నాయి. స్నేహితులు, సహోదరులు, ఆత్మీయుల తోడ్పాటు లభిస్తుంది. వదిలిపెట్టిన అవకాశాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. వృత్తిఉద్యోగాలపరంగా అభివృద్ధి కోసం మీరు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించవు. సాధారణ ఫలితాలు మాత్రమే ఉంటాయి. స్త్రీలతో విభేదాల వల్ల కొన్ని ప్రయోజనాలు వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నిష్కారణమైన ఈర్ష్యాద్వేషాలు, విమర్శలు ఎదురవుతాయి. అనవసరమైన విషయాలను పట్టించుకోవడం మానేస్తారు. అవసరమైన విషయాల మీద దృష్టి సారిస్తారు. ఎక్కడైతే రూపాయి ప్రయోజనం ఉంటుందో దాని చుట్టే పరిభ్రమిస్తారు. డబ్బు చుట్టూ ప్రపంచం తిరుగుతుందని గ్రహిస్తారు. ఇందులోనే నేను కూడా భాగం కావాలని కోరుకుంటారు. అదేవిధంగా చేస్తారు. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి. విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. స్త్రీల కలహాల వలన ఇరుకులో పడే పరిస్థితుల నుంచి బయటపడతారు. నూతన వ్యాపారులకు, నూతన భాగస్వాములను కలుపుకునే ప్రయత్నాలకు కాలం కలిసివస్తుంది. మీ అంతరంగిక సిబ్బందిని మీరు నమ్మరు. ప్రతి విషయాన్నీ గోప్యంగా

ఉంచుతారు. క్రమశిక్షణకు, ఆరోగ్యరక్షణకు సంబంధించి కఠినమైన క్రమశిక్షణతో కూడిన నిర్ణయాలు అమలుచేస్తారు. స్నేహితులు, సన్నిహితులు నడుపుతున్న వాహనాలలో ప్రయాణం చేయవద్దు. మీ శక్తికి మించిన పనిని చేస్తారు. మరొకరి సలహా తీసుకోవడం కానీ, కలుపుకోవడం కానీ చేయరు. దురలవాట్లకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుంది. మీ వ్యాపార వ్యవహారాలను, వ్యక్తిగత విషయాలను, ఉత్తరోత్తర మీ కార్యక్రమాలను నడిపే (ప్రత్యామ్నాయ) వ్యక్తులను చూసుకుంటారు. స్పష్టమైన విధానాన్ని ఎంచుకుంటారు. ఆదాయపుపన్ను విషయంలో ముందు జాగ్రత్తలు వహించండి. జలసంబంధమైన విషయాలు, అందుకు సంబంధించిన వ్యాపారవ్యవహారాలు బాగుంటాయి. ఎగుమతి-దిగుమతి వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. డాక్టర్ వృత్తిలో ఉన్నవారికి, న్యాయవాద వృత్తిలో ఉన్నవారికి కీర్తి, ధనం సూచిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఒకచోట లాభాలు రాకపోయినా మరొకచోట లాభాలు వస్తాయి. ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్స్‌కు సంబంధించిన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. బంగారం, వెండి వంటి లోహాల వ్యాపారం చేసే వారికి సాధారణ ఫలితాలు సూచిస్తున్నాయి. నరదృష్టి ఎక్కువగా ఉంటుంది కాబట్టి నిత్యం నాగసింధూరంలో నీళ్ళు కలిపి నుదుటన ధరించండి. నరదృష్టి మీపై ఉండదు. సహోదరసహోదరీ వర్గం మధ్య ఏర్పడ్డ విభేదాలు సమసిపోతాయి. కీర్తిశేషులైన వారి సంస్మరణార్థం వారి ఆత్మశాంతికై దానధర్మాలు చేస్తారు. మంచిపనులు చేస్తారు. మీరు గతంలో ప్రయత్నించి విఫలం చెందిన సాంకేతిక ఉద్యోగం కోసం తిరిగి ప్రయత్నం చేసి విజయం సాధిస్తారు. గతంలో మీ ప్రతిపాదనలను తిరస్కరించిన అధికారులను మీ అభ్యర్థనను పునఃపరిశీలించమని కోరుతారు. ఇందువల్ల కొంత ఉపయోగం ఉంటుంది. అడ్వకేట్‌కు అప్పగించిన పనులు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు అప్పగించిన పనులు నిర్లక్ష్యానికి గురికాకుండా, వాటి పనితీరుని, పురోగతిని పరిశీలిస్తారు. అవివాహితులైన వారు అనేక సంబంధాలు చూసి విసిగిపోతారు. ఒదిగి ఉంటే సంబంధాలు కుదురుతాయి. జ్యోతిష్యాన్ని, తత్సంబంధమైన శాస్త్రాలను నమ్ముతారు. వాటి ద్వారా ప్రయోజనం పొందగలుగుతారు. కుటుంబ పురోగతిలో కొన్ని ఒడిదుడుకులు ఏర్పడుతాయి. వాటిని పరిష్కరించడానికి ఎక్కువగా శ్రమిస్తారు. వైరివర్గం నైతికధర్మాలకు తిలోదకాలు ఇచ్చి మిమ్ములను అప్రతిష్టపాలు చేయడం ఒక్కటే మార్గంగా ప్రయత్నాలు చేస్తారు. అయితే ముందస్తుగా మీరు తీసుకున్న జాగ్రత్త వల్ల వాటి ప్రభావం ఉండదు. నూతన గృహం ఏర్పడుతుంది లేక అపార్ట్‌మెంట్ అయినా కొనుగోలు చేస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నవారికి, ప్రభుత్వఉద్యోగం కన్నా మంచి ఉద్యోగం అందివస్తుంది. శక్తిసామర్థ్యాలు ఉండి కూడా సరైన గుర్తింపు రాలేదన్న భావన మీ మనోవేదనకి కారణం అవుతుంది. లంచాలు పోసి గుర్తింపు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. లంచాలు పెట్టనిదే ఏ ఉద్యోగం రాదనీ నిర్ణయించుకుంటారు. గత అనుభవాలను నుండి నేర్చుకున్న పాఠాలు, విషయాలు మీకెంతగానో ఉపయోగపడతాయి. విశ్రాంతిని, సౌకర్యాలను పక్కనబెట్టి విశేషంగా కృషిచేస్తారు. పరిస్థితులు కూడా అలాగే ఉంటాయి. జ్యేష్ఠ సంతానం వల్ల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం అవరిస్తాయి.

ఉద్యోగంలో బదిలీలు ఉంటాయి. సహోద్యోగులతో విభేదాలు, వివాదాలు సంభవిస్తాయి. ఉన్నంతలో విలాసవంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకుంటారు. ముద్రణ, ప్రచురణ వ్యాపారాలు లాభిస్తాయి. లీజులు, లైసెన్సులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. మధ్యవర్తిత్వం చేయడం వల్ల లాభం పొందుతారు. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాల మీద దృష్టిని సారించి లాభాలు గడిస్తారు. భూమి కొనుగోలు, అమ్మకాలవల్ల లబ్ధి పొందుతారు. అందుకు సంబంధించిన అంశాలపట్ల గోప్యంగా ప్రవర్తిస్తారు. భాగస్వామ్య వ్యాపారాల్లో నమ్మకద్రోహం ఎదురుకావచ్చు, జాగ్రత్త వహించండి. ఆరోగ్యం సహకరించినా మధ్యమధ్యలో చిన్నచిన్న అవాంతరాలు ఉంటాయి. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏమాత్రం లాభం కలుగదు. ఫిక్స్‌డ్ డిపాజిట్స్ మీద వచ్చిన ఆదాయాన్ని ఒక ముఖ్య కార్యం నిమిత్తం పొదుపు చేస్తారు. రిటైల్ మార్కెటింగ్ బాగుంటుంది. సినీపరిశ్రమ, టీవిపరిశ్రమలకు సంబంధించిన అంశాలు కలిసి వస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగస్వాముల మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుతాయి. అగ్రిమెంట్ల విషయంలో విభేదాలు ఏర్పడి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎంత జాగ్రత్త వహించినా నిర్మాణసంబంధమైన పనుల్లో లోపాలు ఏర్పడుతాయి. శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. సంతానం యొక్క ఆదరణ బాగుంటుంది. వాళ్ళ బాధ్యతలను వాళ్ళు సక్రమంగా నిర్వహిస్తారు. ఇది మీకు సంతోషం కలిగించే అంశంగా మిగులుతుంది. సంతానం కళా, సాంస్కృతిక, క్రీడారంగాలలో రాణిస్తారు. మీపట్ల జరుగుతున్న అన్యాయాన్ని సహించరు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎదుర్కొంటారు. గతంలో మాదిరి మెతక వైఖరి అవలంభించరు. మౌనంగా ఉండి మీరు అనుకున్న కార్యక్రమాలను అమలు పరుస్తారు. విభేదాలను మనసులో దాచుకుని మీ ఇబ్బందులకు కారణమైన వ్యక్తులకు సరైన గుణపాఠం నేర్పుతారు. ఈ రాశి విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించడం, చెప్పదగిన సూచన. అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి. కాలం కఠినంగా ఉన్నా నిర్భయంగా మీ కార్యక్రమాలను, ఫలితం ఆశించకుండా చేసుకుపోవడం చెప్పదగిన సూచన. జమాఖర్చుల వివరాలు, అందుకు సంబంధించిన పుస్తకాలు భద్రపరచండి. వంశపారంపర్య ఆస్తులు కొంతవరకు కలిసి వస్తాయి. లక్కీ డ్రాలు, ఫైనాన్స్ స్కీంల వల్ల నష్టపోతారు. ప్రభుత్వపరంగా రావలసిన బిల్లులు ఆలస్యంగా చేతికి అందివస్తాయి. అయితే సరైన సమయంలో ఆ ధనం చేతికి రావడం వల్ల ఊరట చెందుతారు. పెద్దలు, వృద్ధులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను గౌరవించి మసులుకుంటారు. అవసరాలు తీరాక పెద్దల్ని నిర్లక్ష్యం చేయలేదన్న మంచి పేరుని నిలుపుకుంటారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. అరిష్ట ఉద్వాసనకు అష్టమూలికా తైలంతో "నల్ల వత్తులతో" దీపారాధన చేయండి. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో స్నానం చేయడం (తలస్నానం చేయరాదు) వలన సర్పదోషాలు తొలగిపోతాయి. అవివాహితులైన వారికి వివాహం జరగడానికి కొద్దిపాటి అవకాశాలు ఉన్నాయి. కొన్ని విషయాలలో రాజీపడనంత కాలం వివాహం కష్టమే. సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది. స్టేషనరీ, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, తోలు ఉత్పత్తులతో చేసే వ్యాపారాలు, లోహపు, హెర్బల్స్ వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాలు న్యాయపరంగా

చేసే వారికి ఎలాంటి లాభాలు రావు. పండ్లు, పూలతోటలకు సంబంధించిన వ్యాపారాలు బాగుంటాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఈ రాశిలో జన్మించినవారికి ఏలిననాటి శని నడుస్తుంది కావున 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, 11 మంగళవారాల పాటు ఆంజనేయస్వామి వారికి వడమాల సమర్పించి, ప్రసాదం పంచిపెట్టాలి, ప్రతినిత్యం కాలభైరవాష్టకం పారాయణం చేయాలి. ఈ రాశివారు అఘోరపాశుపత హోమం చేయించడం చెప్పదగిన సూచన.

**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ ధనుస్సు రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. మీకు నచ్చిన వ్యక్తితో వివాహం జరుగుతుంది. చదువుకున్న విద్యకు, మీకున్న సామర్థ్యానికి విరుద్ధంగా ఇతర రంగాలలో ప్రవేశించాలని మీపై కొందరు ఒత్తిడి చేస్తారు. మీకు ప్రవేశంలేని రంగాలలో కాలు పెట్టకూడదని మీరు గట్టిగా నిర్ణయించుకుంటారు. మీరు అనుకున్న విధంగానే మీకు ఇష్టమైన రంగంలో ప్రవేశిస్తారు. పోటీపరీక్షలలో విజయం సాధించి, మీ జీవితాశయం నెరవేర్చుకుంటారు. మీ పేరుమీద స్థిరాస్తుల విలువ చాలా పెరుగుతుంది. వ్యాపారవ్యవహారాలు, విద్యాసంస్థలు, ఫిజియోథెరపి సెంటర్లు, గృహనిర్మాణ సంబంధమైన వస్తువులు, సామాగ్రికి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. శ్రమకు తగ్గ ఫలితాన్ని పొందగలుగుతారు. అయినవాళ్ళతో, ఆత్మీయులతో విరోధాలు వస్తాయి. అవసరం తీరగానే అందరినీ వదిలేసి, మీ దారి మీరు చూసుకున్నారన్న అపఖ్యాతి, అపనిందలు వస్తాయి. సంతాన సంబంధమైన విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వాళ్ళ చదువుకు కన్నా, వాళ్ళు నడుస్తున్న దారి మంచిదా ? కాదా ? అని ఎక్కువగా దృష్టి పెడతారు. కుటుంబంలో అనైక్యత, అనారోగ్యాలు ఇబ్బంది పెడతాయి. ఆదాయం బాగా ఉన్నప్పటికీ పొదుపు చేయటం కష్టమవుతుంది. వివాహాది శుభకార్యాలు కుదురుతాయి. మీ సహకారం వల్ల ఒక పునర్వివాహం జరుగుతుంది. ఎక్కడా తలవంచకుండా రాజీలేని జీవితాన్ని గడుపుతారు. అడ్మినిస్ట్రేషన్ పదవుల్లో ఉన్నవారికి, అధికారంలో ఉన్న వారికి ఇతరులకు సహాయం చేసే అవకాశం లభిస్తుంది. బంధుత్వాలతో సంబంధం లేకుండా నిష్కల్మషమైన అభిమానం ఎక్కడ ఉంటుందో అదే మిమ్మల్ని ఆకర్షిస్తుంది. మీ ఇంట్లోకానీ, వ్యాపారప్రదేశాలలోకానీ దైవికం అనే పొడితో ధూపం వేయటం వలన చీడ, పీడ బాధలు తొలగి ప్రశాంతత ఏర్పడుతుంది. విదేశాలకు వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగానికి సంబంధించి అపాయింట్‌మెంట్ ఆర్డర్, అధికార పత్రాలు చేతికి వస్తాయి. ప్రతిరోజూ, ప్రతినిత్యం నాగసింధూరాన్ని ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సర్పదోష నివారణ చూర్ణముతో స్నానం చేయటం చాలా మంచిది. జీవితభాగస్వామితో చాలావరకు సర్దుకుపోతారు. ఇబ్బందులు, అవమానాలు ఎదురైనా మౌనంగా భరిస్తారు. మీ ఆత్మగౌరవాన్ని, మీ వ్యక్తిత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడడం వల్ల మనసుకు చాలా బాధ

**దుర్జనుడితో స్నేహం ప్రాతఃకాలపు నీడలాగా, మొదట పద్ధతిగా ఉండి క్రమంగా క్షీణిస్తుంది.**

కలుగుతుంది. ఇక కలిసి ఉండడం సాధ్యం కాదని నిర్ణయించుకుంటారు. చట్టపరంగా విడిపోవాలని నిశ్చయించుకుంటారు. (ఇది కొంతమంది విషయంలోనే జరుగుతుంది. అందరికి వర్తించదు.) సంతానప్రాప్తి కోసం 8 మంగళవారాలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పాలాభిషేకం చేయించండి, మంచి ఫలితాలు కలుగుతాయి. మీ సంతానానికి కలలో కూడా ఊహించని విశ్వవిద్యాలయంలో సీటు లభిస్తుంది. సాంకేతికవిద్యలో రాణిస్తారు. ఐఐటి, ఎం.బి.బి.ఎస్ లలో ఫ్రీ సీటు లభిస్తుంది. కార్యాలయంలో అధికారుల వేధింపు ఎక్కువవుతుంది. ఇబ్బందులు నాగాస్త్రం వలే మీదకు వస్తాయి. "శ్రీకృష్ణుని దయతో అర్జునుడు బయటపడినట్లు" దైవానుగ్రహంతో మీరు బయటపడతారు. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించండి. పూర్వీకుల స్థిరాస్తుల విషయంలో కొత్త సంగతులు వెలుగు చూస్తాయి. అవి మీకు లాభిస్తాయి. క్రీడా, సాంస్కృతికరంగాలలో మంచి ఫలితాలు సాధిస్తారు. తల్లిదండ్రులు పెద్దలు సంతోషించే విధంగా వాళ్ళ మాటను గౌరవిస్తారు. జరిగిన పొరపాట్లు మళ్ళీ జరగకూడదని గట్టి నిర్ణయం తీసుకుంటారు. విలువైన ఆభరణాలు, విలువైన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. పురుషులతో సమానమైన హక్కులకోసం పోరాడతారు. పురుషాధిక్యతను అంగీకరించరు. దేవాలయాలకు, సామాజిక సేవాకేంద్రాలకు విరాళాలు ఇస్తారు. అమ్మాయి పెళ్ళికి సంబంధించి ఓ మంచి సంబంధం దగ్గరి వరకు వచ్చి చేజారిపోతుంది. పోయిన వాటి గురించి కాకుండా రావలసిన వాటి గురించి ఆలోచిస్తారు. లక్ష్మీచందనంతో, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. మహాతీర్థం పొడితో సిద్ధగంధంతో మీ ఇష్టమైన దేవుళ్ళకు, దేవతలకు అభిషేకం చేయండి, మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. సెల్ఫ్ డ్రైవింగ్ నేర్చుకోవాలనుకున్న మీ కోరిక నెరవేరుతుంది. ఇతర భాషల్లో పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారు. జనరల్ నాలెడ్జ్ బుక్స్ చదువుకుంటారు. ప్రతిష్ఠాత్మకమైన జాతీయస్థాయి పోటీపరీక్షలలో నెగ్గి, అధికారం కలిగిన ఓ ఉద్యోగాన్ని సంపాదిస్తారు. నిత్యం సుగంధ సిద్ధ గంధాక్షితలతో అందరి దేవతలకు, అందరి దేవుళ్ళకి, మీ ఇష్టదైవానికి చక్కగా పూజ చేసుకోండి. అమ్మవారికి పూజల్లో పరిమళగంధాన్ని ఉపయోగించండి. ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించడానికి కాలం అనుకూలంగా వుంది. అవివాహితులైన స్త్రీలకు మంచి సంబంధం కుదురుతుంది. కొంతమందికి విదేశాలకు వెళ్ళే అవకాశం కూడా వస్తుంది. విదేశాలలో ఉన్నవారికి గ్రీన్‌కార్డ్ లభించే సూచనలు ఉన్నాయి. పోలీస్ ఆఫీసర్‌గా రాణించాలనుకునే వారి ఆశ నెరవేరుతుంది. స్వగృహ నిర్మాణ అనే కల నెరవేరుతుంది. వ్యాపార వ్యవహారాల్లో ఉన్నవారికి బాగా కలిసి వస్తుంది. ఒకప్పుడు ఎంతో కష్టపడ్డ జీవితం ఈ రోజు చిగురించిన చెట్టులాగా కళకళలాడుతుంది. మీ వైభోగాన్ని చూసి మనస్ఫూర్తిగా సంతోషించే ఒక జీవి శాశ్వతంగా దూరం కావడం మీ మానసిక వేదనకు కారణమవుతుంది. నిర్వేదం, నిరుత్సాహం ఆవరిస్తుంది. పరమేశ్వర సంకల్పానికి ఎదురీదలేమని మరోసారి గ్రహిస్తారు. ఈ జన్మలో చేసిన పూజలూ, పురస్కారాలు, వ్రతాలు, నోములు, దానాలు, ధర్మాలు ఏమై పోయాయి అనే సందేహం మిమ్మల్ని వెంటాడుతుంది. దీనికి ఎవరి దగ్గరా సరియైన సమాధానం లభించదు. వ్యాపారపరంగా అనేక రకాల అవకాశాలు కలిసివస్తాయి. నూతన బ్రాంచీలు ఏర్పాటుచేస్తారు. అందరినీ మీ కనుసన్నలలో ఉంచుకో గలుగుతారు. పైకి ఎంతో గంభీరంగా కనబడుదుతున్నా, మీ మనసులో ఉన్న బాధ బలహీనత ఎవరికీ కనబడదు. దొంగస్వామీజీలను, దొంగగరువులను నమ్మి మోసపోతారు. లా

చదువుకోవాలనుకున్న మీ కోరిక నెరవేరుతుంది. మొత్తం మీద సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి. ఈ ధనుస్సు రాశిలో జన్మించిన వారికి ఏలిననాటి శని నడుస్తుంది. అందువల్ల 8 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించాలి, అఘోరపాశుపత హోమం చేయించాలి. జన్మరాశిలో సంచరిస్తున్న శని, ద్వితీయంలో సంచరిస్తున్న కేతువు, ఏకాదశంలో సంచరిస్తున్న గురువు, అష్టమ స్థానంలో నడుస్తున్న రాహువు, మధ్యమధ్యలో మారుతున్న గ్రహగతులు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆరోగ్యపరమైన విషయంలో జాగ్రత్తలు చాలా అవసరం.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

### తెల్లజిల్లేడు వత్తులు

శ్రీ గణపతి దేవుని అనుగ్రహం కలుగుతుంది. కోర్టువ్యవహారాలు, వివాదస్పద అంశాలు అనుకూలిస్తాయి. మానసిక అశాంతి, చిన్న చిన్న గొడవలు మనస్పర్ధలు పోతాయి. పోటీపరీక్షలలో విజయం. చేస్తున్న పనులలో కాలయాపన అంతరిస్తుంది. కార్యక్రమాలు స్తంభనలో ఉంటే ఆ స్తంభన పోతుంది. ఋణం లభిస్తుంది. ప్రభుత్వపరంగా వ్యక్తులపరంగా రావలసిన ప్రయోజనాలు దక్కుతాయి. శత్రుపీడ, నరదృష్టి తొలగిపోతుంది.

### లక్ష్మీతామర వత్తులు

ప్రధానంగా ధనాకర్షణ, అదృష్టప్రాప్తి, లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. స్థిరాస్తులకు ముప్పు ఉండదు. ఋణంగా ఇచ్చిన ధనం తిరిగి వస్తుంది. సువర్ణలాభం, భూలాభం కలుగుతుంది. అన్ని విషయాల్లోనూ అదృష్టానికి దగ్గరగా, మంచికి, శుభానికి దగ్గరగా జీవితం నడుస్తుంది.

### అరటినార వత్తులు

సంతాన పురోగతికి, అరిష్ట ఉద్వాసనకు విఘ్నాలు నశించడానికి, ప్రభుత్వపరమైన పనులు అనుకూలించడానికి, నిష్కారణ శత్రుత్వాలు పోవడానికి, ఆకర్షణ కలగడానికి వీటితో దీపారాధన చేయాలి. పెళ్ళిచూపులు, చర్చలు జరుగుతున్నప్పుడు వీటితోనే దీపారాధన చేయడం మంచిది.

### ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులను తయారు చేస్తారు. ఈ వత్తలు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలో ఈ వత్తులతో దీపారాధన చేయటం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వందవత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యివత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటివత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.



# 2018-2019 లో మకరరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 8 | వ్యయం - 14 | రాజ - 4 | అవ - 5 |

**ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం 1, 2, 3, 4 పాదములు, ధనిష్ఠ 1, 2 పాదముల యందు పుట్టినవారు "జో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.**

## 2018-2019 సంవత్సర ఫలితములు

**మకరరాశి :** ఈ మకరరాశివారికి ఈ సంవత్సరం అనుకూలంగా ఉంటుంది. వ్యయంలో శనిగ్రహ సంచారం, దశమ, ఏకాదశంలో గురుగ్రహ సంచారం, సప్తమంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ప్రతిపనికి ఎంతో కష్టపడితే గానీ ఫలితం లభించదు. జ్యేష్ఠ సంతానం వల్ల చికాకులు ఏర్పడతాయి. ఆర్థికపరిస్థితి సర్దుబాటుతోనే నడుస్తుంది. మీరు అనుకున్న కార్యక్రమాలకు మీరు అనుకున్న బడ్జెట్ దాటిపోతుంది. కుటుంబపరంగా ఆర్థికభారం అధికం అవుతుంది. వృద్ధులు, పెద్దల సంక్షేమానికి ఎక్కువగా ఖర్చు చేయవలసి వస్తుంది. విద్య, పోటీపరీక్షలు, విదేశీయానం, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గ్రీన్‌కార్డ్ కోసం ప్రయత్నం చేసే వారికి సానుకూల ఫలితాలు వస్తాయి. సంతాన పురోగతి కోసం గట్టిగా ప్రయత్నిస్తారు. వాళ్ళను మంచి మార్గంలో పెట్టడానికి సన్నిహితుల సహాయసహకారాలు తీసుకుంటారు. పిల్లలు అనుకున్న పురోగతి సాధిస్తారు. మీ సంతానంలో ఒకరు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు, మంచి ఉద్యోగం సాధిస్తారు. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరిగినా వాటిని అమ్మడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి విషయంలోనూ ఇంట్లో వాళ్ళ జోక్యం అధికం అవుతుంది. జోక్యానికి అడ్డుకట్ట వేస్తే విభేదాలు, తగాదాలు, ప్రశాంత వాతావరణం లోపిస్తుంది. అందుకే నూటికి 90% మీరే సర్దుకుపోతారు. బలవంతులు, సమర్థులు అని నమ్మి కొంతమందితో కలిసి మీరు చేసే వ్యాపార వ్యవహారాలలో చేదు అనుభవాలు ఎదురవుతాయి. సంస్థ పూర్తిగా దివాళా తీయకముందే తెలివిగా తప్పుకుంటారు. మీరు ఊహించనటువంటి వ్యాపారంలోనే లాభాలు వస్తాయి. ఎంతోకాలంగా అనుకుంటున్న గృహనిర్మాణం ఈ సంవత్సరం ముడిపడుతుంది. ముఖ్యమైన సభలలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రజాసంబంధాలు పెంచుకుంటారు. బరువైన బాధ్యతలను దించుకోగలుగుతారు. వివాహాది శుభకార్యాల విషయంలో మీ మనోవాంఛ నెరవేరుతుంది. అవివాహితులైనవారికి ఈ సంవత్సరం వివాహకాలం. కొన్ని సంబంధాలు దగ్గర వరకు వచ్చి ఆగిపోయినా చివరకు మంచి సంబంధమే కుదురుతుంది. శుభకార్యాలకు మీరు ఊహించిన

దానికంటే రెట్టింపు ఖర్చు అవుతుంది. చేబదుళ్ళు, ఋణాలు తప్పనిసరి అవుతాయి. నూతన వ్యాపారం నెలకొల్పడానికి బ్యాంక్ ద్వారా భారీ రుణం కోసం ప్రయత్నిస్తారు, రుణాలు మంజూరు అవుతాయి. భాగస్వామ్య వ్యాపారంలో జరుగుతున్న మోసాలను గ్రహించి నమ్మకద్రోహులను సాగనంపుతారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. ఇతరుల పేరుమీద చేసే వ్యాపారాలు మీరు చేసే బినామి వ్యాపారాలు లాభిస్తాయి. వ్యాపారసంస్థలను విస్తరింపజేయటమే ధ్యేయంగా దివారాత్రులు కష్టపడతారు, అనుకూల ఫలితాలు సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో మీ షేర్లు తగ్గించుకుంటారు. కోళ్ళ ఫారాలు, పశువుల పెంపకం, ఫారిన్ కొలాబరేషన్ కంపెనీలతో లావాదేవీలు మొదలగునవి లాభిస్తాయి. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగుతుంది. అంతరాత్మసాక్షికి విరుద్ధంగా ఇష్టంలేని వ్యక్తులతో కలిసి పని చేయవలసి వస్తుంది. అక్కడ కూడా మీ శక్తిసామర్థ్యాలు గుర్తించబడతాయి, ప్రఖ్యాతి లభిస్తుంది. అయితే ఇదంతా మీ మనస్సుకి నచ్చని విషయం. ఈ పోటీ ప్రపంచంలో నిలద్రొక్కుకోవడానికి, కుటుంబాన్ని పోషించుకోవడానికి ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టిపునాది వేయడానికి అందుకు అవసరమైన ధనం కోసం సిద్ధాంతాలని ఫణంగా పెట్టవలసి వస్తుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. నిరుద్యోగులైనవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. లోహపు వ్యాపారాలు, స్టేషనరీ వ్యాపారాలు, హోటల్ వ్యాపారం, మద్యం, మాంసం, ఆహారధాన్యాలు, నూనెకు సంబంధించిన వ్యాపారాలు మొదలైనవి కలిసి వస్తాయి. విడిపోవాలని నిర్ణయించుకున్న భార్యాభర్తలు చట్టపరంగా విడిపోవడం జరుగుతుంది. కొంతమంది విషయంలో పెళ్ళి చేదు అనుభవంగా మారుతుంది. ద్వితీయ వివాహయత్నాలు ఫలిస్తాయి. చేజారిపోయిందనుకున్న ఒక ఆస్తి తిరిగి మీ చేతికి వస్తుంది. మీరు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తిస్తారు. ప్రేమానురాగాలతో మీ పట్ల ప్రవరిస్తారు. ఈ రకమైన సంఘటనలు మీ భావోద్వేగానికి, మానసిక ఉల్లాసానికి కారణం అవుతాయి. విహారయాత్రలు, తీర్థయాత్రలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఎక్కువగా ఆకర్షితులవుతారు. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం లాభిస్తుంది. సమాజంలో ఉన్నతస్థాయి కలిగి మహోన్నతమైన భావాలు కలిగిన వ్యక్తులతో కొంతకాలం కలిసి పనిచేస్తారు. వాళ్ళకు మీరు సన్నిహితులు అవుతారు. ఇది మీకు ఎంతో సంతృప్తికరంగా మారుతుంది. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధ్యమే అని కాలం మరోసారి రుజువు చేస్తుంది. ప్రతిరోజు "నాగసింధూరంలో నీళ్ళు కలిపి నుదుటన ధరించడం వలన నరదిష్టి తగలకుండా ఉంటుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. విద్యార్థినీ విద్యార్థులు అప్లికేషన్స్ పెట్టేటప్పుడు జత చేయవలసిన కాగితాల విషయంలో జాగ్రత్త వహించాలి. విద్యార్థినీవిద్యార్థులు "మేధాదక్షిణామూర్తి" రూపు ధరించాలి. చట్టపరమైన చిక్కుల్లో ఉన్న మీ సన్నిహితులను కాపాడవలసిన బాధ్యత మీపై పడుతుంది. స్నేహితుల కోసం, సన్నిహితుల కోసం, బంధువుల కోసం మీ ధనాన్ని, పరపతిని ఉపయోగించవలసి వస్తుంది. స్థాయి తక్కువ మనుషులతోటి, కర్కోటకులతోటి వ్యవహారాన్ని నడిపించవలసి వస్తుంది. మీరు చెప్పిన జాగ్రత్తలు మొత్తం తుంగలో త్రొక్కినందుకు తగిన ఫలితమే లభించిందని మీ వాళ్ళు బాధపడతారు. లంచాలు ఇవ్వడం మీకు ఇష్టం లేకపోయినా సమాజంలో అదొక భాగం అవుతుంది. మీ వేదనకు కారణం అవుతుంది. మీ క్రియేటివిటీతో రూపొందించిన సీరియల్స్, డాక్యుమెంట్స్ మంచి ఆదరణకు నోచుకుంటాయి. కార్యాలయాల్లో ఇతరుల అసమర్థత మీ

పాలిట వరం అవుతుంది. ముఖ్యమైన బాధ్యతలు, అధికారాలు మీ చేతికి అప్పగించబడతాయి. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఆయుర్వేద వైద్యం వల్ల ఉపశమనం లభిస్తుంది. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగంలో అధిక శ్రమ, అబద్ధాలు చెప్పి పని తప్పించుకునే సిబ్బంది వలన ఇబ్బంది కలుగుతుంది. కొన్ని సందర్భాలలో విశ్రాంతికి సమయం ఉండదు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు. సమయానికి ఆహారం, నిద్ర అవసరం అని గ్రహిస్తారు. కానీ ఆచరణలో పెట్టలేరు. అనుకున్న పురోగతి సాధిస్తారు, శుభకార్య చర్చలలో ఫలప్రదమైన ఫలితాలు వస్తాయి, అయితే మంచి అవకాశాలు వచ్చినా సంతృప్తిపడని ఇంట్లో వాళ్ళతో మీకు ఇబ్బందులు వస్తాయి. మీరు తెచ్చిన సంబంధాలు ఇంట్లో వాళ్ళకు నచ్చవు. సొంతవాళ్ళుగా భావించిన వ్యక్తులు మీ దగ్గర రహస్యాలను దాచటం మీ కోపానికి కారణం అవుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో భూమి, వాహన సంబంధమైన విషయాలు కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలు లాభిస్తాయి. గతంలో ఆగిపోయిన ఒక అమ్మకం వల్ల ప్రస్తుతం లాభం పొందుతారు. ఆశించిన వాటిపై అంతగా లాభాలు రావు. యాదృచ్ఛికంగా చేసిన కార్యక్రమాల వల్ల ప్రయోజనాలు ఎక్కువగా వస్తాయి. గతంలో మీపై వచ్చిన ఆరోపణల తాలూకు కోర్టుకేసులలో మీకు సానుకూలంగా తీర్పు వస్తాయి. దీనివల్ల మీకు రావలసిన ఒక పెద్ద ప్రయోజనం దక్కుతుంది. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి కోట్ల కొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభ సమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. స్త్రీ సంతానం పట్ల విశేషమైన ప్రేమ చూపుతారు, ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతారు. దీనికి మీ బంధువుల నుంచి నిరసన వ్యక్తం అవుతుంది. వాళ్ళ ఈర్ష్యాద్వేషాలు స్పష్టంగా బయటపడతాయి. అయినవాళ్ళతో సంబంధాలు చేసుకోవాలన్న మీ నిర్ణయాన్ని మార్చుకుంటారు. విందువినోదాలకు కొంతకాలం దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు, క్రమశిక్షణా యుతమైన పద్ధతులలో నడుచుకుంటారు. మీలో వచ్చిన మార్పుకు కుటుంబ సభ్యులలో ఆనందం వెల్లివిరుస్తుంది. వెన్నునొప్పి, కీళ్ళనొప్పులు ఇబ్బంది కలిగించవచ్చు. చిన్నచిన్న కలహాలు ఆత్మీయుల మధ్య విభేదాలు చికాకు కలిగిస్తాయి. మహత్తరమైన కార్యాలు సాధించడానికి మహోన్నతమైన వ్యక్తుల సహకారం అవసరం లేదని సామాన్యులతో కలిసి ఆ కార్యాలను సాధించవచ్చని నిరూపిస్తారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైనా వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. రాజకీయ ఎదుగుదల సంతృప్తికరంగా ఉంటుంది. కుల, మత, వర్గ, వైషమ్యాలు పరోక్షంగా లాభిస్తాయి. అభిమానించి నెత్తిన పెట్టుకున్న పెద్దలు నిష్కారణంగా దూరంగా ఉంచుతారు.

ఎందుకు దూరంగా ఉంచారో ? కారణాలు తెలియక మనోవేదనకు గురి అవుతారు. మీలో పట్టుదల, ప్రతీకారవాంఛ పెరుగుతుంది. ఎవరి సహకారం లేకుండానే పురోగతి సాధించాలని నిర్ణయించుకుంటారు. ఆత్మీయులతో చిన్న చిన్న వ్యక్తులతో కలిసి వ్యాపారకూటమిని ప్రారంభిస్తారు. మీ తెలివితేటలూ, కృషి వల్ల వ్యాపారం వృద్ధి చెందుతుంది. అందరి కళ్ళూ మీ వైపే ఉన్నాయని గ్రహించండి. ఏ చిన్న పొరపాటు చేసినా పెద్ద స్థాయిలో పరిహారం చెల్లించుకోవాల్సి ఉంటుందని గ్రహించండి. ఉన్నతస్థానంలో ఉన్న స్త్రీల వల్ల లాభపడతారు. సహోదర సహోదరీ భావంతో కొందరు స్త్రీలు మీకు చేసిన మేలు వక్రించబడుతుంది. ప్రైవేటు కంపెనీలో పనిచేసేవారు తరుచూ ఉద్యోగం మారవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిపరంగా స్థిరత్వం ఉండదు. అయితే ఈ నేపథ్యంలో కొన్ని మంచి అవకాశాలు కలిసివస్తాయి. తల్లిదండ్రులు, పెద్దల పట్ల ఎంత విధేయతగా ఉన్నా వాళ్ళు చెప్పిన పనులన్నీ చేసినా వాళ్ళ అభిమానాన్ని సంపూర్ణంగా పొందలేకపోతారు. ఇది మీ మానసిక అసంతృప్తికి కారణం అవుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యాపరంగాను, పోటీపరీక్షలలోను వాళ్ళ పురోగతి బాగుంటుంది. సంతాన పురోగతికి విశేషంగా ధనాన్ని ఖర్చు పెడతారు. దైవం మేలు చేస్తాడు. సంతాన విషయంలో మీ ఆశలు నెరవేరుతాయి. సంతానంలో ఒకరు అక్కరకు వస్తారు, మరొకరి సంపాదన మొదలవుతుంది. కుటుంబంలో బంధువుల అతి జోక్యానికి అడ్డుకట్టవేస్తారు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉండటానికి అధికంగా శ్రమిస్తారు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగా ఉన్నప్పటికీ లిఖితపూర్వక ఒప్పందాలకు నోచుకోవు. పూర్తి అయ్యాయి అనుకున్న పనుల విషయంలో మళ్ళీ చర్చలు, వివాదాలు, వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. ఆత్మీయవర్గంతో ఘర్షణలు పడకూడదని ఎంతగానో ఓర్పు వహిస్తారు. అయినా మీ సహనానికి పరీక్షలు ఏర్పడతాయి. ఘర్షణలు అనివార్యం అవుతాయి. సహోదరవర్గంలో ఒకరు మీకు అండగా నిలుస్తారు. వ్యాపార సంబంధమైన లావాదేవీలలో మీ భాగస్వాముల తొందరపాటు వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. శక్తిసామర్థ్యాలు ఏమాత్రం లేని, పనికిమాలిన వ్యక్తులు రాజకీయ పరపతి వల్ల అర్హత లేని ప్రయోజనాలు పొంది మీపై పెత్తనం సాగిస్తారు. ఇది మీకు ఇబ్బంది కలిగించే అంశంగా మారుతుంది. ఆత్మీయులు లేక రక్తసంబంధీకులతో విరోధం పెరిగి తెగతెంపులు చేసుకునే పరిస్థితులు ఏర్పడతాయి. పాదాలు, మోకాళ్ళ నొప్పులు మొదలైన కీళ్ళ రోగాలు ఇబ్బంది పెట్టవచ్చు. శ్రమించినవాడికి, దొంగకు ఒకే విధమైన సన్మానం లభించడం మీరు సహించలేరు. మీకు లభించిన కీర్తిని, ప్రయోజనాన్ని త్యాగం చేస్తారు. అసమర్థులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడిచి వెళ్ళడమే మేలు అని భావిస్తారు. మీరు నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వడం మీ వల్ల కాని పని అని గ్రహిస్తారు. ఎదుటివాళ్ళ వ్యూహం, మనస్సు గ్రహించి ఎత్తులకు పై ఎత్తులు వేస్తారు. మీ పంతం నెగ్గించుకుంటారు. రాజకీయంగా మీ వల్ల నష్టపోయామని భావించిన వ్యక్తులు మిమ్మల్ని కొన్ని ఇబ్బందులకు గురిచేస్తారు. రాజకీయంగా మీ వల్ల లాభం పొందినవారు కొండంత అండగా నిలుస్తారు. ఉద్యోగంలో స్థానచలనం సంభవిస్తుంది. కొత్త ప్రదేశంలో అయినా మీ ఉనికిని, స్థానాన్ని కాపాడుకోగలుగుతారు. పెద్దవాళ్ళతో, సమాజంలో పరపతి కలిగినవాళ్ళతో సత్సంబంధాలు ఏర్పడతాయి. చాలా సందర్భాలలో నిర్మొహమాటమైన మాటలు, చేతలు మిమ్మల్ని రక్షిస్తాయి. రాజకీయ, సామాజిక సేవారంగాలకు సంబంధించిన పదవులు లభిస్తాయి.

ప్రతిష్ఠాత్మకమైన సదస్సులు, విందులు నిర్వహించి, సమావేశాలు నిర్వహించి మీ కార్యదక్షతను నిరూపించుకుంటారు. సహకరించని కుటుంబసభ్యులను పట్టించుకోకుండా పొదుపు చేస్తారు. అమ్మకాలు, కొనుగోళ్ళకు సంబంధించిన వ్యవహారాలు ముడిపడతాయి. అనూహ్యమైన మంచి ఫలితాలు వస్తాయి. మిమ్ములను ఇబ్బందిపాలు చేస్తూ శత్రువర్గానికి మీ ఆత్మీయవర్గమే వెన్నుదన్నుగా నిలుస్తుంది. ఇందువల్ల కొందరితో శాశ్వత విరోధం తప్పదు. వ్యాపారస్తులకు నూతన జి.ఎస్.టి విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకు పరుస్తాయి. సంవత్సర ప్రథమార్ధం కన్నా ద్వితీయార్ధం చాలా బాగుంది. విదేశాలలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆశించిన లాభాలు, ఫలితాలు మీకు చేతికి అందుతున్న వేళ స్వార్థపరులు మీకు సన్నిహితంగా మెలుగుతారు, చాలా జాగ్రత్త వహించండి. భాగస్వాముల పనితీరుని ఒక కంట కనిపెడుతూనే ఉంటారు. వారిలో లోపం కనపడినప్పుడల్లా హెచ్చరికలు జారీ చేస్తుంటారు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ వ్యవహరించరు. పరిస్థితులు బేరీజు వేసుకుని సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకుని లాభపడతారు. ఎక్కువ జీతం ఇచ్చి నమ్మకమైన అనుచరులను నియమించుకుంటారు. బంగారం, వెండి, విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. వాయిదా పద్ధతిలో అవసరం లేకపోయినా కొన్ని వస్తువులు కొనుగోలు చేస్తారు. ఇతరులు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవుతాయి. ఇదే సమస్యగా మారుతుంది. డబ్బులు వసూలు చేసుకోలేరు, వారిపై చర్య తీసుకోలేరు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అగ్రిమెంట్స్ పూర్తవుతాయి. నూతన లైసెన్సులు లభిస్తాయి. పాల ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారులకు అనుకూలంగా ఉంది. ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులకు మధ్యస్థంగా ఉంది. ఇంటర్నెట్ సెంటర్, వైద్య పరికరాలు అమ్మే వ్యాపారులకు అనుకూలంగా ఉంది. సందర్భోచిత నిర్ణయాలు తీసుకుని మీ పెద్దరికాన్ని కాపాడుకుంటారు. సహోదరసహోదరీ వర్గంతో సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. వాళ్ళ అవసరాలకు సహాయపడతారు. పెద్దలు, తల్లిదండ్రుల పట్ల మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తారు. అధిక శ్రమ చేస్తారు. మీరు ఊహించని పరిణామాలు ఏర్పడడం వల్ల ప్రత్యర్థుల వ్యూహం వల్ల అంతగా లాభాలు రావు, అయినప్పటికీ మరో రూపంలో ధనం వస్తుంది, ఆ లోటు పూడుస్తుంది. కార్యాలయంలో టీం స్పిరిట్‌తో పనిచేసి మంచి ఫలితాలు సాధించి ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు. పోస్ట్ పెయిడ్ చెక్కులు వివాదస్పదం కాకుండా జాగ్రత్త వహించండి, ఫైనాన్స్ స్కీంలకు, లక్కీడ్రాలకు దూరంగా ఉండండి. “స్వార్థం” అనే రెండు అక్షరాల విషపు మాట పవిత్రమైన స్నేహాన్ని విధ్వంసం చేస్తుంది. స్నేహానికి కొత్త భాష్యాలు, వక్రభాష్యాలు చెబుతుంది. స్నేహమంటే వ్యాపారమని, స్వార్థమని తేల్చి చెబుతుంది. ఈ రకమైన అనుభవాలు మీ మనస్సును బాధిస్తాయి. స్నేహం అంటే భయం కలుగుతుంది. సంవత్సర ప్రథమార్ధంలో కుటుంబ సంబంధిత విషయాలు అసంతృప్తికి దారితీస్తాయి. గతంలో చెడ్డవారికి చేసిన సహాయానికి గాను ప్రస్తుతం బాధపడవలసి వస్తుంది. ఎవరితో సంబంధం లేకుండా మీరు చేసే ఎగుమతి-దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. ఈ రాశివారు ఈ సంవత్సరం అఘోరపాశుపత హోమం చేయుట చెప్పదగిన సూచన. అష్టమూలికా గుగ్గిలంతో ప్రతిరోజు ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశంలోను ధూపం వేయండి. నిత్యం సర్పదోష నివారణ చూర్ణముతో

సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు).

**స్త్రీలకు ప్రత్యేకం :**


ఈ మకరరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. వివాహాది శుభకార్యాలు ప్రారంభంలో విసుగు కలిగించినా మధ్యవర్తుల ప్రమేయంతో నిశ్చయం అవుతాయి. వివాహసంబంధమైన విషయాలలో మొండి పట్టుదల కాకుండా కొన్ని విషయాలలో అయినా సర్దుకుపోయే ధోరణి అవలంభించాలి. సంవత్సర ప్రారంభంలో ఆర్థికపరమైన విషయాలు మధ్యస్తంగా ఉన్నాయి. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. సంతాన విద్యావిషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. సంతాన పురోగతి బాగున్నా మరింత పురోగతి అవసరం అవుతుంది. సమాజసేవ చేసే అవకాశం కోసం ఎదురుచూస్తారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాసేవ చేసే అవకాశం దక్కుతుంది. దాచుకున్న ధనం, వ్యక్తిగత విషయాలు ఇతరులకు తెలియడం వల్ల చిక్కులు ఏర్పడుతాయి. అంతరంగిక రాజకీయాలు ఇబ్బందికి గురిచేస్తాయి. మీ మనోధైర్యం, నిబ్బరం చాలా మందికి ఆశ్చర్యం కలిగిస్తుంది. అందరికి మంచి చేసి చిన్న కారణం వల్ల విరోధం అవుతారు. కొన్ని సందర్భాలలో ఆధ్యాత్మిక విషయాల పట్లకూడా నైరాశ్యం, నిరాశ, కోపం కలుగుతాయి. వీటిని అదుపులో ఉంచండి, తప్పక దైవానుగ్రహం లభిస్తుంది. ప్రేమవివాహాలు పురిటిలోనే సంధికొడతాయి (ఇది కొంతమంది విషయంలో మాత్రమే). అవివాహితులకు వివాహకాలం. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతాయి. ప్రేమవివాహాల పట్ల మీకున్న భ్రాంతి తొలగిపోతుంది (కొంత మందికి మాత్రమే). విదేశాలలో ఉన్న వారికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. ప్రత్యక్షంగా లేక పరోక్షంగా కుటుంబానికి సహాయపడతారు. మీ సంపాదనలో కొంతభాగం దుబారాగా ఖర్చు అవుతుంది. చిన్న విషయాలను అయిన వాళ్ళు అపార్థం చేసుకోవడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. ఒకప్పుడు మిమ్మల్ని కించపరిచిన వాళ్ళు మీ సహాయం అర్థించే పరిస్థితి వస్తుంది. కక్ష్య సాధింపు చర్యలు చేపట్టక అందరితో మంచి అనిపించుకుంటారు. వాస్తవాలను నమ్మించడానికి అధికంగా శ్రమించాల్సి వస్తుంది. కార్యాలయంలో క్రమశిక్షణ లోపించడం మీకు ఇబ్బందిగా మారుతుంది. ఉద్యోగాలు మారుతారు. పోటీపరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగము సంపాదిస్తారు. కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి గోచరిస్తుంది. సంతాన విద్యా విషయమై ఖర్చు అధికంగా సూచిస్తుంది. యోగా, మెడిటేషన్, ప్రకృతివైద్యాల వల్ల అనుకున్న ప్రయోజనాలు సిద్ధించవు. స్వగృహం అనే కల నెరవేరుతుంది. కొద్దిపాటి విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. పాత ఋణాలు తీరుస్తారు, కొత్త ఋణాలు చేస్తారు. డాక్టర్‌లకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, మ్యారేజ్ బ్యూరోలు నడిపే వారికి కాలం అనుకూలంగా ఉంది. గైనకాలజీకి సంబంధించిన ఆరోగ్య సమస్యలు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. చీటీల వల్ల, ఫైనాన్స్ వ్యాపారం వల్ల నష్టపోతారు. స్త్రీల వల్ల కొన్ని సందర్భాలలో నిందలు, ఆరోపణలు రావచ్చు. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటారు. ఆత్మవిశ్వాసంతో, మనోధైర్యంతో చాలా విషయాలు పరిష్కరించుకోగలుగుతారు. దైవానుగ్రహంవల్ల కొన్ని కార్యక్రమాలు వాటికి అవే పూర్తి అవుతాయి. ప్రతి రోజూ ఆరావళి కుంకుమతో, లక్ష్మీ చందనంతో మహాలక్ష్మీ దేవికి పూజ చేయండి. మంచి ఫలితాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి.

అష్టమూలికా గుగ్గిలంతో ఇంట్లో ధూపం వేయండి. అన్నివిధాలా బాగుంటుంది. సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షాచూర్ణాన్ని కలిపి స్నానం చేయండి ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. ఐఐటి సీటు, మెడిసిన్ సీటు లభిస్తుంది. పోటీపరీక్షలలో కష్టపడి చదవకపోయినా అనుకూలమైన ఫలితాలు వస్తాయి. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండండి. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీమీద ప్రేమ లేకపోయినా మీ పేరు కలిసి వస్తుందని అన్ని విషయాల్లో మీ పేరుకు ప్రాధాన్యత ఇస్తారు. జీవితంలోకి ఆహ్వానించి, జీవితాంతం కలిసి ఉండాలని మీరు తలంచిన ఓ వ్యక్తి నిజస్వరూపం తెలుసుకుని మానసిక వేదనకు గురవుతారు. ఎవరిని నమ్మాలో ? ఎవరిని నమ్మకూడదో ? ఈ ఒక్క ప్రశ్నకు సమాధానం తెలిస్తే జీవితాంతం సుఖంగా ఉండవచ్చని భావిస్తారు. అందరినీ నమ్మాల్సిన పరిస్థితి, ఎవరినీ నమ్మలేని పరిస్థితి మిమ్ములను ఇబ్బంది పెడతాయి. ఈ భారం, ఈ బాధ్యత, ఈ ఐశ్వర్యం, ఈ సమస్యలు అవలీలగా ఎదుర్కొని మీకు అండగా ఉండాల్సిన ఒక జీవి శాశ్వతంగా దూరమై తీవ్రమైన మనోవేదనకు కారణమవుతుంది. జ్ఞాపకశక్తి కూడా మనిషికి ఒక శాపమే అని భావిస్తారు. విదేశాలలో ఉన్న మీ వాళ్ళు చిక్కుల్లో పడతారు. వాళ్ళ సమస్యల పరిష్కారానికి మీరు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. దైవానుగ్రహం వల్ల ఈ సమస్య తీరిపోతుంది. ఏది ఏమైనా జానెడు పొట్ట నింపుకోవడానికి ఇన్ని దేశాలు తిరగడం అవసరమా? ఎందుకు వీళ్ళు ఇలా చేస్తున్నారు ? వాస్తవాలను ఎందుకని గ్రహించడం లేదు ? అని పదే పదే బాధపడతారు. మీ బాధను వాళ్ళకు వ్యక్తం చేస్తారు. డాలర్స్ మోజులో ఉన్నవాళ్ళు మీ మాటలు పట్టించుకోరు. ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఏలిననాటి శని నడుస్తున్న కారణం చేత ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, అఘోరపాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**
**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

## ఓం నమోనారాయణ వత్తులు

సర్వదేవ నమస్కారం కేశవం ప్రతి గచ్ఛతి ఆకాశం నుండి జాలువారిని వర్షపు చినుకులు సముద్రంలోనే కలుస్తాయి. ఏ దేవునికి నమస్కరించినా అది శ్రీమన్నారాయణకే చెందుతుంది. ఓం నమోనారాయణ అని ఒక్కసారైన జపించి స్వామికి నమస్కరించి ఓం నమోనారాయణ వత్తులతో దీపారాధన చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. విద్య, ఆరోగ్యం, వివాహం, సిరిసంపదలు ప్రాప్తిస్తాయి. ఈ విషయాన్ని అనేక శాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు స్పష్టంగా చెప్పాయి. ఈ వత్తులతో దీపారాధన చేసి వైష్ణవదేవతా అనుగ్రహం పొందండి. వైష్ణవ దేవతలకు ఈ వత్తులతో దీపారాధన చేయటం చాలా మంచిది.



# 2018-2019 లో కుంభరాశి ఫలితములు

| ఆదాయం - 8 | వ్యయం - 14 | రాజ - 7 | అవ - 5 |
|---|---|---|---|

**ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం 1, 2, 3, 4 పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కుంభరాశికి చెందినవారు.**

# 2018- 2019 సంవత్సర ఫలితములు

**కుంభరాశి :** ఈ రాశివారికి ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది. ఏకాదశంలో శనిగ్రహ సంచారం, భాగ్య, దశమ స్థానాలలో గురుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. శని ఏకాదశంలో ఉన్న కారణం చేత ఆరు (6) సంవత్సరాల పాటు మీకు అఖండంగా కలిసివస్తుంది, అఘోరపాశుపత హోమం చేయించండి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆర్థికంగా కూడా బాగుంటుంది. తలపెట్టిన శుభకార్యాలు విజయవంతంగా పూర్తవుతాయి. ఉన్నత ఉద్యోగం లభిస్తుంది. స్థిరచరాస్తులు వృద్ధి చెందుతాయి. సంతానపరంగా చిక్కులు ఏర్పడినా వాటిని అధిరోహించగలుగుతారు. సంతానానికి సంబంధించిన విద్యా విషయాలలో ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది. ఇందుకు సంబంధించి రుణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అడిగి అడగక్కుండానే అప్పులు లభిస్తాయి. చెప్పుడు మాటలు నమ్మవద్దు. ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా నిజాలు నిర్ధారించుకోండి, మీకు మేలు జరుగుతుంది. అపార్థాలు, అపోహలకు దూరంగా వాస్తవాలు గ్రహించడానికి ప్రయత్నించండి, మీకు మేలు జరుగుతుంది. ఇసుక నుండి తైలం తీయవచ్చు, ఇష్టంలేని వ్యక్తుల నుండి ప్రేమాభిమానాలు సాధించడం వల్లకాని పని అని గ్రహిస్తారు. కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొంతకాలం రక్తసంబంధీకులతో విభేదాలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యపరమైన సమస్యలు రావచ్చు. మనోనిగ్రహంతో కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని ఓ గాడిలో పెడతారు. సంవత్సర ద్వితీయార్ధంలో వెన్ను నొప్పి బాధిస్తుంది. వివాదాలకు, తగాదాలకు దూరంగా ఉండాలని మీరు భావించినా కాలం అందుకు సహకరించదు. మీ మీద వచ్చిన ఆరోపణలను సమర్థవంతంగా త్రిప్పికొడతారు. విదేశీయానసంబంధమైన విషయాలు, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు, వ్యాపారాలు, గ్రీన్ కార్డు మొదలైనవి లభిస్తాయి. సానుకూల ఫలితాలు వస్తాయి. రాజకీయంగా అనుకూలంగా ఉంటుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో మంచి పేరు వస్తుంది. మీ మీద ఆధారపడ్డ అనేకమందికి న్యాయం చేస్తారు, ఆదుకుంటారు. మీ పరపతి వల్ల మీ వాళ్ళకు ప్రభుత్వపరమైన స్కాలర్‌షిప్పులు, ప్రభుత్వపరమైన

స్కీమ్‌ల ద్వారా లబ్ధి చేకూరుతుంది. అయినవాళ్ళ విషయంలో అతిజోక్యం చేసుకుంటారు. అందుకు తగిన మంచి ఫలితాలు వస్తాయి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. ఆర్ట్ గ్యాలరీలు, బ్యూటీపార్లర్‌లు, అలంకార సంబంధిత వ్యాపారాలు లాభిస్తాయి. పంతాలకు, పట్టింపులకు పోకుండా చర్చలతో చాలా సమస్యలు పరిష్కరించుకుంటారు. సంవత్సర ద్వితీయార్ధంలో ప్రభుత్వపరంగా చిక్కులు రావచ్చు. పన్నులు వసూలు చేసే అధికారులు వ్యక్తిగత ద్వేషం పెంచుకుంటారు. అయితే మీ పోరాటపటిమ మంచి ఫలితాన్ని ఇస్తుంది. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, బిల్స్ సానుకూల పరుచుకోగలుగుతారు. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ చోరీకి గురి అయ్యే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. సమాజంలో ఉన్నతస్థానాలలో ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేస్తారు. సమాజంలో స్త్రీల వల్ల కొన్ని ఉపయోగాలు ఏర్పడతాయి. చాలామంది మీ పట్ల నమ్మిక కలిగి వాళ్ళ సమస్యలు చెప్పుకుంటారు. వాళ్ళ సమస్యలు పరిష్కరించి స్త్రీల దగ్గర ఒక నమ్మికను ఏర్పరచుకోగలుగుతారు. సంవత్సర ద్వితీయార్ధంలో రెండు నెలలు వృత్తిఉద్యోగాలపరంగా సంతృప్తి ఉండదు. సాంకేతికపరమైన విద్యారంగంలో రాణిస్తారు. అత్యున్నత సాంకేతికవిద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసి వస్తాయి. సంతానపరమైన విషయాలు సజావుగా ఉన్నప్పటికీ కుమార్తె లేక కుమారుడి విషయంలో సమస్యలు ఏర్పడతాయి. వ్యాపారంలో లాభాలు సంతృప్తికరంగానే ఉంటాయి. భాగస్వాముల అసమర్థత వల్ల అధికారులతో చిక్కులు వస్తాయి. సంవత్సర ద్వితీయార్ధంలో ఆత్మీయులతో విరోధాలు, నమ్మకద్రోహం చేసే మిత్రవర్గం, నిర్ణయాలు చెప్పలేని అధికారులు న్యాయం, ధర్మం మీదాకా వచ్చేటప్పటికి కుంటుపడటం, కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలలో వచ్చే లాభాలు మీకు పూర్తిగా అందకపోవడం, మీ శిష్యులు, అనుచరులు మంచి అవకాశాలు దక్కించుకుని స్థిరపడటం వంటి సంఘటనలు చోటు చేసుకుంటాయి. ప్రింటింగ్, వ్యాపార ప్రకటనలు, మార్కెటింగ్ లాభిస్తాయి. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. కాలక్రమంలో ఏర్పడుతున్న మార్పులు మీ ఆలోచనా విధానంపైన ప్రభావం చూపుతాయి. అబద్ధాలు చెప్పి ఎదుటివారిని నమ్మించిన వ్యక్తులు వ్యర్థులు అని కాలం నిర్ణయిస్తుంది. ఎక్కడ చెప్పవలసిన మాటలను అక్కడ చెప్పి లౌక్యంగా విధులు నిర్వహించుకోవడమే సమాజం ప్రవృత్తిగా భావిస్తారు. ఈ విధంగా ప్రవర్తించకపోతే పాము పడగనీడలోనైనా సురక్షితంగా ఉండవచ్చు కానీ, ఈ మోసపూరిత సమాజంలో బ్రతకలేమని గ్రహిస్తారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే లొంగి ఉండటం మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేయడం మీకు చేతకాదని తేల్చి చెప్పేస్తారు. ఆత్మగౌరవం లేని వ్యక్తుల సాయం అక్కరలేదని తెగతెంపులు చేసుకుంటారు, కృషిని నమ్ముకుంటారు. విదేశీయాన ప్రయత్నాలు సమయం కన్నా ముందే అనుకూలిస్తాయి. అయితే వాటిని సరైన సమయంలో ఉపయోగించుకోలేరు. విదేశాల నుండి

వచ్చిన ధనంతో ఉమ్మడిగా విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఈ విషయం పట్ల సన్నిహితులతో భేదాభిప్రాయాలు వస్తాయి. అసూయ నెలకొంటుంది. ఎవరు చెప్పినా వినని మొండివాళ్ళు మీ మాట వినడం బంధువులలో ఆశ్చర్యం నెలకొంటుంది. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. ప్రతి మంగళవారం, శుక్రవారం అష్టమూలికా తైలంతో 'రాహుకాల దీపం' వెలిగించండి. వృత్తిఉద్యోగాలకు సంబంధించి దొర్లిన ఒక పొరపాటును రహస్యంగా చక్కబెడతారు. మిత్రుల సహకారం, ప్రోత్సాహం వల్ల మీలో నిద్రాణమైన ప్రతిభాపాటవాలు వెలికి వస్తాయి. ఇది మీకు మానసికంగా ఎంతో ఉత్సాహం కలిగించే అంశము. ఎ.టి.ఎం. కార్డులు, క్రెడిట్ కార్డులు మొదలైన ముఖ్యమైన వస్తువుల పట్ల జాగ్రత్త అవసరము. టి.వి.రంగంలో ఉన్నవారికి మంచి అవకాశాలు కలిసివస్తాయి. ఆహార నియమాలు పాటించాలని నిర్ణయించుకుంటారు. ప్రభుత్వరంగంలో పనిచేసిన వారికి డిప్యుటేషన్ మీద మంచి స్థానం లభిస్తుంది. మీ భాగస్వాముల మధ్య విభేదాలు ఇతరులకు ఉపయోగపడే విధంగా మారడం బాధ కలిగిస్తుంది. నిష్కారణంగా తగాదాలు పెట్టుకుని నోరుజారి పరువు తీసుకొని బజారుకెక్కే ఆత్మీయుల ప్రవర్తన మనోవేదనకు కారణం అవుతాయి. మీ ఓర్పు, సహనం కృత్రిమంగా తెచ్చిపెట్టుకున్నవని అందరికీ అర్థం అవుతుంది. గొప్ప కార్యక్రమాలను శ్రమించి ఒంటరిగా అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నతస్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు, మీ వైరి వర్గానికి దిగ్భ్రాంతి కలిగిస్తాయి. శత్రువర్గం బలహీనపడుతుంది. ప్రజాకర్షణ పెరుగుతుంది. రాజకీయమైన పదవులు లభించే అవకాశం ఉంది. నిర్మాణసంబంధమైన కార్యక్రమాలు, కాంట్రాక్టు వ్యవహారాలు మానసిక అసౌకర్యానికి కారణం అవుతుంది, అవి సక్రమంగా సాగవు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏమాత్రం లాభం కలుగదు. సంతానం పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి వస్తుంది. విదేశాలలో ఉన్నతవిద్యను అభ్యసించడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దొంగ స్వామీజీల వల్ల కుతంత్ర భావాలు కలిగిన భాగస్వాముల వల్ల మోసపోతారు. ఎవరిని నమ్మాలో, ఎవరితో నూతన కార్యక్రమాలు ప్రారంభించాలో నిర్ణయించుకోవడం కష్టతరం అవుతుంది. నమ్మకం నల్లపూస అవుతుంది. కొంత అయోమయం, అస్పష్టత, అనుమానాలకు దారి తీస్తుంది. స్వల్పకాల పరిచితులే అపరిమిత సహాయం చేస్తారు. డాక్యుమెంట్లు, లిఖితపూర్వక వ్యవహారాలయందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో మోసపోయే అవకాశాలు ఉన్నాయి, జాగ్రత్త వహించండి. మీకు ఏమాత్రం సంబంధం లేని వివాదాలకు మీరే కారణం అని ప్రచారం జరుగుతుంది. వ్యాపారంలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. వృత్తి ఉద్యోగాలపరంగా, వ్యాపారాలపరంగా మిమ్మల్ని దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి. కీలక సమయంలో ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. జీవితభాగస్వామి, ఆత్మీయులతో విభేదాలు కొద్దికాలం చిరాకు కలిగిస్తాయి. పెద్దల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం మోకాళ్ళు, పాదాలకు సంబంధించిన నొప్పులు, ఇ.ఎన్.టి. సమస్యల వల్ల ఇబ్బంది పడే అవకాశం ఉంది. వృత్తిఉద్యోగాలపరంగా సంవత్సర ప్రథమార్ధంలో

పురోగతి బాగుంటుంది. ద్వితీయార్ధంలో కూడా మంచి అభివృద్ధి కనబడుతుంది. మీరు ఎవరిపైన ఆశలు పెంచుకున్నారో వాళ్ళే మీకు కష్టాలు తెచ్చిపెడతారు. మీ మాటలు వినకుండా పొరపాటు నిర్ణయాలు చేస్తారు. మొండిగా వ్యవహరిస్తారు. కాలం కఠినమైనదని గ్రహిస్తారు. నూతన భాగస్వాముల కూటమిని ఏర్పరుస్తారు. వినూత్నమైన వ్యాపారం ప్రారంభిస్తారు, అనుకూలమైన ఫలితాన్ని సాధిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్, స్విమ్మింగ్‌లో తగిన జాగ్రత్తలు తీసుకోండి. మధ్యవర్తిత్వం చేయకండి. గతంలో మీరు డాక్యుమెంట్లపై చేసిన సంతకాలు వివాదాస్పదం అవుతాయి. సాహసోపేతమైన నిర్ణయాలు, సాహసకృత్యాలు అన్నివేళలా సక్రమమైన ఫలితాలను ఇవ్వవు. ఈ విషయం గ్రహించి, సందర్భాన్ని బట్టి నిర్ణయాలు తీసుకోండి. సంవత్సర ద్వితీయార్ధంలో విలువైన ఒక భూమి కానీ లేక మీ అభిరుచికి తగిన ఒక గృహాన్ని కానీ ఏర్పరచుకోగలుగుతారు. కాలం కఠినమైనది, ధర్మం నిష్టూరమైనది, న్యాయం సమదృష్టి కలిగినటువంటిది. కాలగమనంలో భాగంగా ఈ మూడింటినీ మీరు ఎదుర్కొనవలసి వస్తుంది. నీతి, నిజాయితీలతో విధినిర్వహణ చేస్తున్న మీకు కొంతమంది అధికారుల వల్ల ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు వస్తాయి, మీ ఉద్దేశ్యంలో అవినీతితో సమాజం మైలు పడినప్పటికీ నిజాయితీగా పనిచేస్తున్నటువంటి మీలాంటి వాళ్ళకు ప్రశంసలు వస్తాయని భావిస్తారు. అయితే ప్రశంసలు రాకపోగా అవినీతిపరుల నుండి అడ్డంకులు వస్తాయి. యథార్థమైన ఈ సత్యాన్ని గ్రహించడానికి ఎంతగానో బాధపడతారు. వాస్తవాలు మింగుడు పడవు. కొన్ని సమస్యలు దైవానికే వదిలివేయడం ఉత్తమం అని భావిస్తారు. మధ్యవర్తి సంతకాలు పెట్టవద్దు. స్పెక్యులేషన్‌కి దూరంగా ఉండండి. బంధువులలో ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి విధిలేని పరిస్థితులలో మీరు మధ్యవర్తిత్వం వహించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఒక శుభకార్యానికి మీరు పెద్దమనిషిగా వ్యవహరించాల్సి వస్తుంది. ఇందువల్ల ప్రయోజనం లేకపోగా, మీపైన అనవసరపు నిందలు పడతాయి. స్త్రీ సంతానం పట్ల విశేషమైన శ్రద్ధ కనబరుస్తారు. వాళ్ళ ఉన్నతి కోసం పాటుపడుతున్నాను అనే భావనతో మీరు పడ్డ శ్రమను కూడా మర్చిపోతారు. సువర్ణాభరణాలు, విలువైన ఆస్తులు కొనుగోలు చేసే సమయంలో మోసానికి గురికాకుండా జాగ్రత్త వహించండి. అడుగడుగునా నమ్మకద్రోహులు ఎదురవుతారు. వీళ్ళు ఎక్కడ తారస పడతారో అని ఆలోచిస్తారు. వీళ్ళు స్నేహితులలోనూ, ఆత్మీయులలోనూ, బంధువులలోనూ ఉంటారు. దీని గురించి రెండవ ఆలోచన వద్దు జాగ్రత్త వహించండి. సంవత్సర ప్రారంభంలో ప్రారంభించిన వ్యాపారం బాగా విస్తరిస్తుంది, రొటేషన్‌లలో లాభాలు బాగుంటాయి. అధికారులకు శక్తికి మించిన లంచాలు ఇవ్వవలసిన పరిస్థితి మీకు ఇబ్బంది కలిగిస్తుంది. వ్యాపారంలో స్త్రీల భాగస్వామ్యం లాభిస్తుంది. అవివాహితులైన వారికి ఈ సంవత్సరం వివాహకాలం. ఉద్యోగం నుండి రిటైర్డ్ అయినవారికి వేరే చోట మంచి ఉద్యోగం లభిస్తుంది, మార్కెటింగ్ రంగంలో ఉన్నవారికి అనుకూల ఫలితాలు వస్తాయి. మీలో ఉన్న క్రియేటివిటీ వల్ల ఎక్కువగా లబ్ధి పొందుతారు. మీకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం లభిస్తుంది. కాంట్రాక్ట్‌లు, సబ్‌కాంట్రాక్ట్‌లు, ప్రభుత్వ లీజులు అనుకూలిస్తాయి. సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా మీరు చేసిన ఆర్థిక సహాయం కొందరి తప్పుల వల్ల బయటపడుతుంది. ఈ కారణం వల్ల గృహంలో అశాంతి ఏర్పడుతుంది. చేతగాని వాళ్ళకు, ఎందుకూ పనికిరాని వాళ్ళకి, సోమరిపోతులకు మీరు వివరణ ఇచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. స్నేహితులతో కలిసి

చేసే చిన్నచిన్న వ్యాపారాలు చక్కగా కలిసివస్తాయి. స్నేహబంధాల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది. విందువినోదాలు అధికం అవుతాయి. కొన్ని రాజకీయ పైరవీలకు మధ్యవర్తిత్వం వహించి మాటపడతారు. మీ స్వంత పలుకుబడితో ఆ కార్యక్రమాలను పూర్తి చేసి మంచి పేరు సంపాదించుకోగలుగుతారు. ముద్రణ, ప్రచురణ, వ్యాపారాలు, తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారాలు, ఫ్యాన్సీ షాపులు సాధారణంగా ఉంటాయి. మిల్లు, పిండిమరలు, ధాన్యం, వ్యాపారం, ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యాపారం బాగుంటాయి. వృత్తిఉద్యోగాలపరంగా మంచి పరిణామాలు ఎదురవుతాయి, మానసిక సంతోషం కలుగుతుంది. సినీ, కళాపరిశ్రమలో ఉన్నవారికి పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. ఒకచోట భూమి అమ్మి వేరేచోట భూమిని కొంటారు, ఇది మీకు లాభించే అంశంగా మారుతుంది. న్యాయబద్ధంగా మీకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను కోర్టు ద్వారానే సంపాదించుకోగలుగుతారు. కుటుంబసభ్యులకు బంగారు ఆభరణాలు కొని ఇవ్వాలనే మీ కోరిక నెరవేరుతుంది. తనఖాలో ఉన్న డాక్యుమెంట్స్ విడిపిస్తారు. సమాజంలో అఖండ ఖ్యాతి లభిస్తుంది. ఈ సంతోష సంబరాలను మీరు ఆస్వాదించలేరు. “నా ఉన్నతిని చూసి గర్వపడే నా ఆత్మీయుడు, సన్నిహితుడు నాకు శాశ్వతంగా దూరమైనప్పుడు ఈ విజయోత్సవాలు, విందులు, వినోదాలు దేనికి ? ఎవరు చూసి సంతోషించడానికి ? అనే వేదన మనసులో చెలరేగుతుంది. “నా స్థితిని చూసి కృత్రిమంగా ఆత్మీయతలు చూపే వారు నా హితులా ? కాదు అధికారం చుట్టూ తిరిగే ఈ భజనపరులు ఎన్నటికీ నా వారు కాదు. నావాడు పోయాడు, నాకు శాశ్వత దుఃఖాన్ని మిగిల్చాడు” ఇలాంటి ఆలోచనలు తీవ్రమైన మనోవేదనకు కారణం అవుతాయి. ముఖ్యులతో పరిచయాలు పెరుగుతాయి. సమాజంలో ఉన్నతవర్గాన్ని శాసించే స్థాయికి ఎదుగుతారు. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. ఎక్కడైతే ఆస్తుల విలువ తగ్గుతుందో, దానిని పట్టుకుని వేలాడకుండా వదిలివేస్తారు. నష్టాల ఖాతాలోకి నెట్టివేస్తారు. ఈ సంవత్సరం ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ అనుకూలంగా ఉన్నాయి.

**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ కుంభరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. శని ఏకాదశంలో సంచరిస్తున్న కారణం చేత ఆరు (6) సంవత్సరాల పాటు మంచి యోగం నడుస్తుంది. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. పేరుప్రఖ్యాతులు గొప్ప ఉద్యోగం లభిస్తాయి. స్థిరచరాస్తులు కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో మంచి లాభాలు ఉంటాయి. అనారోగ్యం ఉన్నా పెద్దగా బాధించదు. సంతానం సంబంధమైన విషయంలో పురోగతి బాగుంటుంది. విదేశాలలో చదువుకునే అవకాశం, ఉద్యోగం చేసే అవకాశం లభిస్తాయి. ఐఐటి, మెడిసిన్ సీటు లభిస్తాయి. పీజి సీటు కూడా లభిస్తుంది. రాజకీయంగా చాలా బాగుంది. ప్రజలలో మంచి ప్రఖ్యాతిని ఏర్పరచుకోగలుగుతారు. మీ శత్రువర్గం మీద ఆధిక్యత లభిస్తుంది. నూతన వ్యాపారాలు, టెండర్లు, లీజులు, లైసెన్స్‌లు, కోర్టుతీర్పులు మొదలైనవి కలిసివస్తాయి. సంతానాన్ని క్రమశిక్షణలో పెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తారు. వాళ్ళు ఎలాంటి దురలవాట్లకు లోనవకుండా మీ శక్తివంచన లేకుండా శ్రమిస్తారు. పాత రుణాలు తీర్చివేస్తారు. నూతన కంపెనీ ఏర్పాటు కోసం మీ దగ్గర డబ్బులు ఉన్నప్పటికీ బ్యాంక్ రుణాలు చేస్తారు. వ్యాపార విస్తరణ బాగుంటుంది.

విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. ఉద్యోగసంబంధమైన విషయాలూ, ప్రమోషన్లు కూడా అనుకూలంగా ఉన్నాయి. పైఅధికారుల అభిమానాన్ని పొందగలుగుతారు, కార్యాలయంలో, వ్యాపారప్రదేశంలో, గృహంలో మీదే అంతిమ నిర్ణయమవుతుంది. అవివాహితులైన స్త్రీలకి వివాహం కుదురుతుంది, మంచి సంబంధం వస్తుంది. దొంగస్వామీజీలను, దొంగబాబాలను, దొంగగురువులను నమ్మి మోసపోతారు. మీరు ఆస్తులు అమ్మిన తరువాత వాటి విలువ పడిపోతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఒడిదుడుకులు ఉన్నా నష్టాలు రాకుండా అధిగమించగలుగుతారు. నిర్మాణసంబంధమైన విషయాల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తారు. లాభాలు తగ్గినా పర్వాలేదని భావిస్తారు. ఇందుకు విరుద్ధంగా మీ భాగస్వాముల నిర్ణయాలు మీకంతగా రుచించవు. సంస్థ గుడ్‌విల్‌ను పెంచుకుంటే శాశ్వతమైనటువంటి దీర్ఘకాలికమైనటువంటి ఫలితాలను పొందగలుగుతామని మీ అంచనా. క్వాలిటీతో పనిలేకుండా అయినంతవరకు డబ్బులు దండుకుందాము అని భావించే మీ భాగస్వాములను దూరంగా ఉంచాలని నిర్ణయం తీసుకుంటారు. ఎవరూ మీ మాటకు ఎదురు చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. మీ పలుకుబడి, గుడ్‌విల్ సమాజంలో మంచి వ్యక్తిగా నమ్మకాన్ని ఏర్పరుస్తుంది. ఆ నమ్మకమే అనేక విషయాల్లో మీ విజయానికి, లాభాలకు కారణమవుతుంది. ప్రతిరోజూ, ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన, సిద్ధగంధంతో మీ ఇష్టమైన దేవుడికి గానీ, దేవతకుగానీ చేసే పూజలో ఉపయోగించండి. లక్ష్మీ చందనంతో, ఆరావళి కుంకుమతో, సుమంగళి పసుపుతో అమ్మవారిని పూజించండి. మంచి ఫలితాలు లభించే అవకాశం ఉంది. సుగంధ సిద్ధ గంధాక్షితలతో పూజలు నిర్వహిస్తే మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. ప్రేమవివాహాల పట్ల మీకున్న సదాభిప్రాయం పూర్తిగా పోతుంది. జీవితభాగస్వామి నిరంకుశ ధోరణి, ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం, శాడిస్ట్‌లాగా ప్రవర్తించడం, బానిసలాగా చూడటం, మీకు ఏ మాత్రం విలువ ఇవ్వకపోవడం, డబ్బుల కోసం పీడించుకు తినడం, ఎన్ని చేసినా సంతృప్తి పడకపోవడం, మీ కాపురంలో ఇతరుల జోక్యం ఇవన్నీ మీ మానసిక వేదనకు కారణమవుతాయి. మానసిక వేదనకే కాదు కఠినమైన నిర్ణయాలకు కూడా కారణమవుతుంది. చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. మీరంటే ఏమిటో తెలుసుకునేలా చేస్తారు. శాశ్వతంగా విడిపోవడానికి నిర్ణయించుకుంటారు, (**ఇది కొంతమందికి మాత్రమే వర్తిస్తుంది,** అందరికీ కాదు.) ఇలాంటి కష్ట సమయం వచ్చినపుడు నన్ను ఆదరించి, అభిమానించి, ఓదార్చే మీ రక్తబంధువు, ఆత్మీయుడు శాశ్వతంగా తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోవడం మీ దుఃఖానికి కారణమవుతుంది. ఆప్యాయంగా పలకరించే ఆ గొంతు ఏది ? బాధలు తుడిచివేసే ఆ అమృత హస్తాలు ఏవి ? రక్తసంబంధిత ఆ ఆప్యాయతలు, నిష్కల్మషమైన ప్రేమ ఏమైపోయాయి ? నేను చేసిన మంచి పనులకు, దానధర్మాలకు, చేసిన పూజలకు భగవంతుడు ఇచ్చే ప్రతిఫలం ఇదా ? పూర్వజన్మకృతం ఇంత బలమైనదా ? ఈశ్వరేచ్ఛ ఇంత కఠినంగా ఉంటుందా ? అని పరిపరి విధాలుగా బాధపడతారు. మీ మనసులో బాధలు ఇతరులకు చెప్పుకోవడానికి ఇష్టపడరు. మనం కన్నీళ్ళు పెడితే సమాజం మరింతగా వేధిస్తుందని మీ భావన. అన్ని విషయాల్లో విజయం సాధించి, శక్తిసామర్థ్యాలతో, ఐశ్వర్యంతో, అధికారంతో, పొలిటికల్ పవర్‌తో ఈ సమాజానికి సమాధానం చెప్పాలని నిశ్చయించుకుంటారు. అదే కోణంలో మీరు విజయం సాధిస్తారు. పొగిడినవాళ్ళని దూరంగా పెడతారు, విమర్శించినవాళ్ళని దగ్గరగా తీసుకుంటారు. అనంత కాలచక్రం ఎవ్వరి

కోసం ఆగదని గ్రహిస్తారు. కొంతమంది వివాహసంబంధమైన విషయాల్లో పెద్దవాళ్ళను ఎదిరించి, స్వంత నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఉద్యోగం, మీ సంపాదన చాలామందికి మీకంటే ఎక్కువ ఇష్టాన్ని కలిగిస్తాయి. వాళ్ళ చూపులు మీ హ్యాండ్ బ్యాగ్ మీదనే ఉన్నాయని గ్రహించండి. మీ తెలివితేటల్ని, ధైర్యాన్ని, శక్తిసామర్థ్యాలను చాలా దర్పంగా, హుందాగా ప్రదర్శించండి. అప్పుడే సమాజం మీకు లొంగుతుంది, వంగి నమస్కారాలు చేస్తుంది. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. మీ చేతుల మీదుగా శుభకార్యాలు చేస్తారు. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు శనిగ్రహ అనుగ్రహానికి అఘోరపాశుపత హోమం చేయాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**
**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

## అష్టమూలికా గుగ్గిలం

పూజా కార్యక్రమాలలోనూ, శుక్ర, శని, మంగళవారాలలో ఇంట్లో గుగ్గిలం పొగవేయటం ఉత్తమము. ఇది దుష్టశక్తుల ఉద్వాసన, అపకారం చేసే క్రిమికీటకాదులు నశిస్తాయని సైంటిస్టులు కూడా తెలిపారు. సాధారణంగా ఉపయోగించే గుగ్గిలం కన్నా అష్టమూలికలతో మేళవించిన అష్టమూలికా గుగ్గిలం శ్రేష్ఠమైనది. వ్యాపారసంస్థలలోనూ, వాస్తుదోష పరిహారానికి ఈ గుగ్గిలం పొగ శ్రేష్ఠమైనది. తేడా స్పష్టంగా తెలుస్తుంది. ఇందులో ఆవుపేడ మిశ్రితం కలుస్తుంది. ఇందువల్ల రేడియేషన్ నుండి రక్షణ లభిస్తుంది. ఇందులో విశిష్టత ఇది.

## ఆరావళి కుంకుమ

ఆరావళీ కుంకుమ లక్ష్మీదేవి పూజకు ప్రత్యేకమైనది. ఆరావళి పర్వత శ్రేణులలో లభించే ప్రత్యేకమైన పూలతో ఈ కుంకుమ తయారు చేయబడుతుంది. కలువ పూలతో మహాలక్ష్మీ దేవికి చేసిన హోమ భస్మం కూడా ఇందులో కలుస్తుంది. లక్ష్మీదేవి పూజకు ఈ కుంకుమ శ్రేష్ఠమైనది.

## పరిమళ గంధము

ఇది అత్యంత శ్రేష్ఠమైనది. మహాలక్ష్మీదేవి అనుగ్రహము లభిస్తుంది. ఋణాలు తీరుతాయి. రోగాలు పోతాయి. పిల్లలు అభివృద్ధిలోకి వస్తారు. చిన్న గుడ్డముక్క మీద ఈ పరిమళ గంధము ఓ చుక్క వేసి దేవుని విగ్రహమునకు ధరింప చేయవచ్చును. దీపారాధన కుందిలో ఒక చుక్క పరిమళ గంధము వేయాలి. అభిషేకములో కూడా ఉపయోగించ వచ్చు. అక్షింతలతో ఈ పరిమళ గంధాన్ని కాస్త వేసిన శుభప్రదము.

**పూజా సామాగ్రి షాపుల వారు సంప్రదించగలరు.**



# 2018-2019 లో మీనరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 5 | వ్యయం - 5 | రాజ - 3 | అవ - 1 |

**పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర 1, 2, 3, 4 పాదములు, రేవతి 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "ది, దు, శ్యం, ఝా, దా, దే, చా, చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.**

## 2018- 2019 సంవత్సర ఫలితములు

**మీనరాశి :-** ఈ రాశివారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. దశమంలో శనిగ్రహ సంచారం, అష్టమ భాగ్యాలలో గురుగ్రహ సంచారం, ఏకాదశలో కేతుగ్రహ సంచారం, పంచమంలో రాహుగ్రహ సంచారం, గురుశుక్ర మౌఢ్యమిలు, రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు, భూమి సంబంధమైన విషయాలు, గృహనిర్మాణ సంబంధమైన విషయాలు, వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలు సానుకూలపడతాయి. ఈ రాశికి చెందిన భార్యాభర్తల మధ్య ఓర్పు, సహనం చాలా అవసరం, వివాదాలకు ఎంతదూరంగా ఉంటే అంత మంచిది. పరస్పరం అర్థం చేసుకునే పరిస్థితి నెలకొల్పుకోవాలి. భార్యాభర్తల మధ్య సంబంధాలను తెగతెంపులు చేసేవారు ఉంటారు. అలాంటి వాళ్ళ పట్ల జాగ్రత్త వహించండి. ఉన్నతస్థానాలలో ఉన్నవాళ్ళు, స్నేహితులు, మీరు నమ్మినవాళ్ళు మీకు నమ్మకద్రోహం చేస్తారు. ఎవరిని నమ్మాలో! ఎవరిని నమ్మకూడదో ! బేరీజు వేసుకోవడం కష్టతరం అవుతుంది. అత్యున్నత సాంకేతిక విద్యకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. (ఐ.ఐ.టి) విదేశాలలో ఉద్యోగయత్నాలు చేసేవారికి అనుకూలమైన కాలం. స్త్రీలతో ఏర్పడ్డ విభేదాలు చాలా విషయాలలో వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది. విభేదాలు సమసిపోవడానికి మీరు చేసే యత్నాలు ఫలించవు. స్టేషనరీ, రవాణా సంబంధమైన, ఆహార సంబంధమైన, అలంకార సంబంధమైన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. అలాగే లాయర్లకు, పోలీసు అధికారులకు వృత్తిపరంగా మంచి పేరుప్రఖ్యాతులు లభిస్తాయి. వ్యాపారంలో భాగస్వాములు మోసం చేస్తారు, నష్టాలు అంటగట్టకపోయినా లాభాలు మొత్తం తుడిచి వేస్తారు. సామాజిక పరిస్థితుల దృష్ట్యా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుంటారు. లోహపు వ్యాపారులకు, ఆహారధాన్యాల వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు కాలం కలిసి వచ్చే విధంగా ఉంది. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్ధం బాగుంటుంది. ఐశ్వర్యనాగిని ఉపయోగించడం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఈ సంవత్సరము ఈ రాశివారు పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బంది పడతారు. అందుకు సంబంధించిన చిక్కులు, వేధింపులు కొంతకాలం బాధపెడతాయి.

గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంతవరకైన వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. మధ్యవర్తులే మింగుతారు. ప్రభుత్వాలవల్ల కానీ, చట్టాలవల్ల కానీ మీకు ఏ మాత్రం లాభం కలుగదు. వివాహాది శుభకార్యాలకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు విసుగు పుట్టిస్తాయి. చిన్న చిన్న కారణాలతో సంబంధాలు తప్పిపోయినా దైవానుగ్రహం వల్ల మీ ప్రమేయం లేకుండానే ఆకస్మికంగా పెళ్ళి సంబంధం కుదురుతుంది. 10 రూపాయల ఖర్చు అయ్యే చోట 20 రూపాయలు ఖర్చు పెట్టి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సనాతన ధర్మసూత్రాల పట్ల ఆకర్షితులు అవుతారు, వాటిని ఆచరిస్తారు. దురభ్యాసాలకు దూరంగా, క్రమశిక్షణాయుతమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలని నిశ్చయించుకుంటారు. అత్యంత సన్నిహితులతో తప్ప విందువినోదాలు తగ్గిపోతాయి. మీలో వచ్చిన ఈ మార్పునకు కుటుంబసభ్యులు సంతోషిస్తారు. రౌడీయిజం, దౌర్జన్యాలు, అరాచకాలు విజృంభిస్తాయి, రౌడీయిజం మళ్ళీ ప్రాణం పోసుకుంటుంది. చార్టెడ్ అకౌంటెంట్స్ వారికి ఈ సంవత్సరము బాగుంది. అయితే క్లయింట్స్ నిబద్ధత గురించి ఒకటికి నాలుగుసార్లు ఆలోచన చేయండి. విద్యార్థినీవిద్యార్థులకు ప్రొఫెసర్స్ వల్ల అన్యాయం జరుగుతుంది. రివాల్యుయేషన్స్, రికౌంటింగ్ లాభిస్తాయి. వీసా, స్టాంపింగ్‌కు వెళ్లే వారికి అనుకూలమైన కాలం. సమాజంలో పేరుప్రతిష్టలు కలిగిన రాజకీయనాయకులతో సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి. కులం వల్ల కానీ, మతం వల్ల కానీ, వర్గం వల్ల కానీ, ప్రాంతీయతత్వ భావాల వల్ల కానీ మీరు లబ్ధి పొందుతారు. దీని ద్వారా గతంలో మీకు జరిగిన అన్యాయాన్ని పూడ్చుకోగలుగుతారు. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. పూల మొక్కల పెంపకం పట్ల, తోటల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. నీళ్ళ వ్యాపారం బాగుంటుంది. వ్యాపారస్తులకు జి.ఎస్.టి. వంటి నూతన విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారాలు, తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు కలిసివస్తాయి. నరదృష్టి అధికంగా ఉంటుంది. గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ “అష్టమూలికా గుగ్గిలంతో” ధూపం వేయటం చెప్పదగిన సూచన. గతంలో మీ జీవితభాగస్వామి పేరు మీద కొనుగోలు చేసిన భూమికి మంచి ధర వస్తుంది. మంచి ధరకు అమ్మి వేరేచోట వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి కొంత ఆందోళన ఎదురవుతుంది. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో మానసికమైన ఒత్తిడి తరుచుగా విసుగు కలిగించవచ్చు. జాగ్రత్త వహించండి. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థిక సంబంధిత అంశాలపైన, ఖరీదైన వస్తువుల భద్రతా విషయంలో జాగ్రత్తగా ఉండాలి. డాక్యుమెంట్స్ బిల్లులు, డైరీలు లిఖితపూర్వక వ్యవహారాల యందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో మోసపోయే అవకాశాలు ఉన్నాయి, నిపుణులను సంప్రదించి కొనుగోలు చేయండి. ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ తేల్చమని కుటుంబసభ్యులు గొంతుమీద కూర్చుంటారు. అవివాహితులైనవారికి వివాహం జరుగుతుంది. సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ఉద్యోగప్రాప్తి. ఈ రాశివారు సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయుట అన్నివిధాలా మంచిది. ఏ విషయంలోనూ మీ

అభిప్రాయాలు తెలియకుండా ఎదుటివాళ్ళ వ్యూహం గ్రహించి ఎత్తులకు పైఎత్తులు వేస్తారు, మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. ప్రతికూల గ్రహస్థితి కారణం చేత శత్రువర్గం మీపై దుష్ప్రచారం కొనసాగిస్తారు. వీళ్ళలో మీరు ఊహించని వ్యక్తులు కూడా ఉంటారు. ఆశ్చర్యపోవడం మీ వంతు అవుతుంది. అయితే విమర్శలను పట్టించుకోకుండా నడుచుకుంటారు. సమయం వచ్చినప్పుడు దెబ్బతీయాలని నిర్ణయించుకుంటారు. ఒకానొక రోజున మీ చేతికి అవకాశం వస్తుంది. మీపై దుష్ప్రచారం చేసేవారికి రావాల్సిన రాజకీయపదవి రాకుండా చేస్తారు. మీతో వైరం పెట్టుకుంటే ఏమి జరుగుతుందో మీ వాళ్ళందరికీ తెలిసివస్తుంది. నిష్కారణమైన ద్వేషానికి తగిన మందు వేయకపోతే లాభం లేదు అనుకొని మీ ప్రతాపం చూపిస్తారు. రాజకీయపరమైన జీవితం బాగుంటుంది. వ్యకిగత, కుటుంబ ప్రతిష్టలను పెంచుకోగలుగుతారు. స్థాయి తక్కువ మనుషులతో సంబంధబాంధవ్యాలు తెంచుకుంటారు. మానసిక ఉల్లాసాన్ని, మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. సామాజిక సేవాకార్యక్రమాలలో, యూనియన్ కార్యక్రమాలలో మంచి పేరుప్రఖ్యాతులు వస్తాయి. కారణాలు ఏమైనా కొంతమంది సన్నిహితులు దూరం అవుతారు, మరి కొంతమంది సన్నిహితులు అవుతారు. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఆత్మీయుడు, రక్తసంబంధీకుడు శాశ్వతంగా, ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. వృత్తిఉద్యోగాల విషయంలో కఠినంగా ప్రవర్తిస్తారు. న్యాయబద్ధంగా మీరు వ్యవహరించే తీరు చాలామందికి నచ్చదు. కార్యాలయంలో రాజకీయాలు అధికం అవుతాయి. వర్గ సంబంధమైన రాజకీయాలు చోటు చేసుకుంటాయి. ఇతరుల సలహాలు నచ్చితే అమలు చేయండి. ఇతరులు సలహాలు చెప్పలేని వాతావరణం మాత్రం కల్పించవద్దు. పట్టుదలతో పాటు పట్టువిడుపులు కూడా మంచికి దారితీస్తాయి. సంతానం విషయంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు అనివార్యం అవుతాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా అభిషేకం చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించండి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. విదేశాలలో ఉన్న మీ సన్నిహితులు పురోగతిలో ఉంటారు. అవసరమైన సమయంలో మిమ్మల్ని ఆదుకుంటారు. ఆధునిక వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచుకుంటారు. మీ అభిరుచికి తగిన విధంగా ఒక గార్డెన్ హౌస్ ఏర్పాటు చేసుకుంటారు. మీ వ్యక్తిగత, వ్యాపార, ఆర్థికసంబంధ విషయాలు ఎంత గుట్టుగా ఉంటే అంత మంచిది. ఈ రాశిలో జన్మించినవారికి ప్రేమవివాహాలు చెప్పదగినవి కావు, తాత్కాలిక వ్యామోహంలో జీవితాన్ని కష్టాలపాలు చేసుకోవద్దు. అతికష్టం మీద ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. ప్రాధాన్యత లేని సీటుకు తాత్కాలికంగా బదిలీ అవుతారు. వృత్తిఉద్యోగాలలో ఎదురవుతున్న రాజకీయాలను, రాజకీయ పలుకుబడితోనే అధిగమిస్తారు. కుటుంబ వ్యవహారాలలో కొంత అప్రశాంతత

ఏర్పడుతుంది. ఎవరినీ ఏమీ అనకుండా తలవంచుకుని వెళ్తే గొడవలు ఉండవు. ఇదేమిటనీ ప్రశ్నిస్తే గొడవలు, తగాదాలు చిన్నపిల్లలకు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబంలో సమీప బంధువుల జోక్యం ఈ అప్రశాంత వాతావరణానికి కారణం అవుతాయి. యుక్తిగా వ్యవహరించి వాళ్ళని కుటుంబ వ్యవహారాలకు దూరంగా ఉంచుతారు. పోటీపరీక్షలలో ఘనవిజయం సాధిస్తారు. తద్వారా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. ఒకానొక సందర్భంలో మీ ఉద్యోగానికి సంబంధం లేని చదువుని ప్రారంభిస్తారు. కొన్ని అమ్మకాలకు సంబంధించిన విషయాలలో విశేషంగా లాభపడతారు, ఋణాలు తీరుస్తారు, తనఖాలు విడిపిస్తారు. విలువైన వస్తువులని, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. అనుకూలమైన ఫలితాలు మొత్తం మీకే దక్కవు. విషయ వ్యవహారాలలో ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తులకు వాటాలు పంచవలసి వస్తుంది. ఇన్సురెన్స్ విషయంలో జాగ్రత్త వహించండి. అందుకు సంబంధించిన పత్రాలను కూడా భద్రంగా ఉంచండి. మేలు చేస్తారని మీరు భావించిన వ్యక్తులు ముఖం చాటేస్తారు, కీడు చేస్తారని మీరు భయపడిన వ్యక్తులు మేలు చేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. అనంతమైన వారి కోరికలను తీర్చడానికి మిక్కిలి శ్రమించాల్సి వస్తుంది. కొన్ని సందర్భాలలో సంతానం మీద ప్రేమకొద్దీ ఇలా ప్రవర్తిస్తున్నానో లేక వాళ్ళ బెదిరింపులకు భయపడి ఇలా ప్రవరిస్తున్నానా ? అనే మీమాంస ఏర్పడుతుంది. మోకాళ్ళకు సంబంధించిన నొప్పులు, కాళ్ళకి సంబంధించిన నొప్పులు, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అంశంగా గోచరిస్తుంది. వ్యాపారసంబంధమైన విషయాలు నిశితంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఆలోచన మీ భాగస్వాములతో చెప్పి, వారిని ఒప్పించి మీరు చేసే నూతన వ్యవహారాల వల్ల లబ్ధి పొందుతారు. స్త్రీ సంతానానికి సంబంధించిన విషయాలు సంతోష పెడతాయి. వాళ్ళ పురోగతి బాగుంటుంది. ఫిక్సడ్ డిపాజిట్ల రూపంలో ధనాన్ని పొదుపు చేస్తారు. జీవితంలో ఇది మీరు అనుకున్న వ్యక్తులకు ఉపయోగించాలని ఆశిస్తారు. ఇతరుల బలవంతం మీద ఫైనాన్షియల్ స్కీంలో చేరుతారు. అందువల్ల కొన్ని చేదు అనుభవాలు ఏర్పడతాయి. కుటుంబంలో ఐకమత్యం లోపించడం వల్ల రెండు నెలలు మానసిక ప్రశాంతత కరవు అవుతుంది. పూర్వీకుల ఆస్తిపాస్తులు న్యాయపరంగా మీకు చెందవలసిన ఆస్తి మూడు వంతులు మీ చేతికి అందుతాయి. మిగిలిన ఒక వంతు మొత్తం కాజేయాలని సంకల్పించిన వారు దక్కించుకుంటారు. ఆస్తికోసం, ధనం కోసం తల్లిదండ్రులతో కూడా విరోధం కల్పించే ప్రయత్నం చేస్తారు. మీకు లేని ఉద్దేశ్యాలను మీపై ఆపాదించి రక్తసంబంధీకులకు దూరం చేయాలని బంధువులలో ఒక కూటమి విశేషంగా ప్రయత్నాలు చేస్తుంది. అయితే సహోదర వర్గం మీకు అండగా నిలిచి దుష్పరిణామాలు సంభవించకుండా మీకు అండగా నిలబడతారు. లాటరీలు, జూదాలు, క్రికెట్ బెట్టింగ్‌లు పనికిరావు. మోసపూరిత డాక్యుమెంట్ల వల్ల, దొంగ స్వామీజీల వల్ల, నకిలీ వస్తువుల వల్ల నష్టపోయే అవకాశం ఉంది, మీరు నిర్ణయం తీసుకుని సంతకం చేసేటప్పుడు ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి సంతకం చేయండి. "నిత్యం నాగసింధూరం" ధరించండి. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీవిద్యార్థులకు విద్యాయోగం బాగుంది. ఫర్నిచర్ వ్యాపారం, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారం, బేకరీలు, హాస్టల్ మొదలైనవి అనుకూలంగా ఉంటాయి. వృత్తిఉద్యోగాలపరంగా అభివృద్ధి బాగుంటుంది. సంతాన పురోగతి బాగుంటుంది.

వారు మెరిట్ మార్కులు సాధిస్తారు. ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పైఅధికారుల మెప్పు పొందుతారు. సన్నిహితుల పేరు మీద వ్యాపారం ప్రారంభిస్తారు. వ్యాపారం సక్రమంగా సాగడానికి అవసరమైన బలం, బలగం, రాజకీయ పలుకుబడి ఉపయోగపడతాయి. లైసెన్సులు, లీజులు పొడిగించ బడతాయి. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, సేవాసంస్థలు, అనాథాశ్రమాలు సానుకూలంగా ఉంటాయి, మంచి పేరు వస్తుంది. కొద్దిపాటి పెట్టుబడితో వ్యాపారంలో ఎక్కువ లాభాలు సాధిస్తారు. ధనాన్ని ఆచితూచి ఖర్చుపెడతారు. నూతన వ్యక్తులు పరిచయమై మాట సహాయం చేస్తారు. మీరు చేసిన పోరాటం వల్ల కొంతమంది వృద్ధులకు, వృద్ధాప్య పెన్షన్ వస్తుంది. ఉద్యోగంలో స్థానచలనం తప్పకపోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికిని కాపాడుకో గలుగుతారు. కార్యాలయంలో సహోద్యోగులతో, అధికారులతో చాలా నేర్పుగా వ్యవహరిస్తారు. మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. తొందరపడకుండా సంయమనం పాటిస్తూ ప్రతి విషయంలోనూ సమయం కోసం ఎదురుచూస్తారు, విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. నూతన గృహం, వాహన యోగ్యత గోచరిస్తుంది. వ్యక్తిగత జాతకం ప్రధానమైనది. వాస్తు విషయాలు అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని గ్రహించండి. భార్యవైపు బంధువులతో విభేదం ఏర్పడే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ఇంట్లో మరియు వ్యాపార కేంద్రంలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయటం, నిత్యం కాలభైరవాష్టకం పఠించడం చెప్పదగిన సూచన.

**స్త్రీలకు ప్రత్యేకం :**

ఈ మీనరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. రాబోయే ఆరు (6) సంవత్సరాల వరకు కూడా గ్రహగతులు బాగున్నాయి. ఈ సంవత్సరం మంచి ఫలితాలు సాధిస్తారు. వ్యాపారం మీ అంచనాలను మించి ఎదుగుతుంది. లాభాలు బాగుంటాయి. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. గ్రీన్‌కార్డ్ కోసం ప్రయత్నం చేస్తున్న వారికి ఈ సంవత్సరం గ్రీన్‌కార్డు లభిస్తుంది. ఐఐటి, మెడిసిన్, సాంకేతికరంగం, సివిల్ సర్వీస్‌లు, గ్రూప్ సర్వీస్‌లు మొదలైనవి మీకు అనుకూలిస్తాయి. ప్రతి విషయంలోను బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్, స్విమ్మింగ్, జ్యోతిష్యం పట్ల ఆసక్తి పెరుగుతుంది. నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు. విదేశాలలో ఉద్యోగ ప్రయత్నాలు వస్తాయి. ఉద్యోగం చేస్తారు. అయితే మానసిక సంతృప్తి ఉండదు. సంతానపరమైన పురోగతి సంతృప్తికరంగా ఉంటుంది. అయితే వాళ్ళ అలవాట్ల గురించి, క్రమశిక్షణ గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం. బంధువర్గం, కుటుంబ స్నేహితులు పిల్లలకు లేనిపోనివి నూరిపోయటం, మీకెంతో చికాకు కలిగిస్తుంది. ఒకప్పుడు మిమ్మల్ని కించపరిచిన వాళ్ళు మీ సహాయం అర్థించే పరిస్థితి వస్తుంది. ప్రతీకార చర్యలు చేయకుండా అందరిని కలుపుకొనిపోయి మీ వ్యక్తిత్వాన్ని మంచిగా నిరూపించుకుంటారు. ప్రజాస్వామ్య బద్ధంగా లభించిన పదవి సంతోషం కలిగించదు. పిల్లల చదువుకోసం అధికంగా ఖర్చు చేస్తారు. యోగా, మెడిటేషన్ ప్రకృతివైద్యాల వల్ల అనుకున్న ఫలితాలు రావు. దొంగస్వామీజీలు, దొంగబాబాలు, దొంగగురువులు ఇలాంటి వాళ్ళను నమ్మి మోసపోతారు. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. మరో గృహయోగం

ఏర్పడుతుంది. కొద్దిపాటి విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగం మారాలని నిర్ణయించుకుంటారు. మీ అభిప్రాయానికి విలువ లేని చోట పనిచేయడం అనవసరమని భావిస్తారు. మ్యారేజ్ బ్యూరోలు నడిపేవారికి కాలం అనుకూలంగా వుంది. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. గైనిక్‌కి సంబంధించిన ఆరోగ్య సమస్యలు కొద్దికాలం ఇబ్బందిపెడతాయి. చిట్టీల వల్ల, ఫైనాన్స్ వ్యాపారాల వల్ల నష్టపోతారు. కళా, సాహిత్యరంగాలలో మంచిగా రాణిస్తారు. అవార్డులు, రివార్డులు వస్తాయి. విలువైన బహుమతులు లభిస్తాయి. అనుకూలమైన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారు. ప్రతిష్టాత్మకమైన చదువులు చదువుకోవడానికి ఎంపికవుతారు. మంచి ఉద్యోగం లభిస్తుంది. స్వయం సంపాదన ప్రారంభమవుతుంది. కొన్ని సందర్భాలలో గతాన్ని మరిచి మాట్లాడడం వలన విమర్శలకు గురవుతారు. భార్యాభర్తల మధ్య స్నేహపూరిత వాతావరణం, అభిమాన ఆప్యాయతలతో కూడిన వాతావరణం ఉంటుంది (ఇది కొంతమంది విషయంలో మాత్రమే). పుత్ర సంతానం కోసం ఎదురుచూస్తున్న వారికి పుత్రసంతానం కలుగుతుంది. ఆడపిల్ల కోసం ఎదురుచూసే వారికి ఆడపిల్లే పుడుతుంది. ఆర్థిక విషయాలు చాలా బాగున్నాయి. పెద్దల ఆశిస్సులే కాకుండా మంచి సలహాలు, సంప్రదింపులు, ఆర్థిక ప్రయోజనాలు మీ జీవితానికి ఉపయోగపడే విషయాలు అన్నీ లభిస్తాయి. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సామాజిక కార్యక్రమాలకు, సేవాకార్యక్రమాలకు విరాళాలు ఎక్కువగా ఇస్తారు. మిమ్మల్ని నమ్ముకున్న వారికి న్యాయం చేస్తారు. వాళ్ళు ఎలాంటి చిక్కులో ఉన్నా మీ పలుకుబడిని విష్ణుచక్రంలాగా అడ్డువేస్తారు. ప్రతిరోజూ ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. లక్ష్మీచందనం, ఆరావళి కుంకుమతో అమ్మవారికి పూజలు చేయండి. సుమంగళి పసుపు జలాలతో మీ ఇష్టమైన దేవతా విగ్రహానికి అభిషేకం చేయండి. ఇందువల్ల సంతానానికి మంచి జరుగుతుంది. ఈ సుమంగళి పసుపులో విశిష్టమైన తెల్లఈశ్వరీ వేరు పొడి కలుస్తుంది. నాగసింధూరాన్ని ధరించండి, సర్పదోష నివారణ చూర్ణముతో సర్వరక్షా చూర్ణాన్ని కలిపి స్నానం చేయండి (తలస్నానం కాదు). ఇందువల్ల అనేక సర్పదోషాలు పోతాయి. ఎగ్జిక్యూటివ్ పోస్టుల్లో ఉన్నవారికి, అడ్మినిస్ట్రేషన్ పోస్టుల్లో ఉన్నవారికి, జ్యుడిషియల్ ఆఫీసర్లకు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. కుటుంబ విషయాలు అంతగా పట్టించుకోలేరు. ఈ పోటీ ప్రపంచంలో రాణించడానికి కుల, మత, వర్గ, ప్రాంతీయ రాగభావద్వేషాలకు అతీతంగా శక్తిసామర్థ్యాలను వృద్ధి చేసుకోవడమే ఏకైక మార్గమని గ్రహిస్తారు. మెరిట్ ఒక్కటే సర్వదా శ్రీరామరక్ష అని భావిస్తారు. విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ తిలకాన్ని ధరించాలి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు అఘోరపాశుపత హోమం చేయాలి (శనిగ్రహ అనుగ్రహానికి). ఆత్మీయుల ముసుగులో ఉన్న వ్యక్తుల నిజస్వరూపం ఆలస్యంగా తెలుసుకుంటారు. మీపై వచ్చిన నిందారోపణలు నిజం కాదని నిరూపించుకోగలుగుతారు. ప్రముఖ వ్యక్తుల చేతుల మీదుగా అవార్డులు స్వీకరిస్తారు. అవివాహితులైన స్త్రీలకు మంచి సంబంధం కుదురుతుంది, వివాహం జరుగుతుంది. క్రీడారంగంలో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. ప్రతివిషయానికి ఇతరులపై అధికంగా ఆధారపడటం మంచిది కాదని గ్రహిస్తారు. మీరు మంచిదారిలో వెళ్తుంటే స్నేహితులు పక్కదారి పట్టించే

ప్రయత్నాలు చేస్తారు. దైవానుగ్రహం వల్ల నష్టపోకుండా బయటపడతారు. రహస్య సమాలోచనలు, రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. ఇతర భాషలో ప్రావీణ్యం కొరకు కష్టపడతారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆకర్షితులు అవుతారు. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**
**ఫోన్ : 8466932223 / 4 / 5, 9014126121, యు.ఎస్.ఎ. 5034196489**

## నాగసింధూరము

పవిత్రత, ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ ! స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. నొసటన ఈ సింధూరం ధరించుట వల్ల శరీరములలోని అయస్కాంత శక్తి బయటకు పోదు. జ్ఞాపకశక్తి వర్చస్సు కలుగుతుంది. భృకుటి మధ్య కంఠభాగమున ధరించవలెను. ఎదుటి వ్యక్తి దృష్టి మన మీద పడినప్పుడు దృష్టిదోషము తగిలిందంటారు. శాస్త్రీయంగా మన పెద్దలు చెప్పిన నరదృష్టికి స్పష్టమైన సమాధానములు లభిస్తాయి. కంటికి శక్తి ఉంది. అలాంటి కళ్ళు కలిగిన మానవుడు కోపం వచ్చినప్పుడు కళ్ళు ఎరుపెక్కుతాయి. సంతోషం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. దుఃఖం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. మానవుని మానసిక భావాలకు కళ్ళు ప్రత్యేక రూపాలు, నిదర్శనాలు. కొందరి కళ్ళు లేక కొందరి దృష్టి ఒకవ్యక్తి మీద పడినపుడు వాళ్ళ భావాలు అసూయపరమైనవా, అభిమాన పూర్వకమైనవా అనే విషయం అలా ఉంచండి, కంటి దృష్టికి గల శక్తి చూబడిన వ్యక్తి ముఖముపై ప్రభావము చూపుతుంది. కంటికి ఈ శక్తి ఉంది. కనుక ఇలాంటి దృష్టి నుండి నాగసింధూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది, ముఖములో ఆకర్షణ కలుగుతుంది. ఈ నాగసింధూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భజపత్రి రతపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొదలగునవి ఆవు నెయ్యితో హోమం చేసి నాగసింధూరంలో మిశ్రమం చేస్తారు.

## యజ్ఞభస్మం

యజ్ఞయాగాది క్రతువులు చేయడం వల్ల విశేషమైన మేలు జరుగుతుందని వేదాలు, పురాణాలు చెబుతున్నాయి. సాక్షాత్తు శ్రీ కృష్ణపరమాత్మ యాగాది క్రతువులు శుభ ఫలితాల గురించి భగవత్ గీతలో చెప్పియున్నాడు. ఖర్చుతో కూడుకున్న హోమ క్రతువులు అందరూ చేయలేరు. జాతకంలో గ్రహగతులు బాగా లేకపోతే హోమం చేసి ఆ దోషాలను నివారించవచ్చును. ఇటీవల కాలంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత గారు కోర్టు కేసుల నుండి బయటపడాలని తిరిగి ముఖ్యమంత్రి కావాలని క్రతువులు చేయించడం జరిగింది. అది ఫలించి తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మహాపుణ్యక్షేత్రంలో 16 మహా క్రతువులు చేసిన హోమ భస్మాన్ని మీకు అందిస్తున్నాము. దీనిని ధరించడం వల్ల యజ్ఞం చేసిన ఫలితం లభిస్తుంది. దీనిని ధరించిన శుభ ఫలితాలు పొందండి. స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ దీనిని ధరించవచ్చు.